THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Fourth Day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 9th November, 1981
The House met at Half-past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Payment of ex- gratia to the Victims of of fire accident at Epurupalem Village.

21—

* 8385 Q.—Sri S. Chandramouli (Chirala):—Will the Minister for Revenue be pleased to state :

(a) whether the victims of the fire accident that took place on 24-5-80 at Epurupalem village, Chirala Taluk, Prakasam District who are handloom weavers were paid the Ex-gratia from Chief Minister's relief fund; and

(b) if not, when it will be paid?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి (రెవిన్యూ శాఖ మంత్రి) :— ఎ) అవునండి.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. చంద్రమౌళి :— ఈపురుపాలెం గ్రామంలో 24-5-1980న తేదీన 283 ఇళ్ళు కాలిపోయిన మాట నిజమా? ఆ విధంగా కాలిపోయినప్పుడు ఇంటి ఓనరుకు 250 రూపాయలు, టెనెంటుకు 75 రూపాయలు వెంటనే ఆర్థిక సహాయం చేసిన మాట నిజమేనా? చీఫ్ మినిష్టరు రిలీఫ్ ఫండు నుంచి ఓనరుకు 250 రు.లు ఇవ్వడంతో బాటు టెనెంటుకు ఏమీ ఇవ్వనిమాట నిజమా? చీఫ్ మినిష్టరు రిలీఫ్ ఫండునుంచి ఇంటి ఓనరుతోబాటు టెనెంటుకు కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

---

* An asterisk before the name Indicates confirmation by the Member.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—వారు నిజమేనా అని అడిగినవన్నీ నిజమే. అచ్చట అగ్ని ప్రమాదం జరిగిన తరువాత వెంటనే కలెక్టరు 29,700 రూపాయలు డిస్ట్రిబ్యూట్ చేసారు. 150 రూపాయల చొప్పున 113 మంది ఇంటి ఓనర్సుకు అందులో సగం 75 రూపాయలు చొప్పున 170 మంది టెనెంట్సుకు ఇవ్వడం జరిగింది. ఈపురుపాలెంలో ఈ సంఘటన చాలా దారుణంగా జరిగినటువంటి ప్రమాదంగా పరిగణించి చీఫ్ మినిష్టరు రిలీఫ్ ఫండు నుంచి ఒక్కొక్క ఇంటి ఓనరుకు 250 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది. కొంతమంది శాసనసభ్యులు రిప్రజంటు చేస్తే జనరల్ ఎడ్మినిస్ట్రేషను డిపార్టుమెంటువారు శ్రీమతి ఇందిరా గాంధీ గారికి వ్రాయడం, వారు 99 వేల రూపాయలు ఇచ్చి స్పెసిఫిక్‌గా ఒక్కొక్క ఇంటి ఓనరుకు 500 రూపాయలు, టెనెంటుకు 250 రూపాయలు చొప్పున ఇవ్వమని చెప్పడంవల్ల ఆ విధంగా ఇవ్వడం జరిగింది. ఇటువంటి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఇంత పెద్ద ఎత్తున ఎక్కడా ఆర్థిక సహాయం చేయలేదు. ప్రతి ఇంటి ఓనరుకు 250 + 150 + 500 మొత్తం 900 సహాయం చేయడం జరిగింది. టెనెంటుకు 250 + 75 మొత్తం 325 రూపాయలు సహాయం చేయడం జరిగింది. చీఫ్ మినిష్టరు రిలీఫ్ ఫండునుంచి ఓనరుకు ఇచ్చిన 250 రూపాయిలలో సగం టెనెంటుకు కూడా రావాలని గౌరవసభ్యులు అంటున్నారు. ప్రభుత్వం ఇంకొక పథకంవేసి 400రూపాయలు ఉచితంగా ఇస్తాము, మీరు 600 రూపాయలు ఇవ్వండి, మేము ఇళ్ళు కట్టించి ఇస్తామని అంటే స్థానికులు దానికి ఒప్పుకోలేదు. వారు క్యాష్ ఇమ్మని అడగడంవల్ల వారికి ఎక్కువ సహాయం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :—గ్రామాలకు ఇన్స్యూరెన్స్ స్కీము ఉంది. అది దానికి అన్వర్తింపజేసారా? ఆ విధంగా ఇళ్ళు కాలిపోయినప్పుడు టింబర్ పర్మిట్సు ఇచ్చే ఆనవాయితీ ఉంది. ఇప్పుడు ఆ పర్మిట్సు ఇవ్వడం లేదు. మీరు ఇచ్చిన డబ్బు ఇల్లు కట్టుకొనడానికి సరిపోదు. కాబట్టి ఆ పర్మిట్సు ఇస్తారా? ఆ గ్రామానికి ఇన్స్యూరెన్సు కార్యక్రమం అమలు చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఇది 24-5-1980 న జరిగింది. సంవత్సరం పైన అయింది. అప్పటికి ఇన్స్యూరెన్సు పథకం ప్రవేశ పెట్టలేదు. అక్కడ ఇప్పటికీ వర్తింపజేయలేదు. వర్తింపజేయాలని వర్కవుట్ చేస్తున్నాము. టింబర్ పర్మిట్సు ఇవ్వాలని అన్నారు. మొన్న 5వ తేదీన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ ఇటువంటి సంఘటనలలో ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను 150 రూపాయలనుంచి 250 రూపాయలకు పెంచామని చెప్పాను. అందులో 150 నగదు ఇచ్చి 100 రూపాయల కన్సెషన్ రేటుతో హట్సుకు కావలసిన మెటీరియల్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ బి. జ్ఞానప్రకాశం :—ఈపురుపాలెం గ్రామంలో ఇళ్ళు కాలిపోయాయని మంత్రిగారు చెప్పారు. అక్కడ ఆర్థిక సహాయం బాగా చేసామనికూడా

చెప్పారు. ఆ విధంగా రాష్ట్రంలో ఎక్కడైనా జరిగితే దీనిని అనుసరించడానికి వీలుందా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఈ ఇన్సిడెంటు ఎక్స్ట్రార్డినరీగా జరిగిందని ఇచ్చారు. అక్కడ వారికి అంతా సర్వనాశనమై పోయింది. ప్రభుత్వం 150 రూపాయలనుంచి 250 రూపాయిలకు జనరల్‌గా పెంచడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—అగ్ని ప్రమాదాలలో నష్టపడిన వారికి 150 రూపాయల నుంచి 250 రూపాయలకు పెంచామని చెప్పారు. ఈనాడు మెటీరియల్స్ ధర చాలా విపరీతంగా పెరిగిపోయింది. కాబట్టి ఆ 250 రూపాయలను 500 లకు పెంచడానికి పునరాలోచన చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—అది నెల రోజుల క్రితమే పెంచాము. ఇప్పుడు 500 రూపాయలు చేయాలని గౌరవ సభ్యులు అంటున్నారు. అది కొంత ఆలోచించాలి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—దానిని 500 రూపాయిలకు పెంచడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—పెంచడమనేది కంటిన్యుయస్ ప్రోసెస్.

శ్రీ కె. గోవిందరావు :—150రూపాయలు నగదు ఇవ్వగా మిగిలిన 100 రూపాయలతో అవసరమైన కలప సరఫరాచేసే పద్ధతి బాగుంటుంది. కొన్నిచోట్ల ఫారెస్టులాంటి ఏరియాస్‌లో కలప చౌకగా ఉండవచ్చు. కొన్ని చోట్ల ఎక్కువ ఉండవచ్చు. అందుచేత ఆ డబ్బుతో కలప ఇచ్చేట్లుచూస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—కలెక్టర్లకు ఆ విధంగా ఆదేశాలు ఇచ్చి మార్గిమం సహాయం చేసాము.

శ్రీమతి జి. ధనసూర్యవతి :—అగ్ని ప్రమాదాలు రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్నాయి. ఈపురుపాలెంలో 900 రూపాయలు ఇచ్చామని అంటున్నారు. ఈనాడు ఇల్లు వేసుకునే మెటీరియల్స్ ధర విపరీతంగా పెరిగిపోయింది. ఒక్కొక్క వాసం ఖరీదు 10 రూపాయలు ఉంది. కాబట్టి 900 రూపాయలు కాకుండా ఇంకొక 100 రూపాయలు వేసి వారికి ఇస్తారా?

(జవాబు లేదు)

శ్రీ ఎస్. చంద్రమౌళి :—173 మంది టెనెంట్సుకు చీఫ్ మినిస్టరు రిలీఫ్ ఫండునుంచి ఏమీ ఇవ్వలేదు. వారికి మరల అది ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఇప్పటికే మార్గిమ్మం చేసాము అక్కడ. అక్కడ ఇళ్ళు కట్టించడానికి ప్రయత్నం చేస్తామంటే వారు వద్దని అన్నారు. టెనెంటుకు ఇచ్చే 75 రూపాయలు అయితే 325 రూపాయలు ఇచ్చాము.

## Issue of Pattadars Pass - Books in Vizag District.

22—

* 8027 (V)-Q— Sri K. Govinda Rao. (Anakapalli):— Will the Minister for Revenue be pleased to state :

(a) whether issue of pattadars pass books has been completed in Visakhapatnam district; and

(b) the number of pass books distributed taluk-wise ?

రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి) :—

ఎ) విశాఖపట్నం జిల్లాలో పట్టాదార్ల పాసు పుస్తకముల తయారీ పంపిణీ పనులు కొనసాగుతున్నవి.

బి) విశాఖపట్నం జిల్లాలో పంపిణీచేసిన పట్టాదార్ల పాసు పుస్తకముల సంఖ్య తాలూకా వారిగా తెలిపే వివరణ సభాసమక్షంలో ఉంచబడింది.

### STATEMENT

| Sl. No. | Name of Taluk. | No. of pass books distributed. |
|---|---|---|
| 1. | Yelamanchili | 34,790 |
| 2. | Nakkapalli | 22,300 |
| 3. | Bheemunipatnam | 9,445 |
| 4. | Visakhapatnam | 10,565 |
| 5. | Anakapalli | 24,387 |
| 6. | Sabbavaram | 11,460 |
| 7. | Chodavaram | 15,160 |
| 8. | K. Kotapadu | 6,778 |
| 9. | Narsipatnam | 11,809 |
| 10. | Kotaurtla | 14,575 |
| 11. | Madugula | 14,700 |
| 12. | Paderu | 988 |
| 13. | Araku | 4,100 |
| 14. | Chintapalli | 10,116 |

శ్రీ కె. గోవిందరావు:— ఇక్కడ ఇచ్చిన పట్టిక ప్రకారము కొన్ని వేల పట్టాదారుల పాస్ పుస్తకాలు ఇచ్చినట్లుగా ఉన్నది. కాని అనేక చోట్ల అవి పూర్తిగా ఇవ్వకుండ కొద్దిగా మాత్రమే ఇచ్చారు. మిగిలినవి ఇవ్వలేదు దయచేసి మొత్తము అందరికి ఇప్పిస్తారా? మిగిలిన వారికి ఒక టైము లిమిట్ పెట్టి ఇప్పిస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— మేము 15 రోజులకు ఒకసారి రివ్యూ చేస్తున్నాము. జిల్లాలకు వెళ్ళి డిస్ట్రిబ్యూషన్ రెవ్యూ చేయుమని కమిషనర్సుకి చెప్పడం జరిగింది. ఇంకా చురుకుగా జరుగుతుంది. ఈ కేలండరు యియర్ అంతానికి అన్ని పాస్ పుస్తకాలు డిస్ట్రిబ్యూట్ అయ్యేట్లు చూస్తాను.

శ్రీ ఎం. ఓంకార్:—ఇప్పుడు 1,81,173 పుస్తకాలు మాత్రమే పంచారు. అవి ఒక తాలూకాకి మాత్రం సరిపోతాయి. అంటే జిలాల్లో అవసరమున్న వారికి ఒక 10 శాతము కూడా సప్లయిచేయలేదు అన్నమాట. ఒక్కొక్క పాస్ పుస్తకము మీద 50 రూపాయల వరకు వసూలుచేస్తున్నారు. ఇట్లా నల్గొండ, ఖమ్మం మొదలైన జిల్లాలలోను అన్ని జిల్లాలలోను జరిగినట్లు కంప్లయింట్సు ఉన్నాయి. వీటిని అరికట్టడానికి ఏమి చర్య తీసుకుంటారు? ఇంకా కొత్త పుస్తకాలు రిలీజు కాలేదు. దాని మీద ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— డబ్బు తీసుకోవడం లేదు అని పూర్తిగా చెప్పడంలేదు కాని స్పెసిఫిక్‌గా నా దృష్టికి వస్తే చర్య తీసుకోవచ్చు. కలెక్టర్సుకి కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అందుకునే నేను స్వయంగా చూస్తున్నాను. ఓంకారుగారు దయచేసి ఏమైన స్పెసిఫిక్ కేసెస్ ఉంటే నాకు ఇచ్చి సహకరిస్తే చర్య తీసుకుంటాను.

శ్రీ బి. నిరంజనరావు:— లక్షల పుస్తకాలు ఇచ్చారు గాని ప్రయోజనం లేదు. దానిలో ఉన్న రిమార్క్సు కాలములో పాస్ బుక్ ఇచ్చే నాటికి అతని వద్దు క్రింద ఎంత బాకీ ఉన్నది అందులో వేయలేదు. ఈ విషయాన్ని నేను సెక్రటరీకి కూడా చెప్పాను. ఎస్టిమేట్స్ కమిటీలో కూడా చెప్పాను. నీటి తీరువా తెలియదు కాబట్టి మిగతావి వేయవచ్చును అని అన్నారు. కాని వేయ లేదు. వెంటనే ఆ ఎంట్రీలు వేయిస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— వారుచెప్పినది సత్యమే. చాల పుస్తకాలలో ఎంట్రీలు లేవు. పాస్ పుస్తకములోనే రైతుకు ఎన్‌కంబరెన్సెస్ సర్టిఫికెట్ ఉండాలని అదే రైతుకు సర్టిఫికెట్‌లా ఉపయోగపడాలని అన్నాము. మేము ఈ విషయం మొన్న 4వ తేదీని సమావేశము పెట్టి రెవెన్యూవారు ఈ కాలమ్, 3, 4 పూర్తిచేయాలని ఆదేశం ఇవ్వడం జరిగింది. అవసరముఅయితే చట్టాన్ని సవరించి అయినా చేయాలని కమిషనర్సుకి చెప్పడం జరిగింది. తరువాత మనం 5 ఎకరాలు, 10 ఎకరాలు విషయంలో కన్సెషన్సు డిక్లేరు చేసేదానిలో పట్టాదారు అనుభవంలో ఉన్నవాడు ఇద్దరు డిక్లేరు చేయవలసి ఉన్నప్పుడు అనుభవం వున్నవాడు డిక్లేరు చేసిన మీదటనే ఈ కన్సెషన్సు ఇవ్వమని గవర్నమెంటు ఆదేశిస్తున్నది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—వారు ఇచ్చిన ఈ పాస్ పుస్తకాలు తీసుకుని వెడితే కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో అప్పు దొరకడం లేదు. కమర్షియల్ బ్యాంకులు కూడా ఇట్లాగే అంటున్నారు. దానిలో ఒక్క అంశం కూడా అధి కారులు నింపడం లేదు. దీనికి ఏమైనా టైము బౌండు కార్యక్రమం పెట్టి చేస్తారా? అప్పులు ఇచ్చేట్లు బ్యాంకులకు ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారా?

శ్రీ బి. నిరంజనరావు :—రెవెన్యూ డిపార్టుమెంటు వారి దగ్గర ఉన్న సమాచారం మొదట నింపవచ్చును కదా, అది చేయిస్తారా?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ఇదివరకు కూడా పట్టాదారు పాసు పుస్తకాలు గురించి అనేక వాగ్దానాలు చేశారు, జి.ఓ. లు ఇష్యూ చేశారు. దీని నంతటిని గ్రామాధికారుల సహాయముతో చేయదలచుకున్నది అన్నారు. గ్రామాధికారులు వీటిని వమ్ము చేయడానికి సహాయం చేస్తారుగాని అమలు చేయడానికి చేయరు. అందుచేత పంచాయతి సమితులు, గ్రామపంచాయతీలు, జిల్లా పరిషత్తులు దీనిని పరిశీలన చేయడానికి అధికారం ఇస్తారా?

శ్రీ ఎస్. జనార్థనరెడ్డి :—పట్టాదారు పాస్ పుస్తకం ఇచ్చిన తరువాత అతను తిరిగి కిస్తు కట్టినప్పుడు ఇక ఎంత బాకీ ఉన్నది చూపించడం జరుగుతుంది. ఈ లోన్సు విషయంలో మొన్న 4వ తేదీన సమావేశము జరిపి అవసరము అయితే చట్టాన్ని సవరించి అయినా చర్య తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఇక పంచాయతీవారు దీనిని తనిఖీ చేసే అధికారం విషయం నేను ఆలోచన చేస్తాను.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి :—రాష్ట్రములోని అత్యధిక గ్రామాలలో పాస్ పుస్తకాలు ఇవ్వలేదు. మినిష్టరుగారు ఎన్నో సార్లు ఎష్యూరెన్సు ఇచ్చారు. కాని ఇంకా పూర్తి కాలేదు. మరి ఇప్పుడు ఇది నమ్మమంటారా?

శ్రీ ఎస్. జనార్థనరెడ్డి :—ఈ పాస్ పుస్తకాలు గవర్నమెంటు ప్రింటింగు ప్రెస్‌లోనే ప్రింటు అవుతున్నాయి. దానిలో కొంచెము జాప్యము జరిగింది. దానికి కొంత వెనుకముందు అయింది గాని, ఈ ఎష్యూరెన్సు నిలబెట్టుకుంటాను.

శ్రీ కె. వెంకటరామయ్య :—దీనికి లీగల్ స్టేటస్ లేదు. దీనికి లీగల్ స్టేటస్ ఇచ్చి దీనిలోని లోపాలను తీసివేసి రెస్పాన్సిబుల్ ఆఫీసరుని వేస్తారా?

శ్రీ ఎస్. జనార్థనరెడ్డి :— దానికొరకే దీనికి ఏక్టులో స్థానం కల్పించాము. ఇది కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్సు వరకు పరిమితం అవుతుంది. స్టేటు వరకు మేము చేయవలసింది చేసినాము. కేంద్రం చేయవలసిన కార్యక్రమం చేపడుతున్నాము.

## Manufacture of Small cars in Joint Sectors At Tirupathi.

23—

*6881 Q— Sri G. Mallikarjuna Rao (Gurazala) :— Will the Minister for Small Scale Industries be pleased to state:

(a) whether it is a fact that the Central Government has given permission to the State Small Scale Industrial Developmeni Corporation to manufacture small cars in joint sector at Tirupatht;

(b) if so, the cost of the said project ;

(c) the annual production ; and

(d) when it will be started and when the production will begin?

లఘుపరిశ్రమల శాఖమంత్రి (శ్రీ కె. కేశవరావు) :—ఎ) అవునండీ. కేంద్రప్రభుత్వం అనగా సాంకేతిక అభివృద్ధి డైరెక్టరు జనరలు పెట్రోలుతో నడిపే నాలుగు చక్రాల చిన్నకార్లు సంవత్సరానికి 3,000 తయారు చేయుటానికి ఆంధ్రప్రదేశ లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థకు అనుమతి ఇచ్చారు. చాలా కాలంనుండి ఖాయిలా పడిన తిరుపతిలోని ప్రస్తుత స్కూటరు, కారు ప్రాజెక్టును తిరిగి ప్రారంభించిటానికి తొలి చర్యగా ఈ రిజిస్ట్రేషను చేయడమైనది. అయినప్పటికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఎవరు ఈ ప్రాజెక్టును తిరిగి నడపటానికి ముందుకు రాలేదు. అందుచేత ఈ యూనిట్ దాని అంతట అదే రద్దు అయ్యే అవకాశం వున్నది.

బి) సి) డి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ పి. సుబ్బయ్య :—దీనికి కేంద్రం సహాయం యెంత ? రాష్ట్ర ప్రభుత్వం దీనికి యెంత డబ్బు పెడుతూ ఉంది? ఇదెప్పుడు ప్రారంభం అవుతుంది? చాలా కాలంనుంచి సిక్ అయిందని అన్నారు. దీనిని మరల బ్రతికించేదానికి మీరు పగడబందీగా రాష్ట్రం వైపు నుంచి తీసుకుంటున్నారా?

శ్రీ కె. కేశవరావు :—ఈ యూనిట్ యిప్పుడు తిరుపతి లోపల యింకొకటి మీడియం స్కేలుగా ఫోర్‌వీలర్ పెట్రోలు డ్రివెన్ చేయడానికి మాకు లైసెన్స్ దొరికింది. ఆ లైసెన్స్ యేమి చేస్తున్నారంటే....

శ్రీ పి. సుబ్బయ్య :—కేంద్రం యీ సిక్‌మిర్‌కు తన వాటా పెడుతున్నదా? రాష్ట్రం వాటా యెంత? రాష్ట్రం యింకా దానిని బాగా నడిపేదానికి యింకా యే యే చర్యలు తీసుకుంటుందని అడుగుతున్నాను.

శ్రీ కె. కేశవరావు :—గౌరవ సభ్యులు రెండు విషయాలు తెలుసుకోవాలి. గౌరవ సభ్యులకు చెప్పేదేమిటంటే మాకు స్కూటర్ కార్ అని ఒకటి ఉంది. అది ఒక యూనిట్. మనము డి.జి.టి.డి. నుంచి యింకొక లైసెన్స్ తెచ్చుకున్నాము. ఈ లైసెన్స్‌ను తెచ్చుకున్నామంటే మీడియం స్కేలు గురించి ఒక యిండస్ట్రీ స్టార్టు చేసుకోవడానికి 4 వీలర్ అనగా అది 3 వీలర్స్ అయింది. ఈ 4 వీలర్స్ లైసెన్స్ తెచ్చుకొని యేమనుకున్నాం అంటే యీ 4 వీలర్స్ లైసెన్స్‌తోనే ఆ 3 వీలర్స్ లైసెన్స్ కూడా యేమైనా లాభపడుతుందా అని సెపరేట్ యూనిట్ తెచ్చుకున్నాము. ఆయన ప్రశ్న ఎ. పి. ఎస్. ఎస్. ఐ. డి. సి. 3 వీలర్స్ గురించి అడుగుతున్నారు. దీనికి సమాధాన యేమిటంటే అది 10 లక్షలతో మొదలుపెట్టినాము. 1974లో స్టార్టు అయి 1976లో మూతపడింది. అది మూతపడడానికి కారణాలు యెన్నో ఉన్నాయి.

దీనికి కారణాలు తెలుసుకున్నాము. అయితే 37 లక్షలరూపాయలు యివ్వాలని వారు లైబిలిటీస్ పెంచారు కాబట్టి అది నడవదని తెలుసుకొని యింకొక లైసెన్స్‌తెచ్చి దానిద్వారా వారు రివైవ్ చేసుకుంటారా అని చూస్తే దీనికి 5గురు అప్లికేషన్స్ పెట్టుకోవడం జరిగింది. ఐదు పార్టీలు రావడం జరిగింది. దానిలో ఒక పార్టీవచ్చి మాకు ఫారిన్ కొలాబ్రేషన్ యిస్తే రివైవ్ చేస్తామని అన్నారు. మేము మరల గవర్నమెంటు ఆఫ్ ఇండియా దగ్గరకు వెళ్ళినాము. ఫారిన్ కాంపొనెంట్ అప్రూవ్ చేస్తారా అని అంటే వారు ఒప్పుకున్నట్లు లేదు. ఆ లైసెన్స్‌ను అట్లాగే పెట్టినాము. మిత్రులు అడిగినట్లు దానిని రివైవ్ చేయా లంటే యిప్పటికే 40 లక్షల రూపాయలు లైబిలటీస్ ఉన్నాయి. కాబట్టి నేచురల్ డెత్ యివ్వడమే చాలా మంచిదని అనుకుని లిక్విడేట్ అయితేనే మంచిదని అభిప్రాయపడుతున్నాము.

శ్రీ కె. గోవిందరావు :—మినిస్టరుగారు అంతా చెప్పిన తర్వాత యీ ఎక్సరసైజ్ జరిగిన తర్వాత ఫలితం యేమిటి అనేది క్లియర్‌గా చెబితే బాగుంటుంది.

శ్రీ కె. కేశవరావు :–ఫలితాలు రావాలని ఎక్సర్‌సైజ్ చేస్తూనే ఉంటాము. కాని కొన్ని ఎక్సర్‌సైజులలో ఫలితాలు రావాలన్నప్పుడు ఏమి చేయాలో గౌరవ సభ్యులు కూడా వచ్చి వారేమైనా చెబితే ఎక్సర్‌సైజు చేయడానికి రడీగా ఉన్నాము. So that there must be some sort of productivity in my exercise.

శ్రీ పి. జనార్థనరెడ్డి :–మంత్రిగారు కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేశారు. అది నాలుగు వీల్స్ బండి అని అంటే సాధారణంగా మేముకాదు అనుకుంటున్నాము. అది ఫోర్‌వీలర్ అన్నారు. అది స్మాల్‌కార్ ప్రాజక్టు తరహానో ఏమిటో మాకు అర్థం కాలేదు. స్మాల్‌కార్ ప్రాజెక్టు అయితే 7 లక్షలు,10 లక్షలు రూపాయలు...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :–నార్త్ ఇండియాలో బాదల్ కార్ అని ఒకటి ఉంది. దాని మాదిరి అది.

శ్రీ పి. జనార్థనరెడ్డి (కమల్‌పూర్) :–దాని మొత్తం కాస్టు ఎంతో చెప్పాలి. దాని ప్రాజక్టు పూర్తి అయితే ఎంత అవుతుంది ? ఏ సెక్టార్‌లో. ఈ ఆల్విన్ ప్రాజక్టు నడుస్తూ ఉంది. ఆ రెండు చిన్న గేర్‌ల బండి 40 లక్షల రూపాయల నష్టంతో ఉంది. ఇప్పటికి నడపలేమని అన్నారు. ఈ రెండు గేర్‌ల బండి యిాలాస్‌తో నడిపిన రాష్ట్రప్రభుత్వం 4 గేర్‌ల బండిని నడుపుతామని అంటున్నారు. ఢిల్లీలో 4 గేర్‌ల బండి సంజయగాంధీది పోయింది. దానిని దృష్టిలో పెట్టుకొనే కదా మంత్రివర్యులు టేకప్ చేయులేదు. ఈ నాలుగు గేర్‌ల బండి అయినా సక్సెస్ చేయండి.

శ్రీ కె. కేశవరావు :–ఆ ప్రశ్న కూడా కన్‌ఫ్యూజన్‌గా ఉండవచ్చును. మాకు ఒకమ్మోటర్ కార్ అనిమూడు వీలర్‌ది ఉంది. ఇది 1874లో స్థాపించడం జరిగింది. కాని అది రెండు పంవత్సరములు నడిపిన తర్వాత 1976లో మూత పడింది. దీనికి కారణాలు యెన్నో ఉన్నాయి. ఇది యిట్లా నడుస్తూ ఉంటే

1980 లోపల మేము ఏమి చేసినామంటే దీనిని రివైవ్ చేయాలంటే వేరేది ఏమైనా యూనిట్ లైసెన్స్ మీడియం లోపల తీసుకుంటే బాగుంటుందని ఒక ఆలోచన వచ్చింది. అందువల్ల మేము గవర్నమెంటు ఆఫ్ ఇండియా దగ్గరకు ఒక వేరే ఐటెమ్ గురించి మాకు లైసెన్స్ యిస్తే దానిమీద మీడియం యిండస్ట్రి చేద్దామని అనుకున్నాము. దానికి దీనికి సంబంధంలేదు. ఇది ఎ.పి.ఎస్. ఎస్.ఐ.డి.సి. చేసిన ఎక్సరసైజ్ అంటే 4 వీలర్ మీడియం యిండస్ట్రిస్‌లో దీనిని రివైవ్ చేద్దామనుకుంటే మాకు 1980 లోపల లైసెన్స్ దొరికింది. 1980లో లైసెన్స్ వచ్చిన తర్వాత ప్రెస్‌లో అడ్వర్‌టైజ్ చేయడం జరిగింది. ఎవరయినా క్రొత్త ఎంటర్‌ప్రైజర్స్ వస్తారేమో దీనిని రివైవ్ చేస్తారేమోనని మా లైసెన్స్ చూపించినాము. ఇట్లా చేయాలని చెప్పినాము. 5 అప్లికేషన్స్ వచ్చినాయి. దీనిలో మేము వివరాలు అడిగితే ఎవరూ రాలేదు. ఒక్కరు మాత్రమే రావడం జరిగింది. ఆ ఒక్కరు ఫారిన్ కొలాబొరేషన్ ఉంటుందా అని అయితే మొదట తెచ్చిన లైసెన్స్ లోపల ఫారిన్ కొలాబ్రేషన్‌కు ఏమీ స్కోప్ లేదు. మరల ఢిల్లీకి పోయి ఫారిన్ కొలాబొరేషన్ కొరకు మాకు అప్లికేషన్స్ వచ్చినాయి. మీరు ఫారిన్ కొలాబ్రేషన్‌ను అప్రూవల్ చేస్తారా అని అంటే వారు లేదు అన్నారు. ఆ విధంగా అన్నప్పుడు మరల మేము యిదే మా ఇండిజినెస్ మెటీరియల్‌తో దీనిని రివైవ్ చేస్తారా అని ఆ పార్టీని అడిగితే చేయము అని వారు యింటరెస్టు చూపలేదు. అందువల్ల యిది రివైవ్ చేసే పొజిషన్‌లో లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :–జనార్ధనరెడ్డి ఎన్ని గేర్‌ల బండి అని అడిగితే టాప్‌గేర్‌లో ఏమిటో అసలు అర్థం కాకుండా సమాధానం చెప్పకుండా పోతున్నారు. అడిగిన ప్రశ్న ఎన్ని గేర్‌ల బండి అని. మాకు అర్థం కాకుండా చెప్పుకుపోతూ ఉంటే ఎట్లా ?

శ్రీ కె. కేశవరావు :–మా యూనిట్ ఫెయిల్ అయింది కాబట్టి అది రివర్స్‌గేర్ ఫెయిల్ అయింది. కాబట్టి అది స్కూటర్‌కార్ ఫెయిల్ అయింది. రివర్స్‌గేర్ ఫెయిల్ అయినందుకు ఏమి చేయాలని ఆలోచించి ఎ.పి.ఎస్.ఎస్.ఐ.డి.సి. వాళ్ళకు యిచ్చినారు. వారు గేర్‌ల సంగతే తెలియదు అన్నారు. కాబట్టి సెంట్రల్ దగ్గరకు వెళ్ళినాము. గేర్‌లు ఉంది మాకు క్రొత్త డిజైన్ ఉందని అంటే మీరేమైనా చేసుకోండి మీకు లైసెన్స్ యిస్తామని చెప్పినారు. ఆ లైసెన్స్‌కు ఎవరూ రావడంలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :–వారు చెప్పేది నిజమే. గవర్నమెంటు రివర్స్‌గేర్‌లో నడుస్తోంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :–మంత్రిగారు యింత తొందరగా సమాధానం చెప్పినప్పటికి అసలు ఏ పరిశ్రమ మన రాష్ట్రంలో మన అవస రాలకు యిక్కడ అమ్ముడు పోవడానికి, మార్కెటుకు ఉపయోగపడుతుందని ఆలోచించి లైసెన్స్ తీసుకున్నారా ? లేక లైసెన్స్ తీసుకొని ఆలోచించడం

మొదలు పెట్టినారా ? ఈ రివర్స్‌గేర్ గురించి ఆలోచించే విధానం ఎప్పుడు ప్రారంభించినారు ? మీరు ఇచ్చిన స్కూటర్‌కార్ లేక 4 వీల్స్ కారు యివన్నీ చూస్తే ఆదిలేదు అంతం లేదు యేమీ లేనట్లుగా కనపడుతోంది. ఇటువంటి విధానానికి బాధ్యులు ఎవరు ? ఎందుకు యిది ప్రారంభం అయింది ? ఇంత గందరగోళం ఎందుకు పడింది ?

శ్రీ కె. కేశవరావు :—రాజేశ్వరరావుగారికి తెలుసు ఎవరయినా కాని అప్లికేషన్ పెడుతూ ఉంటే యిది మేము పెట్టేది కాదు. ఎవరయినా ఎంటర్ ప్రైజర్స్ వస్తే యింకొక మాట కూడా చెబుతున్నాను, స్మాల్‌స్కేల్ యిండస్ట్రీస్ ఎవరయినా పెట్టుకోవాలనుకుంటే చాలా బడ్జెట్ అవుతుంది. మాకు అసలు లైసెన్స్ కూడా తీసుకోవలసిన అవసరంలేదు 10 కోట్ల రూపాయలు; అది. ప్రత్యేకంగా మా కొలాబరేషన్ అడిగారు కాబట్టి వారి ప్రాజక్టు రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. చేసిన తర్వాత యిది బాగానే ఉందని అనుకున్నాము. ఎందుచేతనంటే ఎన్‌ఫీల్డ్ వారి కొలాబ్రేషన్ ఉంది కాబట్టి వారు ఎప్పుడయినా ఆటోమొబైల్‌యిండస్ట్రీస్ వచ్చినప్పుడు దీనిలోపల టెక్నికల్ డిఫెక్ట కరెక్టు చేద్దామని అనుకున్నంతలో ఎవరయితే దీనిని మేనేజ్ చేస్తున్నారో వారు 30 లక్షలు లైబిలిటీస్ పెంచినారు. ఆ లైబిలిటీస్ పెంచి నారు. ఆ లైబిలిటీస్ పెద్దగా అయిన తర్వాత లైబిలిటీస్ రివీల్‌చేసి దానిని రివైవ్ చేయాలి. ప్రభుత్వం నుంచి పైసలు అడిగినారు. ఐ.ఆర్.సి. వారితో లైసెన్స్ ఇప్పించమన్నారు. ఎంత లైసెన్స్ ఇప్పించినా కాని 37 లక్షల రూపాయలు మేము రిలీజ్ చేసే పరిస్థితిలో లేము. వేరే ఎంటర్‌ప్రినర్స్ రివైవ్ చేస్తే మాత్రం మేము టెక్నికల్‌గా కొత్త లైసెన్స్ కొద్దిగా ఇప్పిస్తామని చెప్పినాము. మేము ముందే కరక్టుగా స్టడీచేయడం జరిగింది. దీనిని టెక్నికల్స్ ఫిజిబిల్టిని స్టడీ చేశారు. ఎ.పి.ఎస్.ఎస్.ఐ.డి.సి. స్టడీ చేశారు. ఇతరులు కూడ స్టడీ చేశారు. లండన్ కన్సల్‌టెంట్స్ కూడా స్టడీ చేశారు. ఇది సరిగానే ఉందని చెప్పారు. కాని అది అయిన తర్వాత టెక్నికల్ డిఫెక్ట్ యింజను లోపల రావడం జరిగింది కాబట్టి యిది జరిగింది.

## Closure of Loco-Shed at Bitragunta

24—

* 8482 Q.—Sarvasri M. Omkar (Narsampet) K. Satyanarayana, Smt. G. Dhanasuryavathi (Nidumolu) and Sri M. Yerraiah Reddy(Bhadrachalam):—Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that after electrification of the Railway between Vijayawada and Madras the loco-shed at Bitragunta is being practically closed down;

(b) whether the Government will establish I.O.H. (Intermediatory over Haul) and P.O.H. (Periodical Over Haul) in order to utilise the existing loco-shed and machinery thereof; and

(c) if so, when will it be materialise?

రోడ్లు, భవనాలశాఖ మంత్రి (శ్రీ దివి కొండయ్య చౌదరి) :—

(ఎ) ఔనండి. ప్రైవేట్ రైళ్ళకు, షంటింగు సర్వీసులకు ఉపయోగించు ఇంజన్లకు తప్ప మిగిలిన ఇతర ఆవిరి ఇంజన్ల నిర్వాహణ, పనిని బిట్రగుంట షెడ్డులో ఆపివేయాలని రైల్వే మండలి నిర్ణయం.

(బి) అక్కడ లోకోల ఐ.ఓ.హెచ్‌ని (ఇంటర్మీడియేటరీ ఓవర్‌హాల్) లేక పి. ఓ. హెచ్‌ని (పీరియాడికల్ ఓవర్‌హాల్) చేపట్టే ఉద్దేశం లేదని రైల్వే అధికార్లు తెలియజేశారు. ఏమయినప్పటికీ, విజయవాడ లోకోల కోసం, ప్రస్తుతమున్న యంత్రాలలో ఎం.ఓ.హెచ్ ని చేపడుతున్నారు.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఓంకార్:— ఏదయినా టెక్నికల్ అభివృద్ధి అనేటటువంటిది 9-00A.M. ఉన్న అభివృద్ధికి ఆటంకము కాకుండా, వున్న ఉద్యోగస్తులకు దెబ్బ తగలకుండా చూడాలి. చాలా ఇన్వెస్టుచేసి లోకోషెడ్ నిర్మించారు. స్టాఫు ఎక్కువగా వుంది. ఖరీదయిన మెషినరీ వుంది. స్టాపును ఇక్కడకు, అక్కడకు చెల్లాచెదురు చేయకుండా ఐ.ఒ.హెచ్., పి.ఒ.హెచ్. నిర్మించేదానికి స్టేట్‌గవర్నమెంట్ చొరవ తీసుకొని ఇంకో పద్ధతి ఏదయినా వుంటే ఆ విధానాన్ని తీసుకొనేదానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ దివి కొండయ్య చౌదరి:— స్టేట్‌గవర్నమెంట్‌యొక్క ఆతురతను కనపరుస్తూ కేంద్రప్రభుత్వానికి వ్రాశాము. ఎక్కువప్రెజర్‌కూడా చేశాము. డి.ఒ. రిమైండర్ కూడా ఇచ్చాము. ఇంకనూ జవాబు రాలేదు.

శ్రీ బి. జ్ఞానప్రకాశం:— ఇపుడు సౌత్ సెంట్రల్ జోన్‌లో వున్న ఏరియాలో ఎక్కువగా విక్టిమైజేషన్ జరుగుచున్నది. బిట్రగుంట షెడ్‌లోని స్టాఫుకు విక్టిమైజేషన్ జరిగి, షిఫ్ట్ చేస్తున్నారు. వాళ్ళను నంద్యాల, హుబ్లీ వగైరా ప్రాంతాలకు బదిలీచేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇటువంటి విక్టిమైజేషన్ ఎక్కడా జరగలేదు. దాన్ని ఆపి విక్టమైజేషన్ లేకుండా సక్రమంగా చేయుడం కోసము ఇంప్రూవ్‌మెంట్ చేయుడానికి రాష్ట్రప్రభుత్వము ప్రయత్నిస్తుందా?

శ్రీ దివి కొండయ్య చౌదరి :— ఏమి విక్టిమైజేషన్ జరుగుచున్నదో నాకు అర్థము కావడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మన సౌత్ సెంట్రల్ జోన్ మినహా ఇతర రాష్ట్రాలలో క్లోజ్‌చేయడం జరగలేదు. అది జరగకుండా తగు ప్రయత్నము చేస్తారా? అక్కడి స్టాఫును మరొకచోటకు షిఫ్ట్ చేస్తున్నారని అదే విక్టిమైజేషన్ అని అది జరగకుండా చూడాలని సభ్యులు అడుగుతున్నారు?

శ్రీ దివి కొండయ్య చౌదరి:— ఎక్కడ అది జరుగుచున్నదో ఆ సమాచారం నాదగ్గరలేదు. ఎక్కడ విక్టిమైజేషన్ జరుగుచున్నదో గౌరవ సభ్యులు ప్రభుత్వదృష్టికి తెస్తే, తప్పక చర్య తీసుకొంటుంది. ట్రాన్సఫర్ విషయం నా దగ్గర లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— లోకోషెడ్ పనిచేయడం మానేసింది. ఎంత మంది కార్మికులు రిట్రెంచి అయ్యారు? కేంద్రప్రభుత్వముతో చర్యలు తీసుకొంటున్నారా ?

శ్రీ దివి కొండయ్య చౌదరి:— ఆ సమాచారము లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— బిట్రగుంట లోకోషెడ్ పనిచేయడం మానివేసింది వాస్తవమా కాదా అనేది ప్రశ్న వున్నపుడు దానికిసంబంధించిన ఉప ప్రశ్న 'ఎంతమంది కార్మికులు నిరుద్యోగులు కాబోతున్నారని' నేను వేశాను దానికి సమాచారము లేదంటే ఎట్లా? ఇది అవసరమయ్యే ప్రశ్న.

శ్రీ దివి కొండయ్య చౌదరి:— ఈ ప్రశ్న అదికాదు. ఏదయినా నాదగ్గరఉన్న సమాచారములో దానికి అన్సర్ లేదు. కావాలంటే తెప్పిస్తాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— నాకు ఆ సమాచారము కావాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— సప్లయి చేస్తారు.

శ్రీ ఎం. ఓంకార్:— అందులో పనిచేసే ఉద్యోగస్తులు రిట్రెంచి కాకూడదు. వాళ్ళను ఇతర ప్రాంతాలకు బదిలి చేస్తున్నారు. షెడ్ మొత్తము మూలబడింది. ఎంతో ఖర్చు చేశారు. ఖరీదైన మెషినరీ వుంది. కొన్ని వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వాళ్లు తీవ్ర నష్టానికి గురికాకుండా, వాళ్ళ ఉపాధి దెబ్బతినకుండా దాని కోసము ఏమి చర్యలు తీసుకోబోతున్నారు ?

శ్రీ దివి కొండయ్య చౌదరి:— ఓంకార్ చెప్పిన ప్రతి విషయముతో నేను ఏకీభవిస్తున్నాను. ప్రభుత్వము జాప్యముచేయకుండా, కేంద్రప్రభుత్వము నుండి రిప్లయి రాగానే సత్వర చర్యలు తీసుకొంటుంది. కేంద్రప్రభుత్వము యొక్క రిప్లయి కొరకు ఎదురు చూస్తున్నాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాశాము, డి. ఓ. లెటర్ వ్రాశాము అంటే సరిపోతుందా? ప్రెజర్ చేయలేకపోతున్నామంటే ఎట్లా. మంత్రిగారు గట్టిగా ప్రయత్నించి, సాధించేదానికి ప్రయత్నము చేయాలి. కావాలంటే అజిటేషన్ చేయండి. చాలా విచిత్రమయిన సమాధానము చెబుతున్నారు. తీవ్రంగా కేంద్రప్రభుత్వముతో ఈ విషయంలో సాధించేదానికి ప్రయత్నం చేస్తారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఆ విధంగా మంత్రిగారిని అజిటేట్ చేయండనేది సాహసచర్య అనకూడదు.

**Constructian of Bridge across, Peddavagu near Pachala Nadikudi village**

**25—**

*8035 (౨) Q.—Sri S. Santosh Reddy (Armoor) :— Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether there is a proposal to construct a bridge across Peddavagu near Pachala Nadikudi village, Bheemgal Taluq, Nizamabad District ;

(b) if so, when it will be sanctioned and commenced; and

(c) if not, the reasons therefor?

రోడ్లు భవనాలశాఖ మంత్రి (శ్రీ దివి కొండయ్య చౌదరి) :—

(ఎ) ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పచ్చలనడికుడి గ్రామం వద్ద నడికుడివాగు మీద ఒక కాజ్‌వే నిధుల లభ్యతను బట్టి నిర్మించాలన్న తలంపు వున్నది.

(బి) తగిన నిధులు లభ్యమైనప్పుడు.

(సి) పై (బి) సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఓంకార్ :- ఎస్టిమేట్ ఎంత? ఎంత కాలములో పూర్తి అవుతుందో సూచాయగా చెప్పగలరా?

శ్రీ దివి కొండయ్య చౌదరి :- అది టికోవర్ రోడ్డు; 32 కిలోమీటర్ల రోడ్డు. 8 కిలోమీటర్లు మధ్యదూరము. వాగుపొడవు 350 కిలోమీటర్లు. దానిపై కాజ్‌వే కట్టాలి. ఎస్టిమేట్ 28 లక్షలు వేశారు. కాని నిధుల కొరతవల్ల వెంటనే టేకప్ చేయలేకపోయాము. 6వ పంచవర్ష ప్రణాళికలో తీసుకొని 70 కోట్లు అడిగితే 30 కోట్లు మాత్రమే ఇచ్చారు. అందువల్ల నిధులు లభ్యమయినపుడు తప్పకుండా నెరవేరుస్తాము.

## Regularisation of Services of Jr. Engineers in Public Health Department

26—

8035 (E) Q.—Sri K. Satyanarayana :—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) weather the services of Junior Engineers or Supervisors incharge or Assistant Engineers in the Public Health Department in Municipalities and Corporations are regularised and promoted in Zone 7;

(b) if so, whether the scheme is being implemented in other zones; and

(c) if not, the reasons therefor?

మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి (శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి):—

(ఎ, బి, సి) మునిసిపలు పరిపాలనశాఖ 17-7-78 తేదిగల నెం. 741 జి.ఓ.లో, 1-1-1981 తేదిగల నెం. 1 జి.ఓ. లోను 1 నుండి 7 జోనులలో అసిస్టెంటు ఇంజనీర్లుగా ప్రమోషన్ చేయుటకు అర్హులైన జూనియర్ ఇంజనీర్ల, సూపర్‌వైజర్ల, డ్రాఫ్ట్‌మెన్‌ల పేర్ల జాబితాను ప్రకటించారు. వారి సర్వీసులను పబ్లికు సర్వీసు కమీషన్‌తో సంప్రదించి అసిస్టెంటు ఇంజనీర్ల హోదాలో క్రమబద్ధం చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎం. ఓంకార్ :—ఎంత కాలము లోపల పరిశీలన పూర్తి అవుతుంది?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—పరిశీలన పూర్తి అవడమే కాదు. ఒక నెల లోపల ప్రమోషన్ ఇస్తున్నాము.

శ్రీ డి. చిన్నమల్లయ్య :—సూపర్‌వైజర్స్, అసిస్టెంటు ఇంజనీర్స్‌గా ప్రమోషన్స్ జిల్లా అంతటా మన రాష్ట్రములో జరుగుచున్నది. వాళ్ళసర్వీసెస్ రెగ్యులరైజు/పర్మనెంటు చేయడానికి సత్వర చర్యలు తీసుకొంటారా ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—సర్వీసు కమీషన్ వల్ల డిలే జరుగుచున్నది. అందుచే టెంపొరరీగా యాడ్‌హాక్ ప్రమోషన్ ఇచ్చారు. ప్రాపర్ అథారిటి సర్వీసు కమీషన్, సర్వీసు కమీషన్ నుండి డెసిషన్ రాగానే వాళ్ళ పోస్టులను పర్మనెంటు చేస్తాము.

శ్రీ పూల సుబ్బయ్య :—రెగ్యులరైజ్ చేసే ప్రతిపాదన ప్రభుత్వము దగ్గర ఎంత కాలమునుండి వుంది ? యాడ్‌హాక్ ప్రమోషన్‌వల్ల జూనియర్ సీనియర్ కావడం, సీనియర్ జూనియర్ అయ్యే ప్రమాదముంది. దీనిని ఒక సారి పరిశీలించి ఎంతకాలములోపల వారి సర్వీసెస్‌ను రెగ్యులరైజు చేస్తారు ? పర్మనెంటు ఎపుడు చేస్తారు ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—తప్పకుండా ఒక నెల లోపల తీసుకుంటామని చెప్పాను.

## Plans of Polavaram Project

27—

*8523 Q — Sri N. S. N. Reddy (Visakhapatnam) :— Will the Minister for Major Irrigation be pleased to state :

(a) the amount earmarked for Polavaram Project for the year 1981-82;

(b) the amount earmarked in the Sixth Five-Year Plan for the said Project;

(c) whether the Government sought the advice of the eminent Engineer Dr. K. L. Rao regarding the plans of this project;

(d) if so, the suggestion or opinion given by him ; and

(e) the total estimated amount for the completion of the project ?

పెద్ద తరహా నీటిపారుదల శాఖా మంత్రి(శ్రీ జి. వి. సుధాకరరావు) :—

(ఎ) రూ. 15.00 లక్షలు

(బి) రూ. 5.00 కోట్లు.

(సి, డి) అవునండి. రాష్ట్రప్రభుత్వాధికారులు డాక్టర్ కె. యల్. రావు గారిని సంప్రదించారు. ఆయన (1) విడుదల అయ్యే నీటివేగం (2) జలదారిలో వరవడి, మళ్ళింపు, (3) మట్టి రాతి ఆనకట్ట వెనుక వైపున ప్రవాహ గమనం గురించి సందేహాలు వెలిబుచ్చారు.

ఈ సాంకేతిక విషయాలను కేంద్ర నీటి కమీషనుకు సంబంధించిన అధికారుల సంప్రదింపులతో పరిశీలించడం జరుగుతున్నది.

(ఇ) పోలవరం ప్రాజెక్టులో ఆనకట్ట, ఎడమ, కుడి కాలువలు వున్నాయి. ఆనకట్ట, ఎడమ కాలువ మొదటి దశ ఖర్చు గురించి 1978లో ఒక అంచనా తయారు అయింది. ఆ అంచనా వ్యయం రూ. 208.50 కోట్లు. దీనిని ఆమోదం నిమిత్తం 1978 డిశంబరులో కేంద్ర నీటికమీషన్‌కు పంపడంజరిగింది. ప్రాజెక్టు రెండవదశలో కృష్ణానదికి 80 టి. ఎమ్. సి. నీటి మళ్ళింపుతో కలిసి కుడి కాలువ పని వున్నది. ఒకటి రెండు దశల మొత్తం అంచనా వ్యయం దాదాపు రూ. 700.00 కోట్లు వుండవచ్చు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—మంత్రిగారు చెప్పిన సమాధానంలో పోలవరం ప్రాజెక్టుకు 6 వ పంచవర్ష ప్రణాళికలో 15 లక్షలు యియర్ మార్కు చేసినట్లు చెప్పారు. కాని యాక్చ్యువల్‌గా ఈ ప్రాజెక్టు పనికోసము యీ ప్రణాళికలో ఎంత మొత్తం బడ్జెటు విడుదల చేసారు?

శ్రీ జి. వి. సుధాకరరావు :—ఆరవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన మొత్తము 5 కోట్లు రూపాయలు అయితే 1981-82 సంవత్సరానికి గాను 15 లక్షలు యియర్‌మార్కు చేయడం జరిగింది.

శ్రీ కె. గోవిందరావు :—ఇపుడు సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్‌కు దీని డిజైన్ శాంక్షన్ గురించి పంపించామన్నారు. అది ఏ స్టేజిలో ఉంది. అది శాంక్షన్ అయి రావడానికి ఎందుకు టైము పడుతున్నది? ఈ స్టీలు ప్లాంటు, విశాఖపట్నం కొరకు మిగతా అభివృద్ధి కార్యక్రమాల కొరకు పోలవరం ప్రాజెక్టు నీరు అవసరం కాబట్టి వెంటనే సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ నుంచి క్లియరన్స్ సంపాదించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. వి. సుధాకరరావు :—సెంట్రల్ వాటర్ కమిషన్ వారివద్ద నుండి క్లియరన్స్ సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్యత ప్రభుత్వం గ్రహించింది. ఎందుకంటే నీటిని కృష్ణా నదిలోనికి తీసుకురావడం యింకా అనేకమైన లాభాలు ఆ ప్రాజెక్టు పూర్తి అయితే ఉన్నాయని ప్రభుత్వానికి తెలుసును. అందువల్ల యీ ప్రాజెక్టు అతి తొందరలోనే పూర్తిచేయాలని ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—మొత్తం పోలవరం ప్రాజెక్టు టోటల్ కాస్టు రు. 700 కోట్లు అవుతుందని మంత్రిగారు అంటున్నారు. ఆరవ పంచవర్ష ప్రణాళికలో కనీసం రోడ్లు, మిగతా యితర కార్యక్రమాలు కోసమయినా కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలి. కాని కేవలం 5 కోట్లు రూపాయలు 6 వ పంచవర్ష ప్రణాళికలో కేటాయిస్తే ఏమి పనులు జరుగుతాయి. తరువాత యీ ప్రాజెక్టుకు కావలసిన రిసోర్సెస్‌ను ఏ విధంగా మొబిలైజేషన్ చేస్తారు? ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి గాను వరల్డు బ్యాంకు సహాయం పొందవలసిన అవసరం ఉంటుందని కె. ఎల్. రావుగారు

వెలుబుచ్చిన అభిప్రాయం విషయంలో సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ ఏమి అభిప్రాయము వెలిబుచ్చుతున్నదో మన ప్రభుత్వం వారు కనుగొన్నారా?

శ్రీ జి. వి. సుధాకరరావు :—700 కోట్లు రూపాయలు యీనాడు అంచనా ప్రకారం ఉంది. కాని బహుశా అది తరువాత 1000 కోట్లకు పెరగ వచ్చును. అయితే ప్లానింగు కమిషన్ వారి సజెషన్ మేరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరకు ప్రతి సంవత్సరం 50 లక్షలు చొప్పున వచ్చే సంవత్సరంనుంచి కేటా యించడం జరుగుతుంది. ఇట్లా 1984-85 వరకూ కేటాయిస్తాము. ఇంకా యితర పనులకు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కలిపి ఆరవ ప్రణాళికలో మొత్తం 5 కోట్లు కేటాయిస్తాము. అది పూర్తి అయ్యేసరికి ఆరవ ప్లాను అంతానికి 10 కోట్లు రూపాయలు కూడా కావచ్చును. ఎలక్ట్రిసిటీ, బిల్డింగ్స్, వాటర్, ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కొరకు యీ 5 కోట్లు కాకుండా 50 కోట్లు 6 వ ప్రణాళికలో కేటాయిం చినా యీ ప్రాజెక్టు పూర్తి అయ్యేసరికి 20 సంవత్సరాలు కావచ్చును. ఈ పోలవరం ప్రాజెక్టు కట్టడానికి ఖర్చు చాలా అవుతుంది. ఇది చాలా పెద్ద ప్రాజెక్టు. బహుశా మిగతా ప్రాజెక్టులు అన్నింటికంటే కూడా యిది పెద్ద ప్రాజెక్టు. అయితే దీని ఖర్చు కొరకు మొత్తం దేశంలోని ఇతర సహకార సంస్థలనుంచి కూడా సహాయం పొందడానికి చూస్తున్నాము. సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ క్లియరెన్స్ వచ్చిన తరువాత వారి సలహామీద వరల్డ్ బ్యాంకు వారి సహాయం పొందే అవకాశం కూడా ఉంది.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి :—ఈ 700 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే ప్రాజెక్టుకు 6 వ ప్రణాళికలో 50 కోట్లు కేటాయించామన్నారు. అట్లా అయ్యే పక్షంలో 20 ప్రణాళికలు అయినా యీ ప్రాజెక్టు పూర్తి కాదు. అందువల్ల యిపుడు అయినా వరల్డ్ బ్యాంకు సహాయం పొందడానికి ప్రయత్నాలు చేస్తారా ?

శ్రీ జి. వి. సుధాకరరావు :—దీనికి సంబంధించి యిదివరకే సమా ధానం చెప్పాను. ఈ ప్రాజెక్టుకు 700 కోట్లు అంచనా అయినా 1000 కోట్లు కూడా కావచ్చును. అందువల్ల నేను చెప్పినది ఏమిటంటే యిది పెద్ద ప్రాజెక్టు కాబట్టి చాలా ప్లానులలో ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది. అందువల్లనే ఇతర రాష్ట్రాలనుంచి కూడా సహకార సంస్థలనుంచి వరల్డు బ్యాంకు నుంచి కూడా సహకారం పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. దీనికి కావలసిన డబ్బును సమకూర్చుకోవడానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :—ప్రపంచ బ్యాంకు డబ్బు యివ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరన్స్ కావాలి. అందువల్ల ఆ క్లియరన్స్ పొందడానికి మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఆ చర్యలు పర్యవసానము ఏమిటి అనేది మాకు మంత్రిగారు సరిగా చెబితే అర్థం అవుతుంది.

శ్రీ జి. వి. సుధాకరరావు :— మనము ఒక ప్రాజెక్టుకు ప్లాను చేసుకున్న వెంటనే దాని శాంక్షన్ కోసము సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్‌కు పంపించాలి. అందువల్ల యీ పోలవరం ప్రాజెక్టు ప్లానును పూర్తి చేసి 1978వ సంవత్సరంలో సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్‌కు పంపాము. అంటే దాదాపు 3 సంవత్సరాల క్రిందట దీని శాంక్షన్ కొరకు వారికి పంపడం జరిగింది. ప్రాజెక్టు ఇన్ వెస్టుగేషన్ విషయంలో అపుడే లెఫ్ట్ కెనాల్స్ విషయంలో పూర్తి అయింది. రైట్ కెనాల్స్ ఇన్‌వెస్టిగేషన్ కూడా జరుగుతోంది. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు కూడా అనేక విషయాలు పరిశీలన చేయవలసి ఉంటుంది. ఇంటర్ స్టేటు ప్రాజెక్టులు కట్టడంలో ఎలొకేషన్ ఆఫ్ వాటర్ విషయంలో వారు చాలా విషయాలు పరిశీలించాలి.

మనం ఏదో అనుకుంటాము, మన బాధ్యతే అని కాదు. ఇటువంటి పెద్ద ప్రాజెక్టులు వచ్చినప్పుడు సెంట్రల్ వాటర్ కమీషన్ వారికి మనకంటె ఎక్కువ బాధ్యత వున్నది. డిజైన్స్, స్ట్రక్చర్స్–ప్రతి విషయాన్ని వారు వివరంగా ఆలోచిస్తూ ఉంటారు. దీర్ఘంగా విమర్శిస్తూ ఉంటారు. ప్రతి దానిని చూస్తూ ఉంటారు. ఈ మాదిరిగా జరుగుతూ ఉంటుంది. 1980 జూన్‌లో సెంట్రల్ వాటర్ స్కీమ్ యింజనీర్స్ వచ్చారు. పోలవరం వచ్చి చూసిపోయినారు. మే 1981లో ప్రీతమ్ సింగ్, మెంబర్ ఆఫ్ ది డిజైన్స్ అండ్ స్ట్రక్చర్స్, వచ్చి ఆ సైట్ చూసి వచ్చారు. వారు టైమ్ తీసుకుంటారు. వారు అనేక ప్రాజెక్ట్స్ ఉన్నాయి. పోలవరం, ఆంధ్రప్రదేశ్ అని కాదు. మొత్తం భారతదేశంలో ఉన్న ప్రాజెక్టులన్నీ వారి దగ్గరకు క్లియరెన్స్ కొరకు రావాలి. టైమ్ జరుగుతూనే ఉంటుంది. ప్రభుత్వ అశ్రద్ధ ఏమి లేదు. సెంట్రల్ వాటర్ కమిషన్ దగ్గరకు వెళ్ళి వాళ్ళ పర్మిషన్ తీసుకొనే దానికి ప్రభుత్వానికే ఆలస్యం, అభ్యంతరం అని ఎందుకు ఆ మాదిరిగా అనుమానం వస్తున్నదో అర్థం కావడం లేదు. ఒక ప్రాజెక్టు కడుతున్నప్పుడు క్లియరెన్స్ తీసుకోవలసి వస్తుంది. మాకు కూడ బాధ్యత వున్నది. దయచేసి ఆలోచించండి. ఒకసారి ప్రాజెక్టు చేపట్టి, క్లియరెన్సు కొరకు పంపినపుడు వారు క్లియరెన్స్ యివ్వడం లేదు, ప్రభుత్వం అశ్రద్ధతో పట్టించుకోవడం లేదనే అనుమానానికి ఏమాత్రం ఆస్కారం లేదు.

శ్రీ ఎమ్. ఆదెయ్య :—పోలవరం ప్రాజెక్టు అనేది ఆంధ్రదేశానికి చాల అవసరమైన ప్రాజెక్టు. ఎన్నోసార్లు యిదే అసెంబ్లీలో దీనిని గురించి అడగడం జరిగింది. మంత్రిగారు అప్పుడు కూడ యిదే సమాధానం చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నో ప్రాజెక్టుల కొరకు ప్రపోజల్సు పంపిస్తే ఒక్క పోలవరం ప్రాజెక్టు గురించి రిపోర్టు సి. డబ్ల్యు. సి. పంపకుండా ఉండడానికి కారణం ఏమిటి? మూడు సంవత్సరాల నుంచి సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఏ విధమైన యాక్షన్ లేకపోవడానికి కారణాలు ఏమిటి? ఆనాడు 250 కోట్ల రూపాయలతో ప్రారంభించిన ప్రాజెక్టు 1000 కోట్ల రూపాయలు అయినా పూర్తిఅయ్యే పరిస్థితి లేదు. సాంకేతిక సిబ్బంది, సూపరింటెండింగ్ యింజనీర్ పనిచేయడం లేదని యివ్వాళ పేపరులో చూశాము. ఇంత అలజడికి కారణం అయిన ఈ ప్రాజెక్టును కట్టాలనే ఉద్దేశ్యం వున్నదా? లేకపోతే విరమించు

కోవడం మంచిదనే ఆలోచన ప్రభుత్వంలో వున్నదా? ఈ విషయంలో స్పష్టంగా ఏదో ఒక కార్యక్రమాన్ని రూపొందించుకోడానికి సిద్ధంగా ఉండాలని మనవి చేస్తూ యిప్పటికైనా ప్రభుత్వం యొక్క ఉద్దేశాన్ని విపులంగా చెపుతారా?

శ్రీ జి. వి. సుధాకరరావు:-ప్రశ్నలు మనం రోజూ అడగవచ్చు. ఇటువంటి పని ఒక రోజులో పూర్తి అయ్యేది కాదు. సంవత్సరాలు పడుతుంది. ఈ ప్రాజెక్టు గురించి పదేపదే సభ ముందుకు వస్తూనే వుంటాయి. త్రిప్పి త్రిప్పి లేనిపోని సమాధానాలు యివ్వడంకూడ మర్యాద కాదు. ఉన్న వాస్తవాలను చెప్పవలసి వస్తుంది. వాస్తవాలను చెప్పవలసి వచ్చినప్పుడు ఈ పరిస్థితే చెప్పవలసి వస్తుంది. పోలవరం ప్రాజెక్టు అనేది ఒక కాలంలో శ్రీరామ పాదసాగర్ ప్రాజెక్టు అని 35, 45 కోట్ల రూపాయలతో అనుకొన్నది ఈరోజు వరకు రూపం లేదు. ప్రాజెక్టు యోచన ఒకటి, అనుకొన్నది ఒకటి క్రియా రూపంలో అమలులో పెట్టడానికి చాల వ్యత్యాసం ఉంటోంది. ఇంటర్ స్టేట్ వాటర్ సమస్య వున్నది. 150 అడుగుల ఎత్తు డామ్ కట్టాలని అనుకుంటే ఒరిస్సా ప్రభుత్వం అభ్యంతరం పెట్టింది. 145 అడుగుల కంటె ఎక్కువ ఎత్తు కట్టడానికి వీలులేదని వారు చెప్పారు. 1979లో కొన్ని షరతులతో 150 అడుగుల డామ్ కట్టడానికి ఒరిస్సా ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. గోదావరి వాటర్ ట్రిబ్యునల్‌కు పోవలసి వచ్చింది. గోదావరి, కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ అనేది ఒకటి వున్నది. ఏ ఒప్పందం అయినప్పటికి ఆ ట్రిబ్యునల్‌కి పోవాలి. ట్రిబ్యునల్ వారుకూడ తీర్మానం చేయాలి. ఇవన్నీ సమస్యలు ఉన్నాయి. యింత పెద్ద ప్రాజెక్టు అయినప్పుడు-వాటర్ ఎవైలబిలిటి, ఎన్నో వందల డిజైన్స్, స్ట్రక్చర్స్ ఉంటాయి. ఇవన్నీ సెంట్రల్ వాటర్ కమీషన్ వారు ప్రతి ఒక్కటి ఆలోచించవలసి ఉంటుంది. కె. ఎల్. రావు గారు స్టేట్‌మెంట్ యిస్తే యింత పెద్ద అలజడి జరుగుతోంది. అటువంటప్పుడు యింత పెద్ద ప్రాజెక్టుకు సెంట్రల్ వాటర్ కమీషన్ వారు ఎంత సూక్ష్మంగా ఆలోచించవలసి ఉంటుంది? ప్రభుత్వం యొక్క సంజాయిషి ఏమిలేదు. దీనిలో ప్రభుత్వం చేసే ప్రయత్నం చేస్తూనే వున్నది. ఆఫీసర్స్ ఢిల్లీ పోతూనే వుంటారు.

(ప్రశ్న నెం. 28 పోస్టుపోన్డు.)

## Protected Water Supply Scheme to Old Tekkali etc. Villages

29—

*8041 (G)-Q.-Sri B. Narayana Swamy (Tekkali):-Will the Minister for Rural Water Supply be pleased to state:

(a) whether there are any proposals for the supply of protected water to old Tekkali and Naupada villages of Tekkali taluk, Srikakulam district; and

(b) if so, the reasons for the delay?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:–(ఎ) ఈ ప్రతిపాదనలు ఉన్నవి. ఈ ప్రతిపాదనలో నావడ రైల్వేస్టేషన్ సమీపంలో ఉండే ప్రాంతానికి నాలుగు న్నర లక్షల రూపాయల ఎస్టిమేషన్ తయారై వున్నది. నావడ గ్రామానికి దూరంగా వున్నది. అది రు. 26 లక్షల ఎస్టిమేట్ తయారై వున్నది. మొత్తం రు. 30,50,000ల ఎస్టిమేషన్ తయారై వున్నది. ఈగ్రామ పంచాయితీ ఆదాయం రు. 36 వేలు కాబట్టి వీరు కంట్రిబ్యూషన్ కట్టాల్సిన అవసరం వున్నది. కాని కట్టలేము అని వారు తీర్మానం చేశారు. సాల్ట్ సెస్ బోర్డు వారిని అడిగి కంట్రిబ్యూషన్ తీసుకుంటే బాగా ఉండును అని గ్రామ పంచాయితి సూచన మేరకు జిల్లా పరిషత్ డిప్యూటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారికి వ్రాయడం జరిగింది. వారి దగ్గరనుంచి జవాబు కొరకు ఎదురుచూస్తూ ఉండడం జరుగుతున్నది. ఇది లిస్ట్ ఆఫ్ ప్రాబ్లమ్ విలేజెస్‌లో వున్నది. కాబట్టి 82–83లో ఈ వర్క్ టేకప్ చేయడంలో ఎలాంటి యిబ్బంది లేదు. కాని గ్రామ పంచాయితీ కట్టవలసిన కంట్రిబ్యూషన్ కట్టాలి. ఇప్పుడు వారి సిబ్బంది యొక్క సర్వీసెస్ అంతా ప్రొవిన్షియలైజ్ చేశాము. కాబట్టి గ్రామ పంచాయితి ముందుకు వచ్చి కట్టగలిగితే బాగా ఉంటుందని సూచన చేస్తున్నాను. పాత టెక్కలి ఆదాయం నాలుగు వేల రూపాయల లోపు వున్నది.

మిష్టర్ డిప్యూటి స్పీకర్ :–వారు అడిగితే చెప్పండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :–రెండు ప్రశ్నలు ఒక దానిలోనే వున్నవి. పాతటెక్కలి, నావడ.

Mr. Deputy Speaker :— You are giving an exhaustive answer.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—దీనికి సమాధానం చెప్పవలసిన మంత్రిగారు ఏమయ్యారు ?

Sri Nallapureddy Sreenivasul Reddi: —He has taken permission from the Deputy Speaker.

Mr. Deputy Speaker:— He has taken my permission and the Minister for Panchayati Raj will answer.

Sri M. Venkaiah Naidu:— Has he gone to Delhi. We went to know the reasons for the absence of the Minister. Sri N. Sreenivasul Reddi can efficiently reply. But let the House be informed of the absence of the Minister for Rural Water Supply.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— వారు దేనికి పోయారు, ఎక్కడికి పోయారు అనే స్థితిగతులు మీకు ఎందుకు ? I have permitted him and he is answering on his behalf.

శ్రీ సి. జనార్ధన్‌రెడ్డి :—అత్యవసర పరిస్థితి ఉంటే మంత్రిగారికి పర్మిషన్ యివ్వాలి.

Mr. Deputy Speaker:— I have allowed him. అదే శాఖకు చెందిన మంత్రి సమాధానం యిస్తున్నారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ప్రతి డిపార్టుమెంట్‌కు నలుగురు మంత్రులు ఉంటారు. మంత్రులు ఎవరంతట వారు వెళ్ళిపోతూ ఉంటే నేను పర్మిషన్ యిచ్చేశాను అంటే ఎట్లా ?

Mr. Deputy Speaker:— The answer has to be given by the Rural Water Supply Minister.

Sri M. Venkaiah Naidu:— He is not the Rural Water Supply Minister He is the Minister for Panchayati Raj.

Mr. Deputy Speaker:— You are trying to teach me here.

Sri M. Venkaiah Naidu:— I am not teaching you Sir. I want to know the exact position అత్యవసరం పరిస్థితి ఉంటే తప్పితే, తప్పని కారణాల వల్ల తప్పితే హాజరుకాకుండా ఉండలేము అని చెప్పారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఫామిలి కారణాలవల్ల రాలేకపోతున్నాము అని చెప్పారు. ఢిల్లీ పోయారా, లండన్ పోయారా, విశాఖపట్టణం పోయారా అని అడగడం సరైనది కాదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— ఆలస్యానికి కారణాలు ఏమిటి అనేది ప్రశ్నలో వున్నది. పాత లెక్కలి 12 లక్షల రూపాయలకు ఎస్టిమేషన్ తయారైంది. సెకండ్ లిస్టు ఆఫ్ ప్రాబ్లెమ్ విలేజస్‌లో వున్నది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్‌లో ముందు ఫస్టు ఫేజ్ పూర్తిచేసి సెకండ్ ఫేజ్ తీసుకోమన్నారు. అయినా రాష్ట్రప్రభుత్వం 10 పర్సెంట్ అయినా సెకండ్ ఫేజ్‌లో ఉండేవిగాని, వాటర్ స్కార్సిటీ ఉండే విలేజెస్ తీసుకోవాలి అని ఉద్దేశ్యం. కారణాలు అడిగారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— శ్రీనివాసుల్‌రెడ్డిగారు, ఆ వివరం ఏమి అయినది వారికి నిమిత్తం లేదు. మినిష్టర్‌గారు ఎక్కడికి పోయారు అనే దానిలో వారు ఉన్నారు.

Sri. M. Venkaiah Naidu :— I am sorry to say like that. రూల్స్‌ను పాటించవలసిన అవసరం ఉన్నది. As a Member I have got every right to know. Why should the Chair take objection to it?

Mr. Deputy Speaker:— I am not taking objection.

Sri M. Venkaiah Naidu:— You are trying to stop the Minister from answering. It is very much there in the question.

Mr. Deputy Speaker:— He is giving an exhaustive answer. I have to cover all the questions. If you give an exhaustive answer...

Sri Nallapureddy Sreenivasul Reddi:—The question is there. I am explaining the reasons. పాత లెక్కలి రు. 12 లక్షలకు ఎస్టిమేషన్ తయారై వున్నది. దీనికి పబ్లిక్ కంట్రిబ్యూషన్ కట్టబడలేదు. కాని సెకండ్ ఫేజ్‌లో వున్నది. మక్కు టు-ఎవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ పై సంవత్సరం నుంచి ఎప్పుడు వీలైతే అప్పుడు తీసుకొనే దానికి సెకండ్ ఫేజ్‌లో ప్రయత్నిస్తాము.

ఇప్పుడు కూడ కొన్ని ప్రాబ్లెమ్ విలేజెస్ సెకండ్ ఫేజ్‌లో తీసుకొని ఉన్నాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా) :— ఇదె సమస్యతో ముడిబడి వున్న విషయం-ఈ ప్రాబ్లెం లిస్టు తయారుజేసేటప్పుడు-దానికి సంబంధించి వున్న గైడ్‌లైన్స్‌ను దృష్టిలో పెట్టుకోకుండా, అక్కడి రాజకీయాలలో, ప్రత్యేక వత్తిడులు దృష్టిలో పెట్టుకొని చేస్తున్నారనేది చాలా ప్రాంతాలలో రుజువవుతోంది. అందువలన, ఏ లిస్టు బి లిస్టు అని నిషేధం పెట్టకుండా, గ్రామావసరాన్ని దృష్టిలో పెట్టుకుని చెయ్యడానికిగాను యీ విషయమై కేంద్రప్రభుత్వంతో సంభాషించి, దీనిని సవరించడానికి ప్రయత్నిస్తారా? రెండవది-కంట్రిబ్యూషన్ అనేది కంపల్సరీ చేస్తున్నారు. చాలా గ్రామాలలో, వెనుకబడిన ప్రాంతాలలో, అటవీ ప్రాంతాలలో యిది సాధ్యం కాదు. ఈ విషయంలోకూడా ప్రభుత్వం డిస్క్రిషన్ వుపయోగించి - యిటువంటి ప్రాంతాలలో ప్రభుత్వమే యీ కంట్రిబ్యూషన్‌ను భరించడమో, లేక వెయివ్ చెయ్యడమో చెయ్యాలి, ఆ విధంగా చేస్తారా ? 9-30 am

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఈ కంట్రిబ్యూషన్ అనేది-4 వేల రూపాయలులోపల సంవత్సరాదాయంగలపంచాయితీ అయితే,కట్టనక్కరలేదు. దానిని ఇప్పుడు 8 వేలకు పెంచాలనే ప్రతిపాదన ప్రభుత్వంవద్ద వున్నది. దీనిపై ఒకనిర్ణయం తీసుకోబోతున్నాం. ఇంక, యీ ప్రాబ్లెం విలేజెస్ ఫస్టులిస్టు, సెకెండు లిస్టులలో-మొదటిదానిలోని ఆరు వేల చిల్లర వర్క్సులో 4 వేలకు పయిన పూర్తి అయినవి, ఇంకా 1470 మాత్రమే పూర్తికావలసి వుంది. రెండవదానిలో-ఆరువేల చిల్లర వర్క్సులో 800 వర్క్సు టేకప్ చేశారు. ఇవన్నీ ఆరవపంచవర్షప్రణాళికాంతం లోపల పూర్తిచెయ్యాలని నిర్ణయించుకున్నాం. పెరిగే ధరలనుకూడా దృష్టిలో పెట్టుకుని దీనికి 108 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఫస్టులిస్టు పూర్తికానిదే సెకెండులిస్టు ప్రారంభించకూడదని కేంద్రం అన్నప్పటికి, ఆయా గ్రామాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని స్కేర్సిటీ వున్నచోట టేకప్ చెయ్యాలని నిర్ణయించడం జరిగింది.

శ్రీ కె. వెంకట్రామయ్య :— ఈ ప్రాబ్లెమ్ విలేజెస్ విషయమై మేము రెండుసంవత్సరాల క్రిందటనే గుత్తి సమితికి సంబంధించి యిచ్చాము. ఇంతవరకు ఏ గ్రామాన్ని తీసుకోలేదు. వాటర్ స్కేర్సిటీ చాలా విపరీతంగా అక్కడ వున్నది. ఈ ప్రాబ్లెం విలేజెస్‌ను వెంటనే తీసుకోవడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— ఇది - డ్రింకింగ్ వాటర్ సప్లయ్ అండ్ శానిటేషన్‌కు సంబంధించిన డికెడ్-1980-90. స్కేర్సిటీ వున్న విలేజెస్ అన్నీ తీసుకుని చెయ్యాలనే ఉద్దేశం రాష్ట్రప్రభుత్వానికి వుంది. పాపులేషన్ గ్రోత్, ఎక్స్‌లేషన్ ఆఫ్ ప్రైసెస్ దృష్టిలో పెట్టుకుని చూస్తే ఈ కార్యక్రమానికి 400 కోట్లు కావలసి వుంటుంది. 1990 నాటికి పూర్తిచెయ్యాలని ఉద్దేశం. ఈ డ్రింకింగు వాటర్ ప్రాబ్లెంను సాల్వ్ చెయ్యాలనే అతృత ప్రభుత్వానికి

వున్నదని మనవిజేస్తున్నాను. దీనిని దృష్టిలో పెట్టుకుని పంచాయితీరాజ్‌లో ఎన్ని డివిజన్లు కొత్తగా శాంక్షన్ చేస్తున్నా అందులో రూరల్ వాటర్ సప్లయ్‌కి ఎక్కువ సెక్షన్లు విభాగించడం జరుగుతున్నదని మనవిజేస్తున్నాను. ఉదాహరణకు-పంచాయితీరాజ్‌కు 14 సర్కిల్స్ శాంక్షన్ చేస్తే అందులో 9 రూరల్ వాటర్ సప్లయ్ కొరకు విభాగించడం జరిగింది. అలాగే పంచాయితీ రాజ్‌కు 69 డివిజన్స్ యిస్తే అందులో 40 రూరల్ వాటర్‌కు, 138 సెక్షన్స్ పంచాయితీరాజ్‌కు యిస్తే అందులో 110 సెక్షన్లు రూరల్ వాటర్ సప్లయ్ కొరకు శాంక్షన్ చెయ్యడం జరిగింది. చాలా శ్రద్ధ తీసుకుని యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని మనవి జేస్తున్నాను.

## Completion of Thamurugadda Reservoir

30—

*8033-(O)-Q-Sri Dronamraju Satayanarayana (Pendurthi):—Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether the construction of Thamurugadda Reservior near Bakkanapalem in Visakhapatnam taluk, has been completed;

(b) if so, when it was completed and the expenditure incurred for the construction of the said reservior; and

(c) the estimated extent of land to be irrigated under thi reservoir ?

శ్రీ సి. దాస్ :-(ఎ) అవునండీ.

(బి) విశాఖపట్నంలోని బక్కనపాలెం సమీపంలోని తామూరు గెడ్డ రిజర్వాయరు నిర్మాణం 1977 వ సంవత్సరంలో పూర్తి చేయబడింది. తామూరుగెడ్డ రిజర్వాయరు నిర్మాణం పనికిగాను రూ 9.34 లక్షలు వ్యయం అయింది.

(సి) ఈ పథకం క్రింద 524 ఎకరాల ఆరుతడి ఆయకట్టు ఉండగలదని తలంచబడింది.

శ్రీ కె. గోవిందరావు :-దీనిక్రింద 500 ఎకరాలు సాగులోకి రావచ్చునన్నారు. ఎంత సాగులోకి వచ్చింది ?

శ్రీ సి. దాస్ :-ఏ మాత్రం సాగలేదు.

శ్రీ కె. గోవిందరావు :-ప్రభుత్వ రెవిన్యూనుంచి ఎంతో ఖర్చుపెట్టి, 500 ఎకరాలు సాగులోకి వస్తుందని అంచనావేసి, యిప్పుడు ఒక్క ఎకరం కూడా తడవ లేదంటున్నారు, దానికి కారణమేమిటి ?

శ్రీ సి. దాస్ :-కన్‌స్ట్రక్షన్‌లో ఏమీ లోపంలేదు. ఈ రిజర్వాయరు మధ్యలో ఏదో లోపం వుంది. సీపేజ్ వున్నట్లున్నది. స్పెషల్ జియోలజిస్టు

ద్వారా దీనిపై ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. డిఫెక్టు కనుక్కోగానే రెక్టిఫై చేయడం జరుగుతుంది.

శ్రీ కె. గోవిందరావు :—ఇది చాలా సీరియస్ విషయం. ప్రాజెక్టు నిర్మాణం జరిగింది, 500 ఎకరాలు సాగులోకి రావలసి వుంది, కాని ఒక్క ఎకరం కూడా సాగులోకి రావడంలేదు, కారణం తెలియదు అంటున్నారు. మొదట ఇన్వెస్టిగేట్ చెయ్యలేదా ? కారణమేమిటి?

శ్రీ సి. దాస్ :— కన్‌స్ట్రక్షన్‌లో డిఫెక్టు ఏమీలేదు. ఇన్వెస్టిగేట్ చేసి, 524 ఎకరాలు సాగులోకి రావాలని రిజర్వాయరు కట్టడం జరిగింది. కాని, చెరువు మధ్యలో ఎక్కడనో లోపం వున్నట్లుగా, సీపేజ్ వున్నట్లుగా తెలుస్తున్నది. ఎక్కడ లోపం వున్నదో తెలుసుకునే నిమిత్తం విశాఖపట్నం ప్రొఫెసర్, జియోలజిస్టు రామారావుగారికి రిఫర్ చెయ్యడం జరిగింది. వారి రిపోర్టు రాగానే, ఆ డిఫెక్టును రెక్టిఫై చెయ్యడం జరుగుతుంది.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇది చాలా విచిత్రంగా వుంది. పానకాలస్వామి అయినా సగం పానకంవుంచి సగమే త్రాగుతాడు. ఇక్కడ ఒక్క చుక్కకూడా పొరుదల కాకుండా చేసినట్లుగా వుంది, ఏ పానకాలరాయుడు దీనికి కారణం ? ఆ అధికారి ఎవరు ? వారిని మీరేమి శిక్షించారు ? ఇది ప్రజాద్రవ్యం, రైతాంగానికి చాలా నష్టం కలుగుతున్నది.

శ్రీ సి. దాస్. :—ఏ అధికారి దీనికి కారణం కాదు. కన్‌స్ట్రక్షన్‌లో డిఫెక్టు ఏమీ లేదని చెప్పాను.

శ్రీ పూల సుబ్బయ్య :— అసలువున్న డిఫెక్టు ఏమిటో సరిచేయవచ్చును గదా, అది మానవాతీతం కాదుగదా.

శ్రీ సి. దాస్:—చెప్పాను.విశాఖపట్నంలో ఇందిరాపార్కువుంది. రు. 25 లక్షలు ఖర్చుపెట్టి అక్కడ ఒక రిజర్వాయరు కట్టారు. కన్‌స్ట్రక్షన్‌లో ఏ మాత్రం డిఫెక్టులేదు. నీళ్ళు ఎక్కడికి పోతున్నాయో తెలియడంలేదు. మధ్యలో ఎక్కడనో డిఫెక్టు వుంది. దానిని కనుక్కోవడానికి జియోలజిస్టుకు రిఫర్ చేశాము. ఆయన ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. వారి రిపోర్టు రాంగానే రెక్టిఫై చేస్తాము.

శ్రీ బి. ప్రసాదరావు :—ఆ రిజర్వాయరును నీటి వనరులుంటేనే ఎస్టిమేట్లు చేసారా ? లేక రాజకీయ అవసరాలకోసం ప్రాజెక్టు తయారుచేసారా? ఎస్టిమేటు చేసిన ప్రకారం రిజర్వాయరు తయారైన తరువాత ఒక్క ఎకరానికి కూడా నీరు రావడంలేదంటే ఇంజనీర్లు బ్రతకడంకోసం దానిని చేసారా ?

శ్రీ సి. దాసు :—పూర్తి ఇన్వెస్టిగేషను చేసారు. 1972–73లో గేజ్ కూడా తీసారు. 17 ఎంసి. ఎఫ్‌టి.నీళ్ళు ఎవైలబిలిటీ ఉన్నట్లు రిపోర్టులున్నాయి. దానిమీద రిజర్వాయరు టేకప్ చేసారు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :—విశాఖపట్టణంలో ఒక ప్రొఫెసరుకు అప్పగించాం అంటున్నారు. ఈ విషయం తెలుసుకున్నది ఎప్పుడు ? అప్పగించింది ఎప్పుడు ? ఎన్ని రోజుల్లో రిపోర్టు వస్తుంది ?

శ్రీ సి. దాస్ :—26-2-81న రిఫర్ చేసారు.

శ్రీ ఎం. ఆదెయ్య :—నీరు లేదనేది ప్రధానమైన సమస్య. ఎవరైనా దీనిని కట్టాలని అడిగారా ? డిపార్టుమెంటు వారే ఇన్వెస్టిగేటు చేసారా ? ఇన్వెస్టిగేట్ చేసినప్పుడు నీరు విషయమై ఎందుకు శ్రద్ధ వహించలేదు ? ప్రాజెక్టు కట్టిన తరువాత నీరు లేకపోతే వారిపై చర్య తీసుకుంటున్నారా ?

శ్రీ సి. దాసు :—కన్‌స్ట్రక్షన్‌లో డిఫెక్ట్ ఉంటే కదా వారిపై చర్య తీసుకోవలసింది. కన్‌స్ట్రక్షన్‌లో డిఫెక్ట్‌లేదు. ఏ మెటీరియల్ వాడారో జియాలజిస్టుకు ఇచ్చాము. ఆయన రిపోర్టు వచ్చిన తరువాత రెక్టిఫై చేయుడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఎం. ఆదెయ్య :—నీళ్ళు లేనప్పుడు కట్టవలసిన అవసరం ఎందుకు వచ్చింది ?

శ్రీ సి. దాసు :—నీళ్ళు లేవనికాదు. గేజి కూడా తీసుకున్నారు. నీళ్ళు ఉన్నాయని తేలిన తరువాతనే టేకప్ చేసారు.

శ్రీ గౌతులచ్చన్న :—అన్ని శాస్త్ర ప్రకారం పరిశీలన చేసి కట్టారు కదా. నీరు రాకుండా ఇటువంటి రిజర్వాయురు నిర్మాణానికి స్కీము ఇచ్చిన వారెవరు ? నీరు రాలేదు కనుక వరుణదేవునిపై రిట్ ఏమైనా వేస్తారా ? వర్షాలులేక నీళ్లు రాలేదు అంటారేమో.

శ్రీ సి. దాసు :—అటువంటి రిట్ అనేది ఉత్పన్నం కాదు.

శ్రీ గౌతులచ్చన్న :—అంతా శాస్త్ర ప్రకారం కట్టిన తరువాత నీళ్లు రాకపోతే స్కీము వేసిన ఇంజనీరు ఎవరు, ఎవరి రిక్వెస్టు పై ఈ ప్రపోజల్ వచ్చింది అని అటువైపు గౌరవ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదేమి ?

శ్రీ సి. దాస్ :—ఇంజనీరు ఎవరైనప్పటికి వర్క్‌లో డిఫెక్ట్ లేదు. లోపం ఉంటే చర్య తీసుకుని ఉండేవారం.

శ్రీ గౌతు లచ్చన్న :—వర్క్‌లో లోపం లేకపోవచ్చు, ఆ ఇంజనీరు పేరు తెలుసుకోవాలని—

శ్రీ సి. దాసు :—ఆ వివరం నా వద్దలేదు, కావాలంటే తెప్పించి ఇస్తాను.

శ్రీ గౌతు లచ్చన్న :—ఎవరి రిక్వెస్టు మీద టేకప్ చేసారు ?

శ్రీ సి. దాసు :—ఆ వివరం కూడా ఇప్పుడు లేదు.

శ్రీ గౌతు లచ్చన్న :-ఒక ప్రాజెక్టు గురించి ప్రశ్న వేస్తే ఎటువంటి వివరం లేకపోవడం అంటే ఇన్‌కంప్లీట్ జవాబు అవుతుంది.

శ్రీ సి. దాసు :-నా వద్ద ఇప్పుడుంటే ఇచ్చేవాణ్ణి. తెప్పించి ఇస్తాము.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### Removal of anomaly between Junior Assistants and Graduate Typists

21—

6553-A-Q—Sri C. Janga Reddy :— Will the Chief Minister be pleased to state :

Sri S. Jaipal Reddy :—Sir, On a Point of Order. Our former Speaker gave a ruling that the Bill replacing an Ordinance must be accompanied by a statement explaining the reasons for promulgating the Ordinance. We have been given a statement. You will agree with me if you kindly read the statement explaining the reasons for promulgating the Ordinance and the Statement of Objects and Reasons, It is verbatim repetition of the same. If the statement explaining the reasons for promulgating the Ordinance...

Sri E. Ayyapu Reddy :—Sir, there is no Point of Order. It can be said during the discussion.

Sri S. Jaipal Reddy :—It is for the Chair to decide whether there is point of order or not.

Sri E. Ayyapu Reddy :—I have a right to say that there is no point of order.

Sri S. Jaipal Reddy :—If the Government agrees that a statement should follow the introduction of the Bill and if they claim that such statement has been provided already to the House, they

are also obliged to explain to us as to why there is no difference at all between the Statement of Objects and Reasons and the Statement explaining the reasons for promulgating the Ordinance. Sir, I will read out the Statement of Objects and Reasons. "Section 10 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953, provides that no person shall be disqualified for being chosen as, or for being a member of the Andhra Pradesh Legislative Assembly or Legislative Council on the ground only that he holds any of the offices specified in the Schedule to the Act." The same statement is repeated. The whole thing is repeated verbatim—nothing is added or nothing is detracted. How can this be a Statement ? My Point of Order is the Statement explaining the reasons should be different from the statement of objects and reasons Since it is not different, that particular ruling has been violated. Therefore, the Bill cannot be allowed to be introduced at all. This is, in fact, committing a fraud on the Assembly, because both the statements cannot be totally identical. It is nothing short of a fraud on this House.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—గౌరవ సభ్యులు ఫ్రాడ్ అంటున్నారు. ఏమి ఫ్రాడు వుందో నాకు అర్థం కావడంలేదు. సింపుల్ అమెండుమెంటు, మెంబర్సు ఆఫ్ ది లెజిస్లేచరు, కోఆపరేటివ్ ఎలక్షన్సులో, పంచాయితీ, జిల్లా పరిషత్తు, మునిసిపల్ ఎలక్షన్సులో పార్టిసిపేట్ చేస్తారు. By way of abundant caution, we do not want them to incur disqualification. Therefore, we introduced this amendment. దానిని ఫ్రాడ్ ఆన్ లెజిస్లేచరు అంటే Is that intended to safeguard the rights of the......

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—మీ ఎక్స్‌ప్లనేషను బాగానే వుంది, వారు అడిగేది కూడ సబబుగానే వుంది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఇక్కడ క్లియర్‌గానే వుంది. స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సులోను యిప్పుడు యింటర్‌డ్యూస్ చేసేప్పుడు పెట్టిన దానిలోను ఒకే రకంగా చెప్పారని వారు భాష్యం చెప్పడం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. The underlying principle is the same. What is the reason for introducing the Ordinance, that is the object. ఆబ్జెక్ట్సులో యింప్లిసిట్‌గా వుంటుంది. అమెండుమెంటు నెససిటీగా వుంటుందని పెడుతున్నాం. ప్రస్ఫుటంగా అందరికీ కనబడుతున్నది. ఎలక్షన్సు అవుతాయి, కంటెస్ట్‌చేసి గౌరవ సభ్యులు ఎలక్ట్ అయితే లెజిస్లేచరు మెంబరుషిప్ వుంటుందా లేదా అనే సందేహం వస్తుంది, ఆ సందేహముతో ఎవరైనా కంటెస్ట్ చేయడానికి జంకుతారు, ఒకవేళ ఎలక్ట్ అయితే డిస్‌క్వాలిఫికేషన్ వస్తుందేమోనని అపోహ వస్తుందనే వుద్దేశముతో ప్రవేశపెట్టబడింది యీ బిల్లు, శాసనసభ్యుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బిల్లు. జయపాల్‌రెడ్డిగారికి భాషపైన చాలా అధికారం వుంది, యింగ్లీషు భాషపైన అధికారం వుంది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :—వారికి లా మీద అధికారం వుంది. స్పీకరుగారు, అత్యవసరంగా ఆర్డినెన్సు యివ్వవలసి వస్తే ప్రత్యేకరంగా కారణాలు చెప్పాలంటే, స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సును రిపీటు చేయడం అంటే యిదిఫ్రాడ్. This is a fraud on the procedure of the House. అసలు మంత్రిగారు చెప్పలేదు. This only shows how the Government is treating the rulings of the Speaker. In a casual and cavalier fashion these rulings are being trifled with.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— అధ్యక్షా ! మంత్రిగారు రెండు కారణాలు వేర్వేరుగా చెప్పడం ఎట్లాగో నాకు అర్థం కావడం లేదు అంటున్నారు. ఆర్డినెన్సు ఎందుకు యిస్యూ చేయవలసి వచ్చిందో బిల్లుతో ప్రవేశ పెట్టాలనేది రూలింగు. ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి గల కారణాలు ఆర్డినెన్సును పెట్టడానికి గల కారణాలు ఒకటే ఉంటాయని మంత్రిగారు సెలవిస్తున్నారు. ఆర్డినెన్సు తీసుకొని రాకపోతే వచ్చే ప్రమాదం యిదని చెప్పాలి. ఇంత ప్రమాదముండడంవలన శాసనసభను పిలిచి సవరణ చేసే అవకాశం లేకపోయిందని అయినా చెప్పాలి. ఈనాడు ఆర్డినెన్సు ద్వారా సవరింపబడిన చట్టం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన చట్టమే. అందులో శాసనసభ్యులనేవారు ఈ ఉద్యోగాలు చేస్తే అనర్హత వస్తుందనే భాగాన్ని ప్రవేశపెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే. ఆ చట్టం ద్వారా ఎన్నికలు జరిపినప్పుడు మా పార్టీ వారిని ఎన్నుకునే అవకాశం వస్తుందనే ముందుచూపు లేక తొందరపడి ఎన్నికలు పెట్టి తరువాత సవరణ చేశామని అంటారా ? ఈ చట్టంలో ఉన్నటువంటి నిబంధన ప్రభుత్వానికి తెలుపుతూ, మావాళ్లు వచ్చారు, మా వాళ్లకు దెబ్బ తగులుతుందని భయపడి చేశామనే చెప్పవచ్చు కదా. ఆర్డినెన్సు పెట్టే కారణం, బిల్లు ప్రవేశపెట్టే కారణం ఒకటిగా ఉండకపోతే ఎలాగుంటుందనే వాదన సవ్యమా ? ఆర్డినెన్సు ప్రవేశపెట్టిన కారణం, బిల్లు రూపంగా ప్రవేశ పెట్టిన కారణాలు ఒకటిగా ఉండాలనే వాదన సవ్యమైనది కాదని నా అభిప్రాయం. ఆ ఆర్డినెన్సు అప్పటికప్పుడు చేయకపోతే ఎన్నుకోబడిన వ్యక్తులు దెబ్బ తింటారని అంటున్నారు. శాసన సభ్యులను ఎన్నుకోవడానికి వీలులేదని చట్టాన్ని మీరు రూపొందించారు. ఆ చట్టం ప్రకారం ఎన్నికలు జరిపినప్పుడు ఆ ముందు ఆలోచన లేకపోవడంవల్ల జరిగిందని చెప్ప వచ్చు కదా. ఈ రెండూ ఒక్కటేనని చెప్పడం మంచిది కాదు. ఈ విషయం మేము గ్రహించలేకపోయాము, ఇప్పుడు మా ముఠా సభ్యులను రక్షించుకొనడానికి చేశాము అని చెబితే ఒక్క మాటతో సరిపోతుంది కదా.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— ఇది శ్రీ అయ్యపురెడ్డి గారికి తెలియక కాదు అనుకోండి. డిపార్టుమెంటువారు వ్రాసారు. అది ఆయన చూసుకోలేదు, ఇప్పుడు చూశారు. రెండూ ఒక్కటిగా ఉన్నాయి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— రెండూ ఒకటిగా లేవు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— టోటల్‌గా ఒకే విధంగా ఉన్నాయి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— మీరు చెప్పేది జైపాల్‌రెడ్డిగారు చెబితే ఒకలాగ జవాబు చెప్పాలి, మీరు చెబితే ఒక లాగా చెప్పాలని ఉంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— మీరు అందరికీ ఒకే రకంగా సమాధానం చెబుతారనుకోండి. గతసారి శాసనసభలో సమావేశమైనప్పుడు ఈ రకమైన ఎన్నికలు జరుపబోతున్నామనే ఉద్దేశం మీకు ఉంది. గత 11 సంవత్సరాలుగా మా కాంగ్రెస్ నాయకులు మరిచిపోయిన ఎన్నికలను చిత్త శుద్ధితో మా అంజయ్యగారు తిరుగ తోడుతున్నారు, మేము ఎలక్షన్స్ పెడు తున్నాము అని మీరు పదే పదే సభలో చెప్పారు. మేము ఎలక్షన్స్ పెడు తున్నామని చెప్పి కొన్ని అమెండుమెంట్సు కూడా పెట్టారు. ఈ ఎన్నికలలో మనం గెలవమేమోనని అనుమానంతో మీరు అప్పుడు ఈ విధంగా చేయలేదు. ఎన్నికలలో మీ వాళ్ళు గెలిచారు కనుక ఆ శాసన సభ్యులను మీరు పోగొట్టుకోకుండాఉండాలనే ఉద్దేశంతో ఇది తీసుకొని వచ్చారు. గత 6 మాసాలుగా సెషను జరుగలేదు కనుక చేసామని అంటున్నారు. ఆ విధంగా శాసనసభ జరగకుండా ఉండడానికి కారణమేమిటి ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఎస్. ఎస్. ఎన్. రెడ్డిగారి లాంటి వారికి డిస్ క్వాలిఫికేషను కాకూడదని తీసుకొని వచ్చాము.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— ఎస్. ఎస్. ఎన్. రెడ్డిని ఛైర్మన్ కానీయకుండా మీరు నానా తంటాలు పడ్డారు, నానా తప్పుడు పనులు చేశారు. అది వేరే విషయం అనుకోండి. What is the urgency? Did you see any extraordinary reason for issuing such an Ordinance? ఆ రోజున శాసనసభ ఎందుకు సమావేశం కాలేదు. శ్రీ అయ్యపురెడ్డిగారు ఇది చాలా చిన్న విషయంలాగ చెబుతున్నారు. 33 ఆర్డినెన్సులు ఎందుకు పెట్టారంటే రొటీన్‌వేలో పెట్టినట్లుగా చెబుతున్నారు. ఈ శాసనసభ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడింది, దానికి బాధ్యత ఉంది అనే విషయాలు గురించి ఈ ప్రభుత్వం పూర్తిగా మరచిపోయినట్లు ఉంది. ఈ హౌసును ఏ విధంగా ఇన్‌సల్టు చేస్తున్నారో ఒకసారి చూడండి. ఈ రెండు ఒక్కటిగా ఉన్నాయి. వారు పెట్టినటువంటి ఆబ్జెక్ట్సు, వారు ఇచ్చినటువంటి రీజన్సు ఒకే రకంగా ఉన్నాయి. ఇప్పుడైనా ఆ రీజన్సు ఎక్స్‌ప్లెయిన్ చేయమనండి లేకపోతే దీనిని ఆపమనండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా ! పాయింటు ఆఫ్ ఆర్డరుమ పరిశీలించడం అవసరం. స్టేట్‌మెంటు ఆఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సుకు సంబంధించింది ఒక విషయం. చట్ట సవరణకు సంబంధించిన

ఆబ్జక్ట్సు అండ్ రీజన్సు చెప్పాలి. స్టేట్ మెంటు ఎక్స్ప్లెయినింగు ప్రొమల్గేషన్ ఆఫ్ ఆర్డినెన్సు ఉద్దేశం వేరే. ఈ స్టేట్ మెంటుయొక్క ఉద్దేశం వేరే. ఎందుకు ఆర్డినెన్సు చేయవలసి వచ్చింది, చట్టం శాసనసభలో పెట్టకుండా ఆర్డినెన్సు ద్వారా తొందరపడి చేయవలసి వచ్చిందనే దానికి కారణాలు చెప్పాలి కదా. మొదటిది చట్టంలో ఎందుకు సవరణ చేయవలసి వచ్చింది ? దానికి ఆర్థిక కారణాలు ఉంటాయి, అడ్మినిస్ట్రేటివ్ కారణాలు ఉంటాయి. Statement of Objects and Reasons లో ఆ సబ్జక్టు వేరు. Statement explaining the reasons for promulgating the Ordinance ఏమి కొంపలు మునిగాయి, ఆర్డినెన్సు ఎందుకు చేయవలసి వచ్చింది ? ఈ రెండూ వేరు వేరు అంశాలు. వీటికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఈ రెండింటిని వ్రాసేటప్పుడు వారి డిపార్టుమెంటు ఐడెంటికల్ స్టేట్ మెంట్సుగా పెట్టేది కాదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఐడెంటికల్ స్టేట్ మెంటు అని కాదు. మొట్టమొదట ఆర్డినెన్సు ఇస్యూ చేసినప్పుడు వాళ్లు what are the special reasons. Why it was introduced ఆబ్జక్ట్సు అండ్ రీజన్సు క్రింద ఒమిట్ చేసి ఉంటే మీరు అడిగేవారు కాదు. సెకండు పేరా రిపీట్ చేయడంవల్ల ఐడెంటికల్ అంటున్నారు. ఫస్టు పేరా అదే స్టేట్ మెంటు ఆఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సు వేసి ఉంటే మీరు తప్పు పట్టేవారు కాదు. సెకండు పేరా ఇంట్రడ్యూస్ చేయడంవల్ల అడుగుతున్నారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అది కాదు. మీరు సెకండు పేరా పెట్టండి. దానిలోని వేరు వేరు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చెబితే ఇందులో కొన్ని ఒమిట్ చేయవచ్చు అందులో కొన్ని ఒమిట్ చేయవచ్చు. మైండ్ ఎప్లయి చేయాలని మేము చెబుతున్నాము.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఈ బిల్లు ఇంట్రడ్యూస్ చేసినప్పుడు స్టేట్ మెంటు ఆఫ్ ఆబ్జక్ట్సులో సెపరేట్ గా ఇంకొక ఎక్స్ప్లనేషను ఇవ్వవలసిన అవసరం లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఇది రీజన్సు మాత్రమే. ఈ విధంగా చెప్పడం మంచిది కాదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— మెరిట్స్ ఆఫ్ బిల్లుపైన మాట్లాడండి. ఇందులో టెక్నికాలిటీ ఏమీ లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— టెక్నికాలిటీ ఇందులో ఇమిడి ఉంది. దీనికి రీజన్సు చెప్పవలసిన అవసరం ఉంది. ఇందులో ఆబ్జక్ట్సు చెప్పాలి. ఆ పొరపాటు జరగకూడదు. ఆ ఉద్దేశం వేరు, ఈ ఉద్దేశం వేరు.

అందుకే ఇది పాయింటు ఆఫ్ ఆర్డరుగా లేవదీశాము. ఇందులో పాయింటు ఉందని తమరు గ్రహించి ఉంటారు, మంత్రిగారుకూడా గ్రహించి ఉంటారు.

Sri E. Ayyapu Reddy :— We have been over-cautious. That is why you are finding fault.

Sri S. Jaipal Reddy :—The Minister is deliberately refusing to understand our Point of Order. Now he has certainly understood the logic and rationale of the distinction between the statement of objects and reasons and the statement explaining the reasons for promulgating the Ordinance. In the first one the objects of the Bill have to be adumbrated and in the other the reasons of urgency warranting the promulgation of the Ordinance behind the back of the Legislature have to be explained. You may kindly read the text: "It has been decided to include the offices of the Chairman of certain Co-operative Societies......"Why such a decision had to be taken and why such a decision had to be given effect to in the form of an Ordinance must be explained, but that is not explained. There is a point and if my Point of Order is valid, the Minister cannot be allowed to introduce the Bill at all.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ప్రతిపక్ష సభ్యులు క్షమిస్తాను అంటే ఒక 10-30 a.m.
చిన్న విషయం చెబుతాను. న్యూటన్ ఇంటిలో రెండు పిల్లులు ఉండేవట. ఒకటి చిన్నది ఒకటి పెద్దది. వాటికి ఒక పెద్దబొర్రె, ఒక చిన్న బొర్రె ఉందట. ఒకటి చిన్నది, ఒకటి పెద్దది రెండెందుకు అని అడిగితే పెద్ద బొర్రె పెద్ద పిల్లి పోవడానికి, చిన్నది చిన్న పిల్లి పోవడానికి అన్నాడట. చిన్నది వేరే ఎందుకు ఒక పెద్ద బొర్రె ఉండే రెండూ దానిలోనుంచే పోతాయి గదా అని అంటే అట్లాకాదు రెండు ఉండాలి అన్నాడు, అట్లా ఉంది ఇది.

Sri S. Jaipal Reddy:—The Speaker of the House felt that these two statements must be given separately. It was the Speaker who set the two holes and not Newton nor Sri Ayyapu Reddy.

Sri E. Ayyapu Reddy :—If that is how you understand the Speaker's ruling, I have no objection.

Sri M. Venkaiah Naidu :—A ruling is a ruling whether Sri Ayyapu Reddy is in the Opposition or the ruling party.

Mr. Deputy Speaker :—You are harping on the verbal jugglery.

Sri S. Jaipal Reddy :— This Government was not capable of that and therefore produced identical statements.

శ్రీ జి. లచ్చన్న :—ఆ ఆబ్జెక్ట్సు, రీజన్సు రెండు ఒకటిగానే ఉండాలని స్పీకరుగారి ఉద్దేశం. ఆ ఉద్దేశంతోనే రూలింగు ఇచ్చి ఉంటారని ఇప్పుడు డిప్యూటీ స్పీకరుగారు సమర్థించగలరా ? ఆ రెండూ ఒకటిగానే ఉండవచ్చును అనుకుంటే స్పీకరుగారు ఆ రూలింగు ఇవ్వవలసిన అవసరమే ఉండేది కాదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఆబ్జెక్ట్సులోనే మేము ఎందుకు ప్రొమల్గేషను తెచ్చామో మేము వ్రాశాము. ఆ సెకండు పేరా తీసివేయమంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ జి. లచ్చన్న :—రెండు ఉద్దేశాలు ఒకటిగా ఉండడమే సరి అయినది అని నేను అభిప్రాయపడుతున్నాను అంటున్నారు. అదే స్పీకరు గారి ఉద్దేశము అంటున్నారు. అదే స్పీకరుగారి ఉద్దేశం అయితే అప్పుడు కూడా కారణాలు చెప్పాలి అని రూలింగు ఇవ్వవలసిన అవసరం ఏమి ఉంది ? ఇవి రెండు ఒకటిగా ఉంటాయి అనేది మాత్రం సరి అయినది కాదు. ఇది సీరియస్‌గా తీసుకుని సరి అయిన రూలింగు ఇవ్వమని మనవి చేస్తున్నాను.

Sri S. Jaipal Reddy :—The point is the Minister cannot violate the Ruling of the Speaker. Unless he places on the Table the statement explaining the reasons......

Sri E. Ayyapu Reddy :—You are presuming and assuming that I have violated the rule.

Sri S. Jaipal Reddy :—It is our view and our stand and position.

Mr. Deputy Speaker :—The statement of objects for bringing the ordinance, is written there. మీరు ఆర్డినెన్సును తీసుకుని వచ్చే టొందరకు ప్రత్యేక కారణాలు ఏమిటి అనే విషయం దీనిలో పొందుపరచ బడి ఉంటే బాగుంటుంది అని చెప్పడం సవ్యముగానే ఉంది గాని the Minister has given the reasons as to why he has promulgated the ordinance orally at least.

Sri S. Jaipal Reddy :—The statement has to be circulated according to the ruling. The Minister, anyhow can explain as to why the ordinance had to be promulgated.

Mr. Deputy Speaker :—I believe the statement explaining the reasons for the promulgation of ordinance Nos. 14 to 27 was issued and it is there. The contents are the same.

Sri S. Jaipal Reddy :—No, contents cannot be the same because the reasons prompting the promulgation are different and therefore, the contents cannot be identical.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇప్పుడు గౌరవసభ్యులు లేవదీసినది ఫండ మెంటల్ పాయింటు. సరే అయ్యపురెడ్డిగారు అనుభవజ్ఞులు వారు గవర్న మెంటుని సమర్థిస్తూ వారు చెప్పారు. దీని మీద ఇది వరకు స్పీకరు ఇచ్చిన రూలింగు కూడా ఉంది. రెండు డిఫరెంటు. మీరు కొద్దిగా టైము తీసుకుని మీరు రూలింగు ఇవ్వండి.

Mr. Deputy Speaker :—We will do one thing. We will go with the business.

Sri E. Ayyapu Reddy :—There is absolutely no point of order. As a matter of fact, they cannot stall that on that account. They can never do that. As a matter of fact, we have given the specific reason as to why we have promulgated the Ordinance. The reasons are quite clear and there is no ruling by the Speaker that there must be two different and separate things. This theory is evolved by Sri Jaipal Reddy and there is no substance in that theory.

Mr. Deputy Speaker :—I want to bring to your attention to rule 97 which states: "As soon as may be after leave to introduce a Bill has been granted the Bill with the Statement of Objects and Reasons shall be published in the Gazette.

Provided that the Speaker may order the publication of any Bill with the Statement of Objects and Reasons in the Gazette although no motion has been made for leave to introduce the Bill and in such a case it shall not be necessary to move for leave to introduce the Bill and, if the Bill is afterwards introduced, it shall not be necessary to publish it again."

Sri M. Venkaiah Naidu :—It has nothing to do with this now. We are not questioning the procedure.

Sri E. Ayyapu Reddy :—I fail to understand this. There is not even a technical point or substance. It is mere sheer waste of time of this august House. We have given the reasons and we have clearly stated what is the object of this Ordinance.

Sri M. Venkaiah Naidu :—What are the reasons ?

Sri E. Ayyapu Reddy :—It is not for me to satisfy you and you will never be satisfied. We have given the reasons and that is enough.

(Interruptions)

Sir, let us not disgress. We have complied with the ruling of the Speaker. Simply bacause we have also stated in the Ordinance that it does not mean......

శ్రీ జి. లచ్చన్న :—మంత్రిగారు కొంచెము ఆవేశముతో వేస్టు ఆఫ్ టైము అంటున్నారు. ఎసెంబ్లీకి రావడమే వేస్టు ఆఫ్ టైము అనా ? ప్రతిపక్షాలు లేవదీసిన పాయింట్ ఒప్పుకున్నది ఇది వరలో ఎప్పుడూ లేదను కోండి. కాని వేస్టు ఆఫ్ టైము అని అనడం కొంచెం అసమంజపమేమో అని కొంచెం అనవసరపు ప్రస్తావన అని నా ఉద్దేశం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఒకటి యేమిటంటే స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్, చెప్పడం అది వెర్బాటంగా ఉందనే ఆ టెక్నికల్...........

శ్రీ జి. లచ్చన్న :— ఇప్పుడు నా మనవి ఏమిటంటే స్పీకరుగారు ఆ రూలింగ్ యెందుకు ఇచ్చారు? ఇప్పుడు మీరు చదివిన రూలు గురించి యెవరూ క్వశ్చన్ చేయడం లేదు. స్పీకరుగారు యిచ్చిన రూలింగ్‌ను మనము గౌరవించాలా? లేదా అనేది యిందులో పాయింట్ ఆఫ్ ఆర్డరు. స్పీకరుగారి రూలింగ్ మరొక కారణాలు మరొక రకంగా ఉంటాయనే ఉద్దేశ్యం మీద ఉంటాయనే కదా రూలింగ్ యిచ్చారు.

Sri S. Jaipal Reddy :—I shall try to make a new point, Sir. You got the Statement of objects and reasons of the Bill just now before you. You will see that the format of a Bill will be the same as has been observed in this statement.

Sri E. Ayyapu Reddy — May I raise a point of order, Sir. This house has already given permission for introduction so far as this Bill is concerned and it has been introduced. The only issue is whether it must be taken into consideration. They cannot raise a point of order now and try to make the introduction of a Bill itself innocuous. ఈ బిల్లు లీవ్ యింట్రడ్యూస్ చేసిన తర్వాత డిస్కషన్‌లో ప్రివెంట్ చేసేదానికి వీలు లేదు.

Sri S. Jaipal Reddy:—Yesterday you said that the statement explaining the reasons for promulgation of ordinance must be given to the House at the time of introduction of the Bill for consideration. That was the ruling given by the Deputy Speaker yesterday. Therefore, we are raising the point of order now. Secondly, you may kindly note that in the second para of the statement explaining the reasons would contain "As the State Legislature was not then in session." The same statement used to be made. The Statement explaining the reasons for promulgation of an ordinance has to be necessarily different, because the Speaker at that time felt that this format was not adequate.

Sri E. Ayyapu Reddy:-On what basis of the rule in the Assembly you can say that it must be necessarily different?

శ్రీ ఎం. ఓంకార్ :—ఈ వాద వివాదాలకు మీరుఖచ్చితంగా యేదో ఒక రూలింగ్ యిచ్చి తర్వాత ఐటెమ్‌కు వదండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ఇప్పుడు దీని మొదటి పాయింట్ ఏమిటంటే రాజ్యాంగానికి, నిబంధనకు అందులో స్పీకరుగారి రూలింగ్‌కు సంబంధించిన అభ్యంతరాన్ని.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-ఈ మోస్తరుగా స్పీకరుగారు యింతకు ముందు లోగడ చేసిన వ్యాఖ్యానం అది కాదని నాకు తెలియదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—మేము యెప్పుడయినా టెక్నికల్ పైన పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేయడానికి ఉంది. రెండవ పాయింట్ యేమిటంటే యిది స్పీకర్ రూలింగ్‌కు సంబంధించిన వ్యవహారం....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— దీని మీదనే చెప్పినాను కదా. The justification for bringing the order is in order. రూలింగ్ యిచ్చినాను కదా.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :-ఇచ్చినారు సరే. "As the State Legislature was not in Session, therefore we have to issue an Ordinance," అనేది సహజంగా వచ్చే ఆలపించే గీతం; అని ఆర్డినెన్సులో సహజంగా ఉంటుంది. ఉండక తప్పదు. స్పీకరుగారు ఆ ఉద్దేశ్యంతో రూలింగ్ యిచ్చారంటే ఆ పద్ధతిలో కాకుండా యెందుకు శాసనసభను పెట్టలేకనేది సెపరేట్ స్టేట్‌మెంట్ యిమ్మన్నారు. ఒకవేళ వారికి సెపరేట్‌గా ఆన్సరు లేకపోతే అదే కాగితం మీద మంత్రిగారు అంగీకరించినట్లు కొద్దిగా టెక్నికల్‌గా జాగ్రత్తగా వ్రాసి ఉండేటట్లయితే బాగా ఉండేదన్నారు. అట్లా వ్రాసిన మాట అభ్యంతరం ఉండేదికాదు. స్పీకరుగారి రూలింగ్ వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని పూర్తిగా విస్మరించి, దానిమీద మైండ్ అప్లయి చేయకుండా ఐడింటికల్ స్టేట్‌మెంట్ యివ్వడంతో మనము యే సదుద్దేశ్యంతో స్పీకరుగారి రూలింగ్‌ను అమలుజరపాలని అనుకుంటున్నామో, తమరు పట్టుదలతో ఉన్నారో దీనిని అధికార యంత్రాంగం....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—స్పీకరుగారు యిచ్చినరూలింగ్‌కు దీనికి కొద్దిగా తేడా ఉంది. జైపాల్‌రెడ్డిగారు కూడా చెప్పారు but there is some difference in the ruling and it is not pertaining to the same point of order.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—దానిని గౌరవించి అర్థం చేసుకొని ఆ దృష్టితో పెట్టారా ఆ స్టేట్‌మెంట్ అంటే ఆ కాగితాలు వేర్వేరుగా ఉన్నాయి. అందులో స్టేట్‌మెంట్ పూర్తిగా ఐడింటికల్‌గా ఉంది. ఏదో నమస్కార బాణం పారవేసినట్లుగా స్పీకరు రూలింగ్‌కు అనుకూలంగా చేయడం తప్ప దీనిలో కొద్దిగా వేరు భాషలో వ్రాసి నాలుగు ముచ్చట్లు పెట్టి యీ కారణం వల్ల శాసనసభను పిలువలేదని....

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—మీరు వేరే భాషలో, వేరే పదములతో వ్రాయుమంటే కూడా యిక మీదట వ్రాస్తాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—వ్రాయండి. కళ్లుమూసుకొని సంతకాలు పెట్టడమేకాని, గుడ్డిగా అధికారులు వ్రాసిపెట్టడం కాదు—ఒక్కొక్కసారి భాష వేరయితే భావం కూడా వేరు అవుతుంది. అట్లాకాకుండా నిర్లక్ష్యంగా

ఐడింటికల్‌గా స్టేట్‌మెంట్ వ్రాయడంలో స్పీకర్‌గారి రూలింగ్ నిర్లక్ష్యం చేసినట్లు....

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—నిర్లక్ష్యం భావం కాదు. స్పీకరు రూలింగ్‌ను గౌరవించాలనే ఓవర్‌కాషస్‌గా ఆ స్టేట్‌మెంట్‌ఆఫ్ అబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో కూడా వ్రాసుకున్నారు కనుకనే యీ తగాదా ఉంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— లేదు. స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జక్ట్స్ అండ్ రీజన్స్ in the second para, it is stated that "As the State Legislature was not in Session .." అది సరిపోదు.

Sri E. Ayyapu Reddy :— We wanted to give...

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అందువల్లనే స్పీకరుగారు ఎడిషినల్ కాషన్ యిస్తున్నారు. ఆ సహజమైన గీత కూడా ప్రత్యేకంగా చెప్పాలి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— క్లుప్తంగా కూడా ఉంటాయి. ఎందుచేతనంటే అవి క్లుప్తంగా లేకపోతే దానిపైన వ్యాఖ్యానాలు చాలా ఉంటాయి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—శాసనసభా కార్యక్రమాలు క్లుప్తీకరించి సులభంగా తీసిపారివేయడం కాకుండా ఆర్డినెన్స్‌లో....

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— శాసనసభా కార్యక్రమాలు కాదు. స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జక్ట్స్ అండ్ రీజన్స్ ఎప్పుడూ కూడా క్లుప్తంగా వుంటుంది. ఎందుచేతనంటే....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు అది మార్చి పెట్టివుంటే ఇంకా కొంచెం అభ్యంతరం వుండేదికాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఉద్దేశ్యం అది. సెకండ్ పర్పస్ వేరు. అందువల్లనే మంత్రిగారు చెప్పినట్లు రెండు హోల్స్ వున్నాయి. రెండింటినీ మీరు సాటిస్‌ఫై చేయాలి.

Mr. Deputy Speaker :— To my mind, the Leader of the House has given the reasons and he is quite justified in bringing the Ordinance before the House. Perhaps, the same reasons have been incorporated in the statement of objects and reasons.

Sri Ch. Rajeswara Rao :— Separate statement is necessary. That is the ruling of the Speaker and it must be separate. Now since he has agreed with our contention, we do not press.

Sri E. Ayyapu Reddy :— Yes, Sir. Here after, we will ask our department to prepare different set of reasons one for the statement of objects and reasons and another as to why it is promulgated.

Mr. Deputy Speaker :— I will read out the ruling of the former speaker, "Whenever a bill seeking to replace an ordinance with or without modification is introduced in the House, they shall be placed before the House along with the bill a Statement explaining the circumstances which necessitated immediate legislation by an Ordinance."

Sri Ch. RajeswaraRao :— There lies the point. There lies the genius of the speaker which otherwise reveals the monotony of the Government.

Mr. Deputy Speaker :— As the State Legislature was not there in Session, it was decided to give effect to the above decision immediately: రీజన్స్‌లో అది పొందు పరచారుకదా.

Sri M. Venkaiah Naidu :—The reasons are no doubt explained. అసెంబ్లీ పిలవాలనేది ఒకటి. అంతకన్నా రీజన్ యేమి వుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రా జే శ్వ ర రా వు గా రి స్టేట్‌మెంట్ they have incorporated the reasons for promulgation of Ordinances 11-27. In the second para it is stated that "As the State Legislature was not then in Session and it was decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance so and so...were promulgated by the Governor on the 23rd June, 1981 and the 1st September, 1981 respectively".

Sri S. Jaipal Reddy :—The same statement of reasons were given to the House even before the ruling was given.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— సెకండ్‌పేరా ఇంకొకటిపెట్టి ఉండి వుంటే it would have been in order.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— స్పీకరుగారు మీరు చదివిన రూలింగ్ యివ్వకముందు కూడా యీ గవర్నమెంట్ యే స్టేట్‌మెంట్ తయారు చేసినా కూడా ఇదే పదజాలంతో స్టేట్‌మెంట్ యిస్తారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— నో.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—౩౩వ ఆర్డినెన్స్ చూడండి. ఆ ౩౩ ఆర్డినెన్స్‌లలో యిదే భాషఆర్భాటం వుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— నేను లేవప్పుడు....

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఇప్పుడు మీరు వేరే యిచ్చారు అంటున్నారు. ఆ ౩౩ ఒకే ఆయన టైపుచేశారు, ఒకే ఆయన ప్రింట్ చేసి పంపించారు. అదే వర్డింగ్‌తో.

Mr. Deputy Speaker :— Since the Leader of the House has explained all the things and in view of the fact that Sri Rajeswara Rao has agreed, I rule out the point of order raised by Sri S. Jaipal Reddy. Now, we shall go to the business.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— నేను అఫిషియల్ అమెండ్‌మెంట్స్‌ని కూడా మూవ్ చేస్తున్నాను. 1975-76లో కార్పొరేషన్స్ మేయర్స్‌ని, మునిసిపాలిటీస్ ఛైర్మెన్ని ఇంక్లూడ్ చేసుకొన్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ విషయంలో మా అమెండ్‌మెంట్స్ ఒప్పుకుంటే ఏమవుతుంది ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— మీ అమెండ్‌మెంట్స్‌ని ఒప్పుకోవడానికి ఆక్షేపణ లేదు. కాని ఒప్పుకోకపోవడానికి కారణమేమిటంటే మేము చేసిన వర్డింగ్ బాగుగావుంది. క్లియర్‌గావుంది. "మేయర్ ఆఫ్ ది కార్పొరేషన్ ఎండ్ ది ఛైర్మన్ ఆఫ్ ఎనీ మునిసిపాలిటీ" అని మీరిచ్చారు. అట్లా కాకుండా మేము అఫిషియల్ అమెండ్‌మెంట్ ఇచ్చాము. మా వర్డింగ్ క్లియర్‌గా వుంది.

శ్రీ పి. జనార్థనరెడ్డి :— గ్రామ పంచాయతీ కూడా పెట్టండి. (జవాబు లేదు.)

శ్రీ ఎం. ఓంకార్ :— బిల్లునుకూడా వారు ఇంట్రడ్యూస్ చేస్తే బాగుంటుంది. రెండింటిని కలిపి మాట్లాడేదానికి వీలుంటుంది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— అఫీషియల్ అమెండ్‌మెంట్ కూడా మూవ్ చేశాము. ఇంట్రడ్యూస్ చేశాము, కన్సిడరేషన్‌కు తీసుకొన్నామని కూడా అన్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అమెండ్ మెంట్స్ మూవ్‌డు.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా ! ఇపుడు ఆర్డినెన్స్‌ను జారీ చేయుడం కోసము ఏ ప్రత్యేక పరిస్థితులున్నాయో అవి వివరించారా లేదా అనే సమస్య మీద ఇప్పటివరకు తర్జనభర్జనలు జరిగాయి. మేము రెయిజ్ చేసిన పాయింటాఫ్ ఆర్డరుని ఇప్పుడయినా అఫ్‌హోల్డ్‌చేశారు. సంతోషం. మేము ఎప్పుడూ చెప్పిన విషయాలే చెప్పక తప్పలేదు. కారణమేమిటంటే మేము ఎన్నో విషయాలు చెప్పినా, స్పీకర్ ఇది వరకు ఇచ్చిన రూలింగ్స్ ఎన్నియో వారి దృష్టికి తెచ్చినా పదే పదే వాటిని అతిక్రమిస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. కాబట్టి చెప్పడం తప్పలేదు. ఒకవైపు ప్రజాస్వామ్యమంటున్నారు. లెజిస్లేచర్, జుడిషియరీ, ఎగ్జిక్యూటివ్ ఈ మూడు ప్రధాన ప్రతిపత్తిగలిగినటువంటివి. ఈ మూడు ఒకదాని ప్రాంగణాన్ని మరొకటి అతిక్రమించి వుండాలి. అట్లా వున్నపుడే ఈ మూడింటి మధ్య సమన్వయం కాకుండా

వుండాలి. ఇది జరిగినపుడే ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షింపబడుతుంది. కాని దురదృష్టము ఏమిటంటే ఎగ్జిక్యూటివ్, ప్రభుత్వము జుడీషియల్ అధిగమించి తన చేతిలో కీలుబొమ్మవలె వుంచుకొన్నది. ఒక ప్రజాస్వామ్యము ఎక్కడుంది? అందుచే దేశవ్యాప్తంగా దీనిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. లెజిస్లేచరులో వున్న అధికారాలను అతిక్రమించి దాన్ని మీ జేబులో పెట్టుకొన్నారు. ఈ విధంగా విడుదల చేస్తున్న ఆర్డినెన్స్ యొక్క సారాంశమేమి పార్లమెంట్ మాకు వుంది. ఆమోదముద్ర వస్తుందని ఒక ధైర్యం మీకుంది. అంతా "ఇఫ్సోఫాక్టో" మాకు ఇబ్బంది లేదని, మెజారిటీ వుందనే దృష్టితో వెళ్లుతున్నారు. గౌరవనీయమంత్రిగారు మొన్న ఈ సందర్భములో చర్చ జరుగుచున్నపుడు ఆర్టికల్ 213 క్రింద మాకు అధికారముందని అన్నారు. దీనిని ఎవరూ కాదని అనరు. ఆర్టికల్ 213 క్రింద గవర్నరుకు, 123 క్రింద ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకూ వుంది. అధికారముందా లేదా అనే సమస్య ఇక్కడ కానేకాదు. ఆ విషయం చూచినట్లయితే ఒక రూలింగ్ చదువుతాను.

"So far as the legality is concerned, there is no doubt that the President or Governor has got the right to issue Ordinances. Nobody questions that...... In my own opinion, I should stick to the old ruling, at the same time, reiterating that this may be very sparingly used, but before issuing the ordinance, the Government should prepare the mind of the people, the mind of the legislature and also the press that there are very strong reasons, and it should be an exception rather than the rule. So we must see to the expediency urgency and propriety and reasonableness of time before which they are issued..."

ఇది అనేక సందర్భాలలో అనేక స్పీకర్లు చెప్పారు. అంతేకాదు. నిన్న మొన్న కూడా కొన్ని విషయాలు చదివి చెప్పాను. మౌలంకార్ యొక్క రూలింగ్ వుంది. వారు చెప్పిన దానిలో నుంచే ఇంకొకటి—

"The procedure of the promulgation of Ordinances is inherently undemocratic. Whether an Ordinance is justifiable or not, the issue of a large number of Ordinances has psychologically a bad effect. The people carry an impression that Government is carried on by Ordinances"

నేను నిన్న "ఆర్డినెన్స్‌ల రాజ్యం" అని అంటే వారు ఎగతాళి చేశారు. మౌలంకారుగారే అన్నారు—

The House carries a sense of being ignored, and, the Central Secretariat perhaps get into the habit of slackness, which necessitates Ordinances and an impression is created that it is desired to commit the House to a particular legislation as the House has no alternative but to put its seal on matters that have been legislated upon by Ordinances. Such a state of things is not conducive to the development of the best parliamentary traditions." ఇది వారు చెప్పారు.

ఇప్పుడు పదేపదే చెప్పారు. ఒకసారి కాదు. ప్రతి సంవత్సరం 1947 నుండి మొదలుకొని ఈ రోజు వరకు సెంటరులోనూ, స్టేట్‌లోనూ స్పీకరు, స్పీకరు రాజ్యసభ, లేక కౌన్సిల్ చైర్మన్, ఉపాధ్యక్షులు చెబుతూ వస్తున్నారు. ఇక్కడ చూడవలసింది ప్రభుత్వము శాటిస్‌ఫయి అయితే సరి. ఇమిడియట్ యాక్షన్ అవసరమనుకుంటే చాలు. ఈ రెండిటిని ఆధారంగా మేము ఆర్డినెన్సును ఇస్యూచేయవచ్చునని ఆర్టికల్ 213సి గురించిచెబుతూ గౌరవనీయ మంత్రిగారు సెలవిచ్చారు. ఒక "శాటిస్‌ఫాక్షన్" లేకపోతే "ఇమిడియేట్‌యాక్షన్" యొక్క అవసరాన్ని ఎవరు నిర్ణయిస్తారు ? వున్న మెజారిటీ ప్రకారం ఏది ఏమి చెప్పినా ఒప్పుకుంటామంటే అది వారికి చెల్లుతుంది. శాటిస్‌ఫాక్షన్ అనేది ఒక తీవ్రమయిన విషయం. ఇది ఇదివరకు అనేక సమస్యల మీద హైకోర్టులలోనూ, సుప్రీం కోర్టులలోనూ చర్చించబడ్డాయి. ఏ సెక్రటరీనో లేక మంత్రినో లేక మరెవరో ప్రొపొసల్సును తయారుచేసి తీసుకొని వస్తే దానిమీద గవర్నరో లేదా ప్రెశిడెంట్‌గారో సంతకం పెట్టమంటే, పెడితే అది శాటిస్‌ఫాక్షన్ కాదు. తను కాస్త మైండ్ పెట్టాలని ప్రతిసారి చెబుతున్నాము. దురదృష్టము ఏమిటంటే మైండ్ అప్లయి చేయకుండా వాళ్ళకున్న అధికారము ప్రకారం పెడుతున్నారు. చివరకు శాసనసభను రబ్బరు స్టాంపు వేసే సంస్థ క్రింద తెచ్చారు. బడ్జెటు చర్చ అయిన తరువాత మాకు యిచ్చిన వాగ్దానమేమి ? వెంటనే రెండు నెలలలో సమావేశము చేస్తామని అన్నారు. ఆగస్టులో సమావేశము రావాలి. ఆగస్టులో పెడతామని తాత్సారము చేశారు. తదుపరి సెప్టెంబరు చేశారు. మరల మార్చారు. ఇపుడు నవంబరులో పెడుతున్నారు. అక్టోబరులో కూడా లేదు. ఈ రకంగా శాసనసభను వాయిదా వేయవలసిన అవసరమేమి వచ్చింది ? మొన్న మన శాసనసభ జరుగుచున్నపుడు కూడా కోపరేటివ్‌లకు ఎన్నికలు జరుగుచున్నపుడు మీరిక్కడ సమావేశము పెట్టుకో గలిగినపుడు మిగతా ఎలెక్షన్స సందర్భములో ఎందుకు సమావేశము పెట్టుకో లేకపోయారు. పంచాయితీ ఎన్నికలు అవన్నీ మేలో పూర్తి అయినాయి.

11-00 a.m. మీరు పంచాయతీ ఎన్నికల కోసమని యీ అసెంబ్లీ సమావేశములు పొడిగించవలసివచ్చిందనీ అంటున్నారు. కాని యీ పంచాయతీ ఎన్నికలు మే నెలలోనే పూర్తి అయినాయి. అందుకోసమని జూన్, ఆగస్టు, సెప్టెంబరు నెలలలో జరగవలసిన సమావేశములు పొడిగించవలసిన అవసరం ఏమిటి ? రాష్ట్రంలో ఏమయినా అల్లకల్లోలాలు జరిగాయని యీ అసెంబ్లీ సమావేశాలు పొడిగించారా ? అసంబ్లీ సమావేశాలు పిలవకపోవడానికిగల అత్యవసర పరిస్థితులు మీకు ఏమి వచ్చాయి ? మేము సమావేశమును పిలచినంతమాత్రము చేత వచ్చిన నష్టము ఏమిటి ? అని మీరు అంటారా ? మెజారిటీ శాసనసభలో మీకు వుందని అందరికీ తెలుసును. కాకపోతే ప్రజాస్వామిక సంప్రదాయం ప్రకారంగా, ప్రజల మనోభావాలకు అనుగుణంగా మన రాష్ట్రములోని ప్రజా తంత్ర సంస్థల భద్రతకోసము, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసము మేము చేసే

సూచనలు, ఆలోచనలలో పెట్టడంకోసం యీ అసెంబ్లీ సమావేశాలు జరపాలి. మేము చేసే సూచనలు మీరు స్వీకరించాలి. మేము మీ యొక్క మెజారిటీని ఓడించగలనుని చెప్పడంలేదు. మీరు ఏర్పరిచిన ఈ శాసనసభను విశ్వాసములోనికి తీసుకోకుండా దానిని నిర్లక్ష్యం చేయడం మంచిదికాదు. మొన్న యీ సమస్యపైన చర్చ వచ్చినపుడు నాకు ఒకబాధాకరమైన విషయం వచ్చింది. అదేమంటే మనదేశంలోని అన్ని శాసనసభల స్పీకర్లు, లోక్‌సభ స్పీకరు, డిప్యూటీ స్పీకరు, రాజ్యసభ చైర్మన్, డిప్యూటీ చైర్మన్ రాష్ట్రంలో కౌన్సిల్ చైర్మన్, డిప్యూటీ చైర్మన్ అందరూ వారి పక్షమువారు ఎన్నికై వారు అసంబ్లీలో కొన్ని రూలింగ్స్ యిచ్చారు. వారు జ్ఞానంతో ఆ రూలింగ్స్ యిచ్చారని వాటిని పాటించాలనే ఇంగితజ్ఞానం యిక్కడ పాటించకపోతే ఏమి అనుకోవాలి? వారు చేసినవి కాస్టింగ్ ఆస్పిరేషన్స్. వారు చేసిన సూచనలు ఇచ్చిన రూలింగ్స్‌ను దున్నపోతు వర్షపు చినుకులను ఎట్లాగ నిర్లక్ష్యం చేస్తుందో అట్లాగా ఈ రూలింగ్స్‌ను నిర్లక్ష్యం చేస్తే ఏమి లాభం. రాజ్యాంగంలోని 213 క్రింద మీరు యీ ఆర్డినెన్స్‌లనుచేసి గవర్నరు ముందు పెడుతున్నారు. ఆ రాజ్యాంగం ఆ అవకాశంకల్పించినదానిని మేము కాదనడం లేదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:- బెంగాల్‌లో, కేరళలో ఆర్డినెన్సులు లేకుండానే వారు పరిపాలన చేస్తున్నారా? అందువల్ల the discussion on Ordinances is not relevant. It has already been decided.

శ్రీ ఎం. ఓంకార్:- ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఏ రకమైన పరిస్థితులలో యీ ఆర్డినెన్సులు చేశారు అనేది చూసుకోవాలి. నేను అనేది ఏమిటంటే నా పాయింటును మంత్రిగారు సరిగా అర్థంచేసుకోలేదు. నేను చెపుతున్నపుడు వారు వారి సెక్రటరీతో డిస్కస్ చేస్తున్నారు. నేను కానిస్టిట్యూషన్‌లోని ఆర్టికల్స్ 213, 203లను క్వశ్చన్ చేయుటంలేదు. కాని మీరు ఆ అధికారాన్ని ఎట్లాగు వినియోగించుకుంటున్నారు అనేది నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ టి. అంజయ్య:- దీనిమీద 24 గంటలు చర్చలు జరుపుతున్నారు. ఒకసారి మేము చేసాము. అత్యవసర పరిస్థితులలో ఆర్డినెన్సులు యిస్యూ చేసాము. అట్లా చేసిన దానిని మీరు చేసినారు చేసినారు అని అనడం దేనికి?

శ్రీ ఎం. ఓంకార్:- మీరు చేసేదానికి మేము వద్దు, వద్దు అనిఅంటున్నా మీరు చేస్తున్నారు.

శ్రీ టి. అంజయ్య:- అలావద్దు అనడానికి మీ చేతిలోలేదు. నేను ఊరికే ఆర్డినెన్సులు చేయలేదు. పంచాయతీరాజ్ ఎలక్షన్స్ కోసము చేశాను. జిల్లా పరిషత్తు ఎలక్షన్ను కోసము చేశాను. ఆ ఎలక్షన్సులో మీ పార్టీలోవారు మా

పార్టీలోనికి, మా పార్టీలోనివారు మీ పార్టీలోనికి రావడం వీటన్నింటి యిబ్బందులు ఎదుర్కొనేందుకు యీ ఆర్డినెన్సులు చేశాము. ఇవన్నీ ప్రజల గురించి చేశాము. 12 ఏళ్ళనుంచి యీ జిల్లా పరిషత్తులకు పంచాయతీ సమితులకు ఎలక్షన్సు పెట్టనపుడు వాటిని జరిపించడములోని యిబ్బందులను అధిగమించేందుకు యీ ఆర్డినెన్సులు చేసాము. ఈ ఆర్డినెన్సులు మిమ్మల్ని ప్రొహిబిటరీ ఆర్డర్ క్రింద జైలులో వేయడానికి చేసామా? లేక యింకెవరినైనా జైలులో వేయడానికి చేసామా? ఇంకెవరినైనా అధికారంలోకి తీసుకురావడానికి యీ ఆర్డినెన్సులు చేసామా?

శ్రీ ఎం. ఓంకార్ :— గౌరవనీయులైన అంజయ్యగారు యీ విధంగా చెప్పడం దురదృష్టకరమైన విషయం. ఇపుడు అసెంబ్లీలో ఒక పద్ధతిని అనుసరిస్తున్నాము. ఆర్డినెన్సుమీద స్టాట్యుటరీ రిజల్యూషన్ తీసుకు రావడం ఆ తరువాత బిల్లును ప్రవేశపెట్టడం ఇట్లాగు జరుగుతోంది. నేను చెప్పేది ఏమిటంటే యీ ప్రభుత్వము అడుసులో కాలు వెయ్యడం దేనికి తరువాత కాళ్ళు కడుక్కోవడం దేనికి? ఈ బిల్లు ప్రవేశపెట్టినపుడు దాని ఉద్దేశాలు చూస్తున్నాము. ఆర్డినెన్సులు ఏ విధంగా జారీ అవుతున్నాయి అనేది చూస్తున్నాము. ఈ విషయంలో పాలకపక్షం వారి స్పీకర్లు, ఛైర్మన్స్ ఏ విధంగా రూలింగ్స్ యిచ్చారు అనేదానిని నేను చెబుతున్నాను. వారు యిచ్చిన రూలింగ్స్ సుందరయ్యగారు, గౌతు లచ్చన్నగారు యిచ్చిన రూలింగ్స్ కావు. ఆ రూలింగ్స్ యిచ్చేటపుడు లెజిస్లేచర్ బాధ్యతతో నిర్వహింపబడాలనే ఉద్దేశ్యముతో వారు యిచ్చారు. ఒక జడ్జి జడ్జిమెంటు యిచ్చేటపుడు ఏ విధంగా బాధ్యతతో వ్యవహరించి తీర్పు యిస్తాడో అదే విధంగా ఆ స్పీకర్సు రూలింగ్స్ యిచ్చారు. వారు రూలింగ్స్‌లో చెప్పినది ఏమిటంటే డెమొక్రసీలో ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, కోర్టులు మూడు కూడా స్వతంత్ర ప్రతిపత్తి కలిగి వ్యవహరించేటపుడు బాధ్యతతో వ్యవహరించాలని చెప్పారు. అందులో ఒక భాగం ఏమిటంటే యీ ఆర్డినెన్సులు జారీచేసేటపుడు అసాధారణ పరిస్థితులలో అసెంబ్లీ సమావేశము కానపుడు యిష్యూ చేయాలి తప్ప అన్నింటికీ ఒకే మందులా యీ ఆర్డినెన్సులు జారీ చేయకూడదని రూలింగ్ యిచ్చారు. కాని యిపుడు న్యాయశాఖామంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అనేది ఏమిటంటే వెస్టు బెంగాల్‌లో, కేరళలో యీ ఆర్డినెన్సులు వారు జారీ చేయడంలేదా అంటున్నారు. వారు జారీ చేయడంలేదనేది కాదు ఒక వేళ వారు తప్పుడు ఆర్డినెన్సులు చేస్తే ప్రజలే వారిని సవరిస్తారు. పశ్చిమ బెంగాల్, కేరళలో ఆర్డినెన్సులు జారీ చేశారని మీరు ఎందుకు జారీ చేయాలి? వారు తప్పు చేస్తే మీరు కూడా చేయాలా? అందరికీ ఆదర్శప్రాయంగా ఉండడానికి ప్రయత్నించాలి కాని వారు తప్పు చేశారని మీరు కూడా చేయడం ఎందుకు? అట్లా చేయకూడదని మనవిచేస్తున్నాను. ఈ రోజున ప్రవేశపెట్టిన ఆర్డినెన్సును చూసినట్లయితే అది అత్యవసరంగా చేయవలసి

వచ్చిందంటారా? సేల్సు టాక్సు కమర్షియల్ టాక్సు ఎమెండ్‌మెంట్సు తీసుకు రావడం అత్యవసరమంటారా? అట్లాగే ఎక్సైజ్ దానిలో 8 పర్సెంట్ అనేది తీసివేసి యాజ్‌ప్రిస్‌క్రైబ్‌డ్ బై ది రూల్స్, యాజ్‌డిసైడెడ్ బై ది గవర్నమెంట్ అని పెట్టారు. దానికి అత్యవసరము వచ్చినదా? గుర్రపు పందెముల కోసం తీసుకు వచ్చారు. 15 పర్సెంట్‌ను 20 పర్సెంట్ చేస్తా. ఏమి కొంప మునిగింది? అత్యవసరంగా ఏమి వచ్చినది? ఛైర్‌మెన్ చెన్నారెడ్డిగారి హయాములో 55 కార్పొరేషన్స్ ఉంటే వీరి హయాములో 74 కు పెంచారు. ఇప్పుడు అయ్యపురెడ్డిగారు ఒప్పుకొన్నదాని ప్రకారం 75 అవుతుంది. ఒక్కొక్కదానికి రెండు, మూడు, నాలుగు, అయిదు రకాల పోస్ట్స్ యిమిడి ఉన్నాయి. ప్రతి శాఖకు ఒక మంత్రి ఉన్నాడు. మంత్రి ఉండగా ఛైర్‌మన్ పోస్ట్. ఈ విధంగా కార్పొరేషన్ క్రియేట్ చేసి ఛైర్‌మన్‌పోస్టు యివ్వడం మంచిది కాదని సుందరయ్యగారు అనేక సందర్భాలలో చెప్పారు. ఇప్పటికి పునరుద్ఘాటిస్తున్నాము. అనేక విధాల అనర్థాలకు దారితీస్తుంది. ఏదైనా ఆర్. టి. సి. వంటి పెద్ద సంస్థ ఉంటే దానికి ఛైర్‌మన్ అంటే అర్థంచేసికోవచ్చు. రాష్ట్రమంతటికి కలిపి యిరిగేషన్ కార్పొరేషన్‌పెట్టి దానికి అధ్యక్షుడు అంటే అర్థంచేసికోవచ్చు. కాని కన్‌స్యూమర్ కో ఆపరేటివ్ సొసైటి. కన్‌స్యూమర్‌కో ఆపరేటివ్ సొసైటీ ఏమి వున్నది? నిత్య జీవితావసరం వస్తువులు దొరకవు. రైల్వే యూజర్ కాన్‌ఫరెన్స్ పెట్టినట్లుగా ఉంటుంది. సర్‌సిల్క్ టెక్స్‌టైల్, హరిజన హౌసింగ్ ....

శ్రీ టి. అంజయ్య :- కేరళ బెంగాల్‌లోపల వున్నాయి. ఎన్ని కార్పొరేషన్స్ వారు చేశారు? క్రొత్తగా మేము ఏమి చేయులేదు. క్రొత్త కార్పొరేషన్ చేయనేలేదు. ప్రతి కార్పొరేషన్‌కు ఆఫీసర్స్ ఉంటారు. అది నాన్ అఫీషియల్‌ను వేశారు. ఎమ్. ఎల్. ఎ ను వేస్తే జీతం వచ్చేది ఉండదు. హనరోరియమ్ వచ్చేది ఉండదు. ఏది చేసినా ప్రచారం. కొన్ని పేపర్స్ - ఈనాడు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ హెడ్‌లైన్స్‌లో వ్రాస్తారు. వారికి పని ఏమి లేదు. వేరే స్టేట్‌లో ఏది వున్నది? వారికిచ్చిన ఫెసిలిటీస్ ఏమిటి? రోజానా నడిచేదానికి ఆ విధంగాపోతే ప్రచారం తప్ప యింకేమిలేదు. You have to see which are the States having more Corporations than our Andhra Pradesh.

శ్రీ ఎమ్. ఓంకార్:- మన అంజయ్యగారికి కండ్లుతెరిస్తే పత్రికలు ప్రతిపక్షం కనబడుతుంది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :- ముఖ్యమంత్రిగారు మొత్తం ప్రభుత్వానికి ప్రతినిధి. ఇన్‌సీజన్, అవుట్‌సీజన్ ఈ విధంగా పత్రికలమీద దాడిచేయుడం ఎందుకు? పత్రికలమీద దాడిచేయుడం, మీ మీద వేస్తున్నారు అనే సందర్భం ఎందుకు వచ్చింది. Andhra Prabha and Eenadu have become his obsession. అది వారి పదవికి ఏ మాత్రం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :- ఈ విషయాలు మాట్లాడే ముందు ముఖ్యమంత్రి గారికి ఒక విన్నపము చేయుదలచుకొన్నాను. పత్రికలు తనకు వ్యతిరేకంగా వ్రాసినా, ప్రతిపక్షాలు వ్యతిరేకంగా మాట్లాడినా పనిగట్టుకుని దురుద్దేశంతో చేస్తున్నదని ఆ రకంగా ఆపాదించుకుంటూ ఉండడం తగినదికాదు. వారి పదవికి ఏదైనా ముప్పు వస్తే వారి పార్టీ మనుష్యులవల్లనే వస్తుందిగాని, పత్రికలతో రాదు, మాతో రాదు. వారి యింట్లో వున్న కన్నాలను పూడ్చుకోమనండి. పందికొక్కులు లేకుండా చేసుకోండి. పత్రికలు దొంగవ్రాతలు వ్రాస్తే కోర్టులో దావా వేయుండి. శిక్షించండి. ప్రతిపక్షాలు ఏమైనా చేస్తే మమ్మలను ప్రాసిక్యూట్ చేయండి. ప్రతిపక్షాలు మమ్మలను కూలగొడుతున్నారు, విదేశీ హస్తం వచ్చిందని సెంటిమెంటల్‌గా ఫీల్ కాకుండా వుండాలి. అది వారి హుందాతనానికి మంచిదికాదు. విజ్ఞతకాదు. పత్రికలమీద ఈ విధంగా విసుర్లు వేయుకుండా ఉండాలి. వారి అధికారానికి ముప్పువస్తే అది మీ కాంగ్రెస్‌వారి వల్లే వస్తుంది.

శ్రీ టి. అంజయ్య :- విశాలాంధ్రగాని, ప్రజాశక్తిగాని పర్సనల్‌గా యిస్యూమీద వ్రాస్తున్నారు. చిక్కులు, సమస్యరాగానే అంజయ్యగారిబాధ్యత ఆర్. టి. సి. అంజయ్యగారి బాధ్యత అనడం. ఒకటి రెండు కార్పొరేషన్స్ క్రొత్తవి వున్నాయి.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:- వారి పార్టీవారు అంజయ్యగారి గురించి ఢిల్లీలో కరపత్రాలువేసి పంచిపెడితే వారి తప్పు ఏమీలేదు. 20 పాయింట్స్ ప్రోగ్రామ్-బలహీనవర్గాల వారికోసం చేసేది, చాకలి వారికి మంగలి వారికి సహాయం చేయమని అంటే తప్పా?

శ్రీ జి. లచ్చన్న:-పత్రికలమీద దాడి చేస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు అంటే ప్రజాశక్తిమీద....

శ్రీ టి. అంజయ్య:—దాడి ఏమీ చేయలేదు. ఇందాక వారు ప్రాసిక్యూషన్ చేయమని వారు అన్నారు. ఆలోచిస్తాము.

శ్రీ జి. లచ్చన్న:-ప్రతిపక్ష సభ్యులు చెప్పిన వెంటనే ప్రజాశక్తి విశాలాంధ్ర ఏమీఅనలేదు. చెప్పలేదు. వారు బాగానే వ్రాస్తున్నారు. ప్రజల సమస్యలు వ్రాస్తున్నారు అన్నారు.

శ్రీ టి. అంజయ్య :— ప్రొద్దున లేచినప్పటినుంచి ముఖ్యమంత్రి అంజయ్య పేరు వ్రాయడం, కార్టూన్సు వేయడం.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:—ముఖ్యమంత్రి అంజయ్యగారు. వారి పేరు వ్రాస్తున్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:-స్టాట్యూటరీ రిజల్యూషన్ మీద ఓంకార్‌గారు మాట్లాడుతున్నారు. చాలా టైమ్ తీసుకున్నారు.

శ్రీ ఎమ్. ఓంకార్:-నేను యిదివరకు అప్పీల్ చేసినట్లుగా అంజయ్య గారు నిగ్రహంగా ఉండడం మంచిది. కార్పొరేషన్ విషయం వచ్చినప్పుడు ఇతర రాష్ట్రాలలో నడిచేది తీసుకొని వచ్చి చెపుతున్నారు. ఇతర రాష్ట్రాలు తప్పుచేస్తే మనం చేయాలా?

శ్రీ టి. అంజయ్య:- కార్పొరేషన్ అంటే నా దృష్టిలో యిండస్ట్రీ అని భావిస్తున్నాను. ఇండస్ట్రీ ఏవిధంగా స్టార్ట్ చేస్తారో అదే విధంగా కార్పొరేషన్ ఉండే అవసరం వున్నది. కొన్ని కార్పొరేషన్స్ అవసరం లేదు. కొన్ని అవసరం వున్నాయి. ప్రైవేటు వారు పెడితే యిండస్ట్రీ అంటున్నాము. అదే విధంగా యిదికూడ యిండస్ట్రీ. ఇటీజ్ నాట్ ఎ క్వశ్చన్ ఆఫ్ అథారిటీ. చాలా కార్పొరేషన్స్ మనకి వున్నాయి. దానికి యిన్‌కం వచ్చినది. అదే విధంగా కాఫీకి సంబంధించి. కాటన్ గురించి కూడ వేరే స్టేట్స్‌లో కార్పొరేషన్ పెట్టాలి అనుకుంటున్నారు. కాటన్ కార్పొరేషన్ అంటే ఎవరికో పదవులు యివ్వాలి అనికాదు. పాలిటిక్స్ వదలితే సన్యాసులం అవుతాము. పదవులు పదవులు అంటే మన పదవులు 5 ఏండ్లు, 30 ఏళ్ళు ఆఫీసర్స్ ఉంటే పదవులు కాదు. ఎమ్.ఎల్.ఏస్ ఉంటే పదవులు. Industry means income, prosperity and employment. దానిని గురించి కార్పొరేషన్ అంటున్నాము. ఇండస్ట్రీ పెడితే ఎవరికీ అబ్జక్షన్ ఉండదు. కాఫీ బోర్డ్ యిండస్ట్రీస్ అని పెడితే It has nothing to do with other things. కొన్ని సోషల్ obligations ఉన్నాయి. వీకర్‌సెక్షన్స్‌కు హౌసింగ్ స్కీమ్స్ ఉన్నాయి. కొన్నిటిలో యిన్‌కం రావాలి అంటున్నాము. ఉద్యోగాల గురించి కాదు. పొలిటికల్ ఉద్యోగాలు అంటే మహా ప్రమాదం. ఓంకార్‌గారు రేపే అంటారు. ఇవన్నీ టెంపరరీ ఉద్యోగాలు. దీనిని గురించి ఏడ్చి యింతదూరం చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇక్కడొక విషయం వుంది. Office of the Chairman, Andhra Pradesh State Board for Prevention and Control of Water Pollution, Hyderabad. వాటర్ పొల్యూషన్‌కు ఒక కార్పొరేషను, దానికొక ఛైర్మను....వారు ఏదయినా చెప్పి తప్పించుకోవచ్చు....

శ్రీ టి. అంజయ్య :—ఇది మన వద్దనే కాదు, మొత్తం దేశమంతటా వున్నది. పొల్యూషన్‌కు సంబంధించి ఉన్న ఆఫీసర్‌నే ఛైర్మన్ చేశారు. నేను వారికి పూర్తి ఇన్‌ఫర్‌మేషన్ యిస్తాను.

శ్రీ ఎం.ఓంకార్:—దానికి నానఫిషియల్‌ను ఎందుకు ఛైర్మన్ పెట్టాలి?

శ్రీ టి. అంజయ్య :—నానఫిషియల్‌ని పెట్టలేదు. అఫిషియల్‌నే.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇందులో నానఫిషియల్‌నే పెట్టారు. Office of the Chairman, Andhra Pradesh State Board for Prevention and Control of Water Pollution, Hyderabad. ఎమ్. ఎల్. ఏగా వున్నవారు దానికి ఛైర్మన్‌గా వుండవచ్చునని, వారు ఎం. ఎల్. ఏగా కూడా వుండవచ్చునని, డిస్‌క్వాలిఫికేషన్ లేదని యాక్టులో పెట్టారు.

శ్రీ టి. అంజయ్య:—షెడ్యూలులో ఆ విధంగా పెట్టడంవలన తప్పేమీ లేదు. అవసరమైతే ఎక్స్‌పర్ట్ ఆఫీసర్‌ను పెట్టాలని ఉద్దేశ్యం, మనవద్ద ఎం.ఎల్.ఏస్‌లో కూడా డాక్టర్లు, ఇంజినీర్లు వున్నారు. వారినెవరినైనా పెట్ట వచ్చునుగదా. ప్రతిదానికి వారు చాకలాళ్లు, మంగలాళ్లు అనే అను కుంటున్నారు. ...

శ్రీ ఎం. ఓంకార్:—నేను దానికి సీరియస్‌గా అబ్జెక్ట్ చేస్తున్నాను. మాటిమాటికి వారు చాకలి, మంగలి అని కులంపేరు పెట్టి మాట్లాడవలసిన అవసరమేమిటి?

శ్రీ టి. అంజయ్య:—వారు అపార్థం చేసుకుంటున్నారేమోననే నేను ఆ విధంగా చెప్పింది. ఇందులో ఎక్స్‌పర్టును పెట్టాలనే మా ఉద్దేశ్యం.

శ్రీ ఎం. ఓంకార్:—మాటి మాటికీ కులాల పేర్లు పెట్టి మాట్లాడడం సరి కాదు. వారు దానిని విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ జి. లచ్చన్న:—చాకలి వాళ్ళలో, మంగలి వాళ్ళలో ఎక్స్‌పర్టులు వుండరనా, లేక వారు పనికి రారని వారి భావమా?

శ్రీ టి. అంజయ్య:—నేనావిధంగా అనలేదు. నేనుకూడా వర్కింగ్ క్లాసు నుంచి వచ్చిన వాడినే, ఫ్యాక్టరీలో పనిచేసిన వాడినే. మీరు అపార్థం చేసుకుని చెబుతున్నారని చెప్పాను, కంట్రోలుబోర్డుకు ఇప్పుడు వేసిన ఛైర్మన్ వున్నాడు. ఉద్యోగంచేసి రిటైరైన ఎక్స్‌పర్ట్స్ మనవద్ద ఇప్పుడు చాలా మంది ఎం.ఎల్.ఏస్‌గా, ఎం.ఎల్.సీస్‌గా వున్నారు. కార్పొరేషన్ విషయంలో ఇతర స్టేట్సులో ఎట్లావున్నది, వారేమి ఫెసిలిటీస్ యిస్తున్నారు, ఇక్కడ ఫెసిలిటీస్ ఏమిటి అనేది మనం కూర్చుని మాట్లాడుకుందాము. నేను చెప్పాను- అన్ని పేపర్లు కాదు, ఒకటి రెండు పేపర్లు-అంజయ్య వచ్చిన తరువాత కార్పొరేషన్లు వెయ్యడంతప్ప మరొక కార్యక్రమం లేదని వ్రాస్తున్నాయి. దానికి మీరెందుకు కంట్రిబ్యూట్ చేస్తారు అని, అందువలన ఆ విధంగా చెప్పాము....

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:-వారి అమ్మగారి పేపరు-సూర్య-లో ఎటువంటి తప్పుడు కూతలు, బూతులు రాస్తున్నారో వారిని చూడమనండి.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— వారిని మాట్లాడనివ్వండి, మధ్యలో మాట్లాడటం సరికాదు. ఎవరైనా సరే చైర్మన్ పర్మిషన్‌తో మాట్లాడాలి.

శ్రీ టి. అంజయ్య:— ప్రభుత్వం అన్ని పేపర్సును పాట్రనైజ్ చేస్తున్నది. వారు ఆ విధంగా వ్రాస్తున్నప్పటికి, ఆ పేపర్‌నుకూడా పాట్రనైజ్ చెయ్యడం జరుగుచున్నది. వారికి కూడా అడ్వర్‌టైజ్‌మెంట్సు యిస్తున్నది. మీరు రేపు పేపరు పెడితే మీకు కూడా యిస్తాము.

Sri M. Venkaiah Naidu :— It is not your party or my party. it is their right to get the advertisements.

శ్రీ టి. అంజయ్య:— అందరికి రైట్స్ వున్నాయి. మాకుతెలుసు. జనతా ప్రభుత్వం వున్నప్పుడు ఎన్ని రైట్సు యూజ్ చేశారో, మాకుకూడా తెలుసు. మీ వల్లనే నేషనల్ హెరాల్డ్ సఫర్ అయి....

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— మొత్తం దివాళా తీస్తే సరిచెయ్యడానికి ప్రయత్నం చేశాము....

శ్రీ ఎం. ఓంకార్:— నేను ఒక విషయం చెప్పదలుచుకున్నాను.ఏమైనా కొన్ని ప్రత్యేకమైన సంస్థలను ఏర్పాటు చేసి, అనుభవం కలిగిన ఎక్స్‌పర్టు గవర్నమెంటు ఉద్యోగులను వేసి వారితో నడపటం అనేది వేరే విషయం, దానిని మేమిక్కడ చర్చించడంలేదు. ఏ కార్పొరేషన్‌వుండాలి,ఏదివుండకూడదు అనే విషయం ముందుగా వారు ప్రతిపక్షాలతో చర్చిస్తే మేము చెప్పేవారము.

శ్రీ టి. అంజయ్య:— నేను వెయ్యలేదని చెప్పాను....వారు చాలా ఏళ్ళుగా సభ్యులుగా ఇక్కడ వుంటున్నారు, వారు కూడా ఆ విధంగా మాట్లాడటం సరికాదు. వారికి తెలియదా? మొదటినుంచీ పొల్యూషన్ బోర్డువున్నది. వారు అపార్థం చేసుకుంటున్నారు. వెంకయ్యనాయుడుగారుగాని, జైపాల్ రెడ్డిగారుగాని అలా మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు. ఓంకార్‌గారు కూడా అలా మాట్లాడితే ఎట్లా?....

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— వారు చెబుతున్న విషయమేమంటే- ఇన్ని ఆర్డినెన్సులు ఎందుకు తెచ్చారు: ఇంత అర్జెన్సీ ఏమిటి? అని. కార్పొరేషన్లు ఎక్కువ అనే విషయమై మా విమర్శ ఎలాగూ వుంది. అనేక సందర్భాలలో దాని గురించి చెప్పాము. ఇన్ని ఆర్డినెన్సులు ఎందుకు తెచ్చారు, వీటి

అవసరమేమిటని వారు అడుగుతున్నారు. దానిని అర్థం చేసుకోకుండా మాట్లాడడం వలన ప్రయోజనం లేదు.

(ఇంటరప్షన్)

పొల్యూషన్ బోర్డు అవసరమే, ఎవరూ కాదనడం లేదు. అధ్యక్షుడు, వారికి డిస్ క్వాలిఫికేషన్ లేకుండా చెయ్యడానికి యీ విధంగా యిదంతా యిప్పుడు చెయ్యవలసిన తొందరేమొచ్చింది. దీనికి ఆర్డినెన్సు తీసుకురావలసిన అవసర మేమిటి? ఆ విషయానికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడంలేదు.

శ్రీ ఎం. ఓంకార్:— ఇప్పుడు రాజేశ్వరరావుగారు క్లారిఫై చేసినట్లుగా ఆర్డినెన్సు ఎందుకు చేశారనే దానికి వారు చెప్పడంలేదు. ఇన్ని కార్పొరేషన్లు- ఇప్పుడు 75 వరకు పెడుతున్నారు. అన్నీ లెక్కవేసి చూస్తే 150 దాకా పోతాయి- చైర్మన్లుగా యిందులో అఫీషియల్సును వేస్తే వారు జీతాలు తీసుకుంటారు. నాన్-అఫీషియల్సును- ఎం. ఎల్. ఏ లను వేస్తే వారికి జీతం లేదుగాని, కారు, డ్రయివరు, ఇల్లు, పి. ఎ. వగైరాలు, ఎం.ఎల్.ఏ కాకపోతే నెలకు రు. 1500 లు, అంతా కలిపితే- ఇంటి కిరాయి మొదలయినవి-మూడు

11-30 a.m. వేలు దాటుతుంది. ఇవన్నీ అంచనా వేస్తే సంవత్సరానికి 70 లక్షలకుపైగా కార్పొరేషన్లకు మీరు నియమించే నాన్-అఫీషియల్సుకు పోతున్నది. ప్రభుత్వ ఖజానాకు ఇదిచాలా నష్టకరమైనది. మనం నడుపుకోవలసిన అనేక అభ్యుదయ కార్యక్రమాలు ఇందువల్ల వెనుకబడతాయి. కొన్ని పదవులకు శాసనసభ్యులు వున్నప్పటికి వరవాలేదని చెబుతున్న సందర్భంలో మేము మొదటి నుంచి ఒకఆరోపణ చేస్తున్నాము. మీరు ఖండిస్తున్నారు కూడా. మీ పార్టీలోని అసంతృప్తి జీవులకు రాజకీయ పదవులు ఇచ్చి తృప్తిపరచడానికి ఈ విధంగా చేస్తున్నారని మేము ఆరోపిస్తున్నాం. కేవలం ఆ ఒక్క ఉద్దేశం తోనే ఈపనులన్నీ చేస్తున్నారని మేము పదేపదే చెబుతున్నాం. మీరు కాదం టున్నారు. నిజమేదో ప్రజలే నిర్ణయిస్తారు అనుకోండి. ఇందులో పంచా యతీసమితులకు జిల్లా పరిషత్తులకు శాసనసభ్యులు వుండవచ్చును అని ఇందులో పెట్టుకున్నారు.లేక లేక ప్రతిపక్షం వారొకరు విశాఖపట్టణం కార్పొ రేషన్‌కు చైర్మన్ అయితే ఆ ఆఫీసును ఇందులో చేర్చలేదు. మేము సవరణ ఇచ్చిన తరువాత తీసుకువస్తున్నారు అనుకోండి. అంతవరకైనా మంచి పని చేసారు. ఇప్పటికైనా అంగీకరించారు మీ ఆలోచన ఎంతసేపు మీ పార్టీ తగాదాలు సంతృప్తిపరచుకోవాలనే తప్ప మరేమీలేదు. ముఖ్యమంత్రి గారికి కోపం రావలసిన పనిలేదు. మా ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరు తున్నాను. ఇదంతా చూస్తే మాకేమి అనిపిస్తున్నదంటే ఇప్పటికైనా మేము అడ్డుకట్టలువేసి ఆపలేకపోతే వచ్చే సమావేశంనాటికి ముత్యాలమ్మకు ఒక కార్పొరేషన్, మహంకాళమ్మకు ఒక కార్పొరేషన్, మారెమ్మకు ఒక కార్పొరేషను, సాయిబాబాకు ఒక కార్పొరేషను, సన్యాసులకు

ఒక కార్పొరేషన్, వ్యభిచార గృహాలకు ఒక కార్పొరేషన్, గూండాలకు ఒక కార్పొరేషన్, నేరంచేసిన పోలీసు ఆఫీసర్లకు బిరుదులు ఇవ్వడానికి ఒక కార్పొరేషన్ ఈ విధంగా ఎన్ని కార్పొరేషన్లు వస్తాయో అనిపిస్తున్నది. అధికారం అనేది—

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— కొంత టైం రెస్ట్రిక్షన్ అవసరం.

శ్రీ ఎం. ఓంకార్ :- ప్రభుత్వం ఈ విధంగా చేయడం అధికారం దుర్వినియోగం తప్ప మరొకటికాదు. ఈ ఆర్డినెన్సు చేసిన పద్ధతిని మేము విమర్శిస్తున్నాం. మేము ఇచ్చిన సవరణలపై తరువాత మాట్లాడుతాము. దుష్ట సంప్రదాయాన్ని అనుసరించిన ఈ ఆర్డినెన్సును త్రోసిపుచ్చాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :- అధ్యక్షా ! ఈ ఆర్డినెన్సు అనావశ్యకత గురించి ఓంకార్ గారు సుదీర్ఘంగా చెప్పారు. కనుక దానిని గురించి నేను చెప్పదలచుకోలేదు. బిల్లును ఆర్డినెన్సు రూపంలో తెచ్చారు. 74 వరకు ఉన్న ఈ ఆఫీసులను అనధికారుల చేతులలో ఉంచాలా అనేది ఒక సమస్య. ఆ విషయం ఎట్లా ఉన్నా, అనధికారులంటే ఒక్క శాసనసభ్యులేనా? వేరేఅనధికారులను కూడా వేయవచ్చు కదా. ఒకవేళ ఈ 74 ఆఫీసులను అనధికారులకు ఇవ్వవలసిన అవసరం ఉంది అనుకున్నప్పటిఆర్డినెన్సు రూపంలోచేయవలసిన పని లేదు. దీనికి స్పష్టమైన సమాధానం శాసన సభకు రావలసి ఉంది. ముఖ్యమంత్రి గారు మొదట 62 మందితో మంత్రివర్గం ఏర్పాటు చేసారు. తరువాత మంత్రి వర్గంలోని సంఖ్యను తగ్గించారు. తగ్గిస్తూ ఏమన్నారంటే- ఇప్పుడెవరినైతే మంత్రి వర్గం నుంచి తగ్గిస్తున్నామో వారందరికి కార్పొరేషన్లలో స్థానం కల్పిస్తానని బాహాటంగా చెప్పారు.

శ్రీ టి. అంజయ్య:- వారనేది కరక్టే. పొలిటికల్ స్టెబిలిటీ లేనిదే ఏ డెవలప్‌మెంటు జరుగదు. ముందు పొలిటికల్ స్టెబిలిటి కావాలి. తరువాత ఆర్థికంగా డెవలప్‌మెంటు కావాలి. జనతా పార్టీలో మాదిరి పది మంది చేరితే పొలిటికల్ స్టెబిలిటి ఉండదు. జైపాల్‌రెడ్డి గారికి కూడా ఆర్.టి.సి. చైర్మెన్ ఆఫర్ చేసాను.

శ్రీ గౌతు లచ్చన్న:- కాంగ్రెసు పార్టీ మాత్రం ఎన్ని ముక్కలైనది? అది మరచిపోతే ఎట్లా?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:- కాంగ్రెసు పార్టీ 21 ముక్కలైనది.

Sri S. Jaipal Reddy :— Sir, I welcome the intervention of the Chief Minister, the Leader of the party, though not the Leader of the House. It would always throw some light and heat inthe House, for which I am thankful to him. ముఖ్యమంత్రిగారి ప్రకటన ద్వారా ఏమి తెలుతుంది? ఈ కార్పొరేషన్లు సృష్టించింది, చట్టాన్ని ఎమెండ్ చేస్తున్నది

ఎందుకు అంటే వారికి కావలసిన రాజకీయ సుస్థిరత్వం కోసం. రాజకీయ అవినీతిని ప్రోత్సహించడం అన్న మాట. అంజయ్య గారి ఘనత ఏమిటంటే రాజకీయ అవినీతిని వారు క్రమబద్ధీకరణ చేసారు. వ్యవస్థీకరించారు. He has succeeded in formulating, regularising institutionalising political corruption. అందువల్ల శాసన సభ్యులకు ఈ పదవులు సృష్టించింది తన అధికారం నిలుపుకునే కార్యక్రమం తప్ప మరేమి కాదని మనవి చేస్తున్నాను. మన ఫౌండింగ్ ఫాదర్స్ రాజ్యాంగంలో 191 ఆర్టికల్‌లో శాసన సభ్యుడుగా ఉండే వాడు ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కలిగి ఉండకూడదు అన్నారు. ఏది ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్, ఏది కాదు అనేది చెప్పే అధికారం రాష్ట్ర శాసన సభకు ఉంది. మనం ఈ అధికారాన్ని ఈ విధంగా వాడుతున్నాం. మొన్న వాడిన ఒక పదం పార్లమెంటరీ అనుకున్నాం కనుక నేను చెప్పేది ఏమిటంటే- This amounts to rape of the provision of the Constitution. ఆర్టికల్ 191 లో ఉండే నిషేధాన్ని సవరించి దేశంలో ఉన్న పదవు లన్నీ ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కాదని నిర్ణయించి తీర్మానం చేయడం చాలా జుగుప్సాకరంగా వుందని మనవి చేస్తున్నాను. జాయింట్ సెలక్టు కమిటీ చర్చించి ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చాం పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు సంబంధించి, సమితి అధ్యక్షుడు, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శాసనసభ్యుడుగావుండకూడదనిఅనుకున్నా. No single person should hold two offices. ఈరూపంలో ఆర్డినెన్సు ఎందుకు తీసుకురావలసి వచ్చిందో తెలియదు. ఎవరు ఏమి విమర్శలు చేసినాపరవాలేదు. ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఆంధ్రప్రభ, ఈనాడు మాత్రమే వుంటాయి. These two papers have become Ghosts and they have focussed our Chief Minister Sri T. Anjaiah... News papers are only mirrors that hold up your own face. పత్రికలవారు మా గురించి, మేమిచ్చే వార్తలను ప్రచురిస్తే వారికి అభ్యంతరంగా వుండడం చాలా అన్యాయం. పత్రికలను వారు స్పేర్ చేయడం లేదు. వాటిమీద దాడి చేయడము ఏమిటి? Newspapers are only mirrors that hold up your own face. వాటిమీద దాడి మానివేయాలి. ఈ ఆఫీసెస్‌లో చాలా టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్స్ వున్నవి. వాటికి ఎం.ఎల్.ఎ.లను చైర్మన్‌గా చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఎం. ఎల్. ఎ.లు కాని నాన్ అఫీషియల్ ఎక్స్‌పర్ట్స్ చాలా మంది వున్నారు. వారిని చైర్మన్లుగా ఎందుకు వేయడంలేదు? ఈ ఆర్డినెన్సుల ప్రధాన ధ్యేయము కాంగ్రెసు పార్టీలో వున్న ఎం.ఎల్.ఎ.లను కరప్ట్ చేసి వారి ప్రభుత్వానికి కృత్రిమమైన స్థిరత్వాన్ని కల్పించే ఉద్దేశ్యము తప్ప ఇంకొకటిలేదు.

**శ్రీ టి. అంజయ్య** :— ఎం. ఎల్. ఎ. లను కరప్ట్ చేయడం కాదు. ఎం.ఎల్.ఎ.లు అంటే ఎందుకు చిన్నచూపు చూస్తున్నారో అర్థము కావడం లేదు. వీరు కార్పొరేషన్స్ చైర్మన్‌గా పనిచేసినపుడు రాష్ట్రాన్ని నడపడంలో

ఒక అవగాహన వస్తుంది. జైపాల్‌రెడ్డిగారిని చైర్మన్‌గా రావాలని అన్నాను. కాంగ్రెస్ (ఐ)లోకి రావాలని అన్నాను. ఎం.ఎల్.ఎ.లు కార్పొరేషన్స్ చైర్మన్ అయితే కార్పొరేషన్స్ ఏవిధంగా నడుస్తున్నాయి, ప్రజా సమస్యలు ఏవిధంగా వున్నాయి అనేవి తెలుస్తుంది. మనమువున్నా లేకపోయినా ఆఫీసర్లు వుంటారు. ఎం.డి.లుగావుంటారు. జనరల్ మేనేజర్స్‌గా వుంటారు. దానికి మనచట్టం అవసరంలేదు. సమస్యలను అర్థము చేసుకొని చాలమంది బాగా నడిపిస్తున్నారు. దీనిపైన ఏదైనా చర్చ వచ్చినపుడు చెబుతాను. కొన్ని పరిశ్రమల ప్రొడక్షన్ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధంగా సభ్యులు అర్థము చేసుకోవాలి. అధికారులు పాలసీలను అమలుచేస్తారు. బాధ్యత గలిగినవారు కనుక ఎం. ఎల్. ఎ.లు వుంటే బాగుంటుందనే ఉద్దేశ్యముతో చైర్మన్లుగా పెట్టాము.

శ్రీ ఎం.వెంకయ్యనాయుడు :—అధ్యక్షా! గతసారి ఇటువంటిచర్చ జరిగినపుడు చెప్పిన విషయాలు తమకు గుర్తు వుండవచ్చు. సంవత్సరానికి తప్పనిసరిగా మూడుసార్లు శాసనసభ సమావేశాలను పిలుస్తాను. 100 రోజులు శాసనసభ సమావేశం జరిగేవిధంగా చూస్తాను. పాతవారు చేసిన తప్పు నేనుచేయను అని స్పీకర్‌గారి చాంబర్‌లో ముఖ్యమంత్రి అంజయ్యగారుచెప్పారు.రాజ్యాంగపరముగా 6నెలలకొకసారి అసెంబ్లీని పిలువకపోతే శాసనసభ రద్దయిపోతుంది. వారు ముఖ్యమంత్రిగా వుండే అవకాశం వుండదు. ఎలక్షన్స్ జరిగితే ఏమి జరుగుతుందో తెలియదు కాబట్టి రాజ్యాంగ నియమాన్ని మీట్ చేయడానికి అసెంబ్లీని పిలవాలి కాబట్టి పాత ముఖ్యమంత్రులు పోతున్న దారిలోనే వీరు వెడుతున్నారనే దానికి నిదర్శనం.

శ్రీ టి. అంజయ్య :- ముఖ్యమంత్రి పోయి, శాసనసభ పోతే వారూ పోతారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- మేము పోతామనే బాధ లేదు మాకు. జనతాపార్టీ ఓడిపోతే మేము ఏమీ బాధపడలేదు. ముఖ్యమంత్రి గారి అపకతవకలను పత్రికలు ఎత్తి చూపిస్తూ వుంటే వారికి ఎందుకు యింత బాధగా వుందో నాకర్థము కాలేదు. ఇట్లా వ్రాస్తున్నారని మేము ఉద్రేకపడవచ్చు. పెంట్రుకలు తెల్లబడిన వ్యక్తి. అలాంటివారు పత్రికలమీద ఎందుకు విరుచుకు పడుతున్నారో అర్థముకాదు. సాధారణ కార్మికునిగా వచ్చాను, నాకు పదవీ వ్యామోహం లేదు అన్న వారు ఎందుకు ఈ విధంగా పత్రికలమీద విరుచుకు పడతారు? అసలు ఈ శాసనసభను ఎందుకు పిలుస్తారు? మేము ఇవన్నీ అడగడం, వారు సమాధానాలు చెప్పడము ఇదంతా ఎందుకు? ఒక సింపిల్ ఆర్డినెన్సుతో ఈ శాసనసభ జరిగినట్లే పాస్ చేయండి. ఇది నవ్వులాట విషయమా? ఇవన్నీ మామూలే కదా, ఎవరు అడిగినా అదే అని అయ్యపురెడ్డిగారు చెప్పారు. శాసన సభలో మేము అడిగే వాటికి పౌరుషము వచ్చి పక్రమముగా వ్యవహరిస్తారనే ఉద్దేశ్యముతో శాసనసభను పిలవాలంటున్నాం.

ఎన్నికలను జరిపాము. వాటిని ప్రశంసించవలసిందిపోయి విమర్శిస్తున్నారు ఏమిటి అన్నారు వారు. ప్రతిపక్షాల తరఫున, మా పార్టీ తరఫున నేను హృదయపూర్వకంగా వారిని అభినందిస్తున్నాను. ఇంతకాలముగా వారి పార్టీ గాని, ముఖ్యమంత్రులు గాని నిద్రపోతున్నా అంజయ్యగారు ముఖ్య మంత్రిగా వచ్చిన తరువాత ఎలక్షన్ ఇయర్‌గా డిక్లేర్ చేశారు. చాల సంతోషము. ఎన్నికలు పెట్టినప్పుడు ఎం.ఎల్.ఏ. లు సమితి ప్రెసిడెంట్లు అవుతారు, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు అవుతారు, వారికి ఆ పదవులు యివ్వా లనే దూరదృష్టి ప్రభుత్వానికి లేదా? వారి పక్షంలో న్యాయశాస్త్ర నిపుణులు లేరా? మా పక్షంలో వున్న న్యాయశాస్త్ర నిపుణుడు వారి వైపుకు వెళ్ళి పోయారు కూడా.

శ్రీ టి. అంజయ్య :- 5,6 మంది మాత్రమే వున్నారు. మెజారిటీ లేరు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఇలాంటి కంటింజెన్సీ వస్తుందని ఊహించలేకపోయారా? ఐటమ్ 73, 74 సమితి ప్రెసిడెంట్, జిల్లాపరిషత్తు ఛైర్మన్ పదవులు ఆ రోజు నుంచి అమలులోకి వస్తాయని ఆర్డినెన్సు జారీ చేశారు. మేము ఎంత చెప్పినా వారికి మెజారిటీ వుంది. పాస్ అయిపోతుంది అన్నారు. అటువంటప్పుడు మేము యిక్కడకు వచ్చి మాట్లాడడం ఎందుకు? అంటే ప్రజలలో మేము చెప్పే మాటలవల్ల చైతన్యం వస్తుందని చెబుతు న్నాము. ప్రభుత్వం తప్పులుచేసినది కనుకనే ప్రజలు గుణపాఠము చెప్పారు. కార్మికనాయకుడిని అని చెప్పుకునే అంజయ్యగారి హయాములో....

శ్రీ టి. అంజయ్య :- మొత్తము ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారికి గుణపాఠము చెప్పాయి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- ఆంధ్రప్రదేశ్ పార్ట్ అండ్ పార్సెల్ ఆఫ్ ఇండియా. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, సంజయ్‌గాంధీలకు ఆనాడు ప్రజలు గుణపాఠం చెప్పారు. మాకు చెప్పిన గుణపాఠాలను దృష్టిలోకి తీసు కొని ప్రజల ముందుకు మరల వెళ్ళడానికి ప్రయత్నిస్తున్నాము. కార్మిక నాయకుడు, కార్మికశక్తి అని సవాలుచేసిన వారి పార్టీకి ఆల్విన్ మెటల్ వర్క్స్‌లో క్షవరం జరిగిన విషయం వేరుగా చెప్పనక్కరలేదు. అంజయ్య గారిని చూస్తే ఎవ్వరికి కోపము రాదు. నిజాన్ని వారు అప్పుడప్పుడు ఒప్పుకొం టారు. రాజకీయ స్థిరత్వము లేనిదే రాష్ట్ర అభివృద్ధి సాధించలేమని చెప్పారు. నూటికి నూరుపాళ్ళు నేను వారితో ఏకీభవిస్తున్నాను.

శ్రీ టి. అంజయ్య :- పొలిటికల్ స్టెబిలిటీ లేకపోయే వారి ప్రభుత్వం పోయింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- స్టెబిలిటీ చాలా అవసరం. అంగీక రిస్తాము. రాజకీయ స్టెబిలిటీ లేకపోవడానికి యిబ్బంది ఏమి వచ్చింది? 234

మంది సభ్యులు వున్న ఈ హౌస్‌లో వారు 175 మంది వున్నారు. మా పార్టీల నుంచి 75 మందిని తీసుకుపోయారు. ఇంకా స్టెబిలిటీ లేకపోవడమేమిటో అర్థముకాదు. 292 మంది వారు వుండి, ఇద్దరమే మేము ఉన్నా స్టెబిలిటీ వారికి ఉండదు. అందరికి పదవులు కావాలని ఒత్తిడి చేస్తే ఎక్కడ నుంచి తీసుకురావాలి అని వారే అన్నట్లు పత్రికలలో వచ్చింది?

శ్రీ టి. అంజయ్య :- వారు యువకులు. వారు సభ్యునిగా రాగానే వారి పార్టీ అధికారంనుంచి పోయింది. వారు ఏ పదవినీచూడలేదు. ఏ పార్టీకి మెజారిటీ వుంటే వారు పాలనచేయాలనే పద్ధతిని ఏర్పాటుచేసుకొన్నాము. వారికి కూడ ఆఫర్ చేశాము. కాని వారు ఒప్పుకొనలేదు. ఎం. ఎల్. ఎ. లను ఇంత చిన్నచూపుతో చూడడం మంచిదికాదు. సమస్యలు ఏం. ఎల్. ఎ. లకు అర్థము కాకపోతే ఇంక ఎవ్వరికి అర్థమవుతాయి?

Mr. Deputy Speaker :- What the Chief Minister wants is to take M. L. As into confidence.

Sri S. Jaipal Reddy :- Sir, to take M. L. As into confidence but not into the Corporations and that is our feeling. Political stability will not come by distributing power.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:- మా మీద నమ్మకం లేదనే అధికారం మీకు ఇచ్చారు. అయినా మీ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇద్దరు ముఖ్య మంత్రులు మారారు. Stability will not come by creating Corporations. కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి చైర్మన్ పోస్టులు ఇచ్చినంత మాత్రాన స్టెబిలిటీ రాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-నిర్మాణాత్మకమైన క్రిటిసిజమ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :- అది చూసే వారిని బట్టి వుంటుంది. రజకులగురించి, మంగలివారి గురించి చెప్పడం వారి దృష్టిలో నిర్మాణాత్మకం. ప్రభుత్వం చేసిన తప్పుల గురించి చెప్పడం నా దృష్టిలో నిర్మాణాత్మకం. మీ దృష్టిలో దేని గురించి మాట్లాడితే నిర్మాణాత్మక మవుతుందో మీరు చెబితే తెలుసుకుంటాను.

Mr. Deputy Speaker :- Even the Legislature is focussed for the entire public, Bearing that in view మీరు ఆ విధంగా నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :- ప్రభుత్వం చేసే తప్పులను వేలెత్తి చూపడం నిర్మాణాత్మకం క్రిందకు రాదని మీ అభిప్రాయమా? అట్లా మాట్లాడ వద్దని మీ అభిప్రాయం అయితే........

శ్రీ టి. అంజయ్య :— పత్రికల గురించి వారు మాట్లాడారు. పత్రికలను వారు ఎంతగా డిఫెండ్ చేశారో అంతగా లీడర్ ఆఫ్ ది హౌస్‌గా, ముఖ్యమంత్రిగా ఎమ్.ఎల్.ఏ.లను నేను డిఫెండ్ చేయాలి.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ఈ విధంగా కార్పొరేషన్స్‌ను సృష్టించడం, వాటికి నాన్ అఫిషియల్స్‌ను ఛైర్మన్‌గా వేయడం, అంతటితో పొలిటికల్‌గా కంట్రోలు చేశామని, ప్రయోజనం సాధించామని భావిస్తున్నారు. అలా సాధించడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప స్టేటు ఇంటరెస్ట్ అందులో లేదు. ఛైర్మన్ ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ కన్జ్యూమర్ ఫెడరేషన్ నియామకం విషయంలో అర్జెన్సీ ఏమి వుంది? శాసన సభలో బిల్లు లేకుండా ఆర్డినెన్స్ తీసుకు రాకపోతే కొంపమునిగేది ఏమీ లేదు. అటువంటి ఛైర్మన్ పదవులు వారికి ఇవ్వటానికి ఆర్డినెన్స్‌లు తీసుకురావడం ఎంత అర్జెన్సీయో నాకు అర్థం కావడం లేదు. ఆ విధంగా ఆర్డినెన్స్ ఇస్యూచేసి పవర్స్‌ను మిస్‌యూజ్ చేస్తున్నారు. మీకు తెలిసి చేస్తున్నారో, తెలియక చేస్తున్నారో, మీ క్రింద వున్న వారు ఆర్డినెన్స్ పాస్ చేయవచ్చునని మీకు సలహా ఇవ్వడంవల్ల చేస్తున్నారో కాని రాబోయే కాలంలో ఆర్డినెన్స్ ఇస్యూ అర్జెన్సీ లేకపోయినా ప్రతిదానికి ఆర్డినెన్స్ ఇస్యూ చేయడం ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీయటానికి, శాసనసభ్యుల గౌరవాన్ని కించపరచడానికి దారితీస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. దాస్ :-ఇది కొత్తది కాదు. జనార్థనరెడ్డిగారు వున్నప్పుడు జరిగింది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :- ఈ రాష్ట్ర శాసనసభను ఇంతకాలం పిలువకుండా ఆర్డినెన్స్‌లు తెస్తూ మీరు అధికార దుర్వినియోగం చేశారు. మీరు చేసింది తప్పని సుందరయ్యగారు, అచ్చన్నగారు, రాజేశ్వరరావుగారు చెప్పారు. చెన్నారెడ్డిగారు చేశారు, వెంగళరావుగారు చేశారు, ఈవేళ అంజయ్యగారు చేస్తున్నారు. రేపు అచ్యుపరెడ్డిగారు ముఖ్యమంత్రి అయితే వారూ ఇలాగే ఆర్డినెన్స్‌లు తెస్తారు. మేము ఒకటికి రెండుసార్లు చెబితే ఇక ముందు అయినా ప్రతిదానికి ఆర్డినెన్స్‌లు తేకుండా వుంటారు. జైపాల్ రెడ్డిగారు చెప్పినట్లు ఎమ్.ఎల్.ఏ.లు కాకుండా నాన్ అఫిషియల్స్‌లో అర్హత లేనివారు వున్నారని నేను అనుకోవడంలేదు. మీ గురించి ఎవరు స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారో అటువంటి వారిని ఛైర్మన్‌గా చేస్తున్నారు. హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌కు ఎటువంటి వ్యక్తిని ఛైర్మన్‌గా వేయాలి. దానికి వున్న క్వాలిఫికేషన్స్ ఏమిటి అనేవిషయం మీరు ఆలోచించారా, మీరు చెప్పే కారణాలు మమ్మల్ని నమ్మమంటారా, ఎం.ఎల్.ఎ. వుంటే అంతా పకడ్బందీగా

వుంటుందని మీరు భావిస్తున్నారా అని అడుగుతున్నాను. లిడ్‌క్యాప్ నుండి నారాయణగారిని ఎందుకు తొలగించారు???...

శ్రీ టి. అంజయ్య :— లిడ్‌క్యాప్‌లో వారి టరమ్ అయిపోయింది. తెలియకుండాఎందుకు మాట్లాడుతారు?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఎవరికి ఎప్పుడు ఏ క్యాప్ పెడతారో మీకే తెలియాలి. ఎమ్.ఎల్.ఎ.ను పెడతారు. తిరిగి ఆఫీసరును పెడతారు. ఇష్టం అయితే ఎం.ఎల్.ఎ. ఇష్టం లేకపోతే అధికారులు, ఇలా మీరు కార్పొరేషన్లను ఉపయోగించుకుంటున్నారు. శాసనసభ్యునికి రెండు అధికారాలు ఇస్తే ఎఫెక్టివ్‌గా పనిచేసే అవకాశంలేదని నా అభిప్రాయం. పార్టీ కోసం కాక వ్యక్తి పదవి కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అది మంచిదికాదు కనుక ఆర్డినెన్స్‌ను డిస్‌ఎప్రూవ్ చేయవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా! నేను క్లుప్తంగా మాట్లాడదలచుకున్నాను. అయినా ముఖ్యమంత్రిగారు సభానాయకులు ఔచిత్యం, అనౌచిత్యం చూడకుండా వుంటూవుండటంవల్ల కొన్ని విషయాలు తిరిగి చెప్పవలసి వస్తున్నది. సిద్ధాంత రీత్యా కార్పొరేషన్స్ నిర్మాణం అవసరమనీ, అక్కరలేదనీ నేను చెప్పడం లేదు. కార్పొరేషన్స్ అవసరమే. అవసరాన్ని, సమస్యను అర్థం చేసుకోకుండా ప్రతిపక్షంవారు, జనతా, సి.పి.యమ్, సి.పి.ఐ.లవారు చర్చిస్తున్నారని అనుకుంటే అది పొరబాటు. మనమందరం హుందాతనంతో ఉదాత్తమైన ఉద్దేశ్యాలతో బాధ్యత తీసుకొని చర్చలు జరపవలసివుంది. అంతకు దిగజారి చర్చిస్తే శాసనసభ గౌరవాన్ని తగ్గించినవారం అవుతాము. మౌలంకర్‌ను కోట్ చేసినా, మరే స్పీకర్‌ను కోట్ చేసినా, అంతర్జాతీయంగా వున్న ఏ అనుభవాన్ని కోట్ చేసినా, అర్డినెన్స్ ఇష్యూ చేసే పవర్ వున్నా మనమందరం ఒక విషయం ఆలోచించాలి. శాసనసభలో ప్రజాప్రతినిధులు వుంటారు. మంచి చెడ్డలు చర్చిస్తారు. ఆ తరువాత చట్టాలు చేస్తారు. మెజారిటీ వున్న పక్షం అభిప్రాయం ప్రకారం పాస్ అవుతాయి. మీకు మెజారిటీ వుంది కాబట్టి మీకు ఇష్టమైన రీతిగా పాస్ చేయండి. అమలు పరచండి. అందులో లోపాలు వుంటే వాటిని మేము తమ దృష్టికి తీసుకువస్తాము. అంతేగాని మీరు శాసనసభ్యులను పిలువకుండా మీరు చేయబోయే పనిగురించి చర్చించడానికి అవకాశం ఇవ్వకుండా దాటివేస్తూ ఆర్డినెన్స్ తీసుకువస్తే దానికి మేము అభ్యంతరం చెప్పకపోతే మా విద్యుక్త ధర్మాన్ని మేము నెరవేర్చినవారం కామని మనవి చేస్తున్నాను. ఆరుమాసాలలో 31 ఆర్డినెన్స్‌లు తీసుకువచ్చారు. కొంపలుమునిగిపోయే సమస్యలు కానప్పుడు నాలుగైదు రోజులు సమావేశం పెట్టవచ్చుకదా. అవసరమైతే ఆర్డినెన్స్‌లు తెస్తాను అని ముఖ్యమంత్రిగారు అన్నట్లు కనీసం ఏభయి సార్లన్నా పత్రికల్లో నేను చూశాను. అవసరమయితే ఆర్డినెన్స్‌లు తెస్తాం అనే

పద్ధతిలో మాట్లాడితే అది శాసనసభ్యుల హక్కులకు భంగం కలుగుతుందేమో, మేము ఆ విధమైన హక్కుల తీర్మానం పెట్టదలుచుకోలేదు కాని దాదాపు పెట్టవలసినంత పద్ధతిలో ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. అవసరమైతే ఆర్డినెన్సులు తెస్తాం అంటే ఇంత అధికారం మీకు ఎక్కడ్నుంచి వచ్చిందని అడుగుతున్నాను. అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకురావడానికి అధికారం లేదని చెప్పడం 12-00 Noon లేదు. అధికారం వుంది. మహారాజులాగా కూర్చున్నారు. అదికాదు. ఈ రాజరిక అధికారము ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు అనుకూలంగా వుండి, ప్రజలచేత ఎన్నుకోబడిన 300 మంది శాసనసభ్యుల బాధ్యతను, గౌరవాన్ని మన్నించి వారి సహచరుడిగా పనిచేయవలసింది పోయి ఇష్టం వచ్చినట్లు ఆర్డినెన్సులు చేస్తానని ఒంటరిగా ప్రకటనలుచేయడం ప్రజాస్వామ్యం పట్ల నిర్లక్ష్యంచూపించడం అవుతుంది. బాధ్యతారహితాన్ని ప్రోత్సహించే విధంగా మాట్లాడడం రాష్ట్రానికి దురదృష్టకరమైన విషయంగా భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మేము చెప్పేవి తమ సహచరులుగా యిచ్చే సలహాలుగా గుర్తించి ఆ రకంగా చేస్తే దేశానికి బాగుంటుంది. మీపైన ఒత్తిడిలు వుండవచ్చు. ప్రతివాడు పదవి ఇవ్వమనిరావచ్చు. అప్పుడు నిర్ణయాలు చేయవచ్చు. కాని కారణాలు ఏమైనప్పటికి పరిణామాలు మాత్రం యీ శాసనసభయొక్క బాధ్యతను గుర్తించి చేసినట్లుగా లేదని మనవిచేస్తున్నాను. అందుకనే యీ విమర్శ. ఇన్ని ఆర్డినెన్సులు కట్టకట్టితీసుకురావడానికి భౌతిక కారణాలు లేవు. అనివార్యమైనటువంటి, అనవాయిడబుల్, యిన్‌కెపాసిటిబుల్ పరిస్థితులు వుంటేనే తీసుకురావాలని అందుకనే స్పీకరుగారు ప్రత్యేకంగా రూలింగ్ యిచ్చారు. ఎందుకు పొరపాటు చేశారు? అయితే తప్పకుండా ఆర్డినెన్సును తీసుకురావలసిందేనంటే స్పీకరుగారి రూలింగు దృష్ట్యా చూచినప్పుడు ఒకటి రెండు మూడు ఆర్డినెన్సులు వుంటే అర్థం చేసుకోవచ్చు. తొందరపడ్డామని సమాధానం చెప్పవచ్చు. కాని యిది ఒక రూలు క్రింద మారిపోయింది, యిదొక అలవాటు క్రింద మారిపోయింది, సహజమైనటువంటి పద్ధతి క్రిందమారిపోయింది. ఏమిటీ ప్రతిపక్షాల వారు పదిమంది వుంటారు, వారు చెప్పేదేదో చెబుతారు మనం చేసేది చేస్తామనే పద్ధతి. బాధ్యత మీదే అనడం లేదు, మీ రూలింగు కాంగ్రెస్ పార్టీది, రూలింగు కాంగ్రెస్‌లోయింతమంది ఎం.ఎల్.ఎలు వున్నప్పుడు వారిగౌరవానికి భంగం వాటిల్లినప్పుడు విమర్శించే బాధ్యత వారికిలేదా? వారు తప్పకుండా విమర్శించాలి, అప్పుడు యీప్రజాస్వామ్యం దక్కుతుంది. ఏమైనాసరే,పదవులు యిస్తారని ముఖ్యమంత్రిగారిచుట్టు తిరిగేదే మనపద్ధతి అనుకుంటే ఆ పద్ధతికి డెమొక్రసిని దిగజారిస్తే యిక దీనిని ఆ భగవంతుడేరక్షించాలి, యింక యీ రాష్ట్రాన్ని ఎవరు రక్షించలేరు. ఫండమెంటల్‌గా జ్ఞాపకంచేస్తున్నాను. పార్టీ సమస్యగా పరిష్కారం చేయండి, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయనుకోకండి. జరిగిన పొరపాటుకు కారణం వుంది. నిర్లక్ష్యం, పొరపాటు, బాధ్యతారహితంగా వున్నాయి. ఏ స్థాయిలో ఎవరు ఎంతవరకు కారణమో అందరం ఆత్మపరిశోధన

చేసుకుందాము. చేసుకొని ఇకముందు ఇటువంటి పనులు జరుగకుండా చూచుకోవాలి. ప్రజాస్వామ్య పద్ధతిలోఆర్డినెన్సులకు ప్రత్యేకమైనటువంటిపాత్రవుంది. అనివార్య సందర్భాలలో చేయవలసిన అవసరం వుంటే చేయాలి, కాని దీనిని ఆర్డినెన్సుల రాజ్యంగా చేయడం పనికిరాదు. జరిగింది పొరపాటుఅని గుర్తించి దీనిని సంస్కరించాలని హెచ్చరిక చేస్తున్నాను. ప్రజాస్వామ్యంపట్ల గల బాధ్యతతో చెబుతున్నాను. కార్పొరేషన్సుపెట్టుకుందాము. మేముమంత్రులైతే మా పార్టీ ఆదర్శాలకు మీ పార్టీ ఆదేశాలకు పొంతన వుండదు. ప్రజాస్వామ్య పద్ధతులను దిగజార్చినందుకు విమర్శిస్తూ ఆర్డినెన్సులు తీసుకురావడములో పొరపాటు జరిగిందని తెలుసుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే ఆత్మ విమర్శ చేసుకునేపద్ధతి ఏ మూలనుండి అయినా వస్తే సంతోషిస్తామనిచెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అధ్యక్షమహాశయా! చాలా కాలానికి అసెంబ్లీలో మాట్లాడే అదృష్టం మళ్ళీ దొరికింది. ఓంకార్‌గారు, రాజేశ్వరరావుగారు తదితర పెద్దలు సైద్ధాంతిక మరియు ప్రజాస్వామ్య సిద్ధాంతాలను కాపాడుకునే పద్ధతిలో ఒక నిర్మాణాత్మకమైనటువంటి విమర్శ చేశారు. ప్రభుత్వ పార్టీవారు ప్రతి పక్షాలు చేసే కనస్ట్రక్టివ్ క్రిటిసిజమ్‌ను అయినా ఎడాప్ట్ చేసుకోవాలి. లేకపోతే ప్రజాస్వామ్యం నశిస్తుంది. ప్రజాస్వామ్య మనుగడకే అంటే రూలింగు పార్టీకే ప్రమాదం ఏర్పడుతున్నదని మనవి చేస్తున్నాను. రూలింగు పార్టీ మనుగడ చాలా ప్రమాద అవస్థలో వుంది. ఇక్కడి నుండి ఢిల్లీ వరకు ప్రమాదావస్థలో వుంది. ఎప్పుడు ఏమి అవుతుందో ఏ పరిస్థితుల్లో వుంటామో తెలియకుండా వున్నాము. అంజయ్యగారు రేపు వుంటారో పోతారో చెప్పడానికి లేదు.

శ్రీ ఆర్. ఎం. మనోహర్ :— మీరు అది చెప్పడానికి వీలు లేదు. వారు ఉంటారు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— కాంగ్రెసు (ఐ) ఎం. ఎల్. ఎ. ల అందరి చేత అనిపించండి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అందరిని లేచి చెప్పమనండి.

మిష్టరు డిప్యూటీ స్పీకరు :— ఎవరికి వారు లేచి మాట్లాడడం సాంప్రదాయం కాదు.

శ్రీ ఆర్. ఎం. మనోహర్ :— వారు అట్లా చెప్పడం పొరపాటు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— మనోహర్ గారికి కెమికల్ ఫర్టిలైజర్స్ కార్పొరేషను ఇచ్చారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— ఆ విషయం నాకు తెలియదు. స్తోమత వుండేవారికి యిస్తే పర్వాలేదు. అంజయ్యగారు 33 ఫర్మానాలు జారీ చేశారు. ఫర్మానా అంటే నైజాంలాంటి రాజరిక అధికారం గలవారు యిచ్చే ఆర్డర్లు. రాజేశ్వరరావుగారి టర్మినాలజీలో వారు ఇప్పుడు రాజరికం చేస్తున్నారు తప్ప వేరే ఏమీ లేదు. ప్రజాస్వామానికి అవసాన దశ. దానిని మీరు గ్రహించాలి. 33 ఆర్డినెన్సులు తీసుకువచ్చే అవసరం ఏమి ఏర్పడింది ? ఏమీ లేదు. టెక్నికల్‌గా వారు ఆర్డినెన్సులు చేయవచ్చు కానిస్టిట్యూషనులో ప్రొవిజను వుంది. కాని రాజకీయపరంగా ఆలోచిస్తే, నీతిపరంగా ఆలోచిస్తే, అడ్మినిస్ట్రేటివ్ దృష్ట్యా ఆలోచిస్తే, ప్రజాస్వామ్య సిద్ధాంతాలపరంగా ఆలోచిస్తే మీకు అధికారం లేదని మనవి చేస్తున్నాను. అందుకే యిప్పటికైనా దీనిని తుదముట్టించాలి. స్పీకర్సు కాన్ఫరెన్సులో ఆర్డినెన్సులకు వ్యతిరేకంగా సెలవిచ్చారు. అది మంచి పద్ధతి కాదు. దాని వల్ల ప్రజాస్వామ్య మనుగడ వుండదనే గుణపాఠం నేర్చుకోవాలి. కుక్క తోక వంకరగానే వుంది. చక్కగా చేసే ప్రయత్నం మేము చేస్తున్నాము. పదేపదే ఎందుకు చెబుతున్నారంటున్నారు. మీరు చక్కబడినప్పుడు రేపు చెప్పవలసిన అవసరం రాదు.

శ్రీ టి. అంజయ్య :— కుక్కతోక వంకరవుంటే మళ్లీ యిప్పుడెందుకు చెబుతున్నారు. నక్క తోక గురించి చెప్పమనండి. అవసరమున్నప్పుడే ఆర్డినెన్సులు తీసుకువస్తామని మొదటే చెప్పాను. ఈ ఆర్డినెన్సులు రైట్సు కర్టైల్ చేయడానికి కాదు, స్టెబిలైజు చేయడానికి అని చెప్పాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— 30 ఏండ్ల నుండి చక్కబడుతలేదని ఆ పదం వుపయోగించాను. అన్ని ఆర్డినెన్సులు ఎందుకు ? మీ పార్టీలో అందరు గుర్తించారు. ఒక మనిషికి ఒక పదవి చాలు అని మొన్న వచ్చిన కొత్త యువరాజుగారు సెలవిచ్చారు. కొత్త యువరాజు అంటే ఎవరో మీకు అర్థం అయి వుంటుంది. దానిని క్రియారూపంలో పెట్టండి. ఒక మనిషికి ఒక పదవి చాలు అని చెప్పినట్లుగా పత్రికలలో వచ్చింది. వెనుకటి జిల్లా పరిషత్తు యాక్టు వుంది. సీనియర్ సమితి ప్రెసిడెంటుగా అనుభవమున్న శ్రీనివాసులురెడ్డిగారికి తెలుసు. ఎం.ఎల్.ఎ., ఎం.ఎల్.సి., జిల్లా పరిషత్తు చైర్మన్ కాకపోతే ఏమిటీ నష్టం? దానిని అమెండు చేయవలసిన అవసరం ఏమివచ్చింది? అసలు ఈ ఆర్డినెన్సు, ఈ అమెండుమెంట్సు అవసరం లేదని మనవి చేస్తున్నాను, ఈ కార్పొరేషన్సులో జరిగే ఖర్చు అంతా దుబారాఖర్చే. కార్పొరేషన్సు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వాటిని ఏమీకంట్రోలు చేయడంలేదు. అసలు ఆ కార్పొరేషన్సులో పని చేస్తున్న చైర్మన్లకు, మేనేజింగు డైరక్టర్లకు సంబంధాలు బాగా ఉన్నాయని చెప్పండి. ఆ విధంగా ఏ ఒక్క కార్పొరేషనులో అయినా సంబంధాలు బాగున్నాయని చెప్పగలరా ? రోజూ పత్రికలలో వస్తున్నాయి. చైర్మన్ల, మేనేజింగు డైరక్టర్ల గొడవలు, కొట్లాటలు పత్రికలలో వస్తున్నాయి.

కార్పొరేషన్సు ఈ విధంగా దిగజారిపోతున్నాయి. వాటిని ఏ విధంగా సరిచేస్తారు? ఈ కార్పొరేషన్సును కంట్రోలు చేయడానికి లెజిస్లేటివ్ బాడీని పెట్టండి. లేక పోతే చీఫ్ మినిస్టరుగారు ఏమీ చేయలేరు. చాలామంది శాసనసభ్యులు ముఖ్య మంత్రిని బెదిరిస్తున్నారు ఏదో ఒక చైర్మన్ పదవి ఇమ్మని. ఆ విధంగా 10, 20 మంది బెదిరించి కార్పొరేషన్ చైర్మన్లు అయ్యారు.

శ్రీ టి. అంజయ్య :— అపోజిషనువాళ్లు అడగకముందే నేను ఆఫర్ చేశాను కాని వారు ఒప్పుకోలేదు. మా పార్టీవారు ప్రెషర్‌చేస్తే స్థానానికాదు పార్టీవాళ్ళకు ఇవ్వవలసి ఉంటుంది. ఇండస్ట్రీస్ అన్నీ ప్రాఫిట్సులో నడవాలి. ఈ కార్పొరేషన్సును కంట్రోలు చేయడానికి అపోజిషను వారందరినీ వేసి ఒక బ్యూరో వేయబోతున్నాము.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— ఎగ్జిక్యూటివ్, జుడీషియరీ, లెజిస్లేచరును ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాయి. ఎట్లాగైతే కాంగ్రెస్‌పార్టీ శాసన సభ్యులు శ్రీ అంజయ్యగారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారో ఆ విధంగా ఎగ్జిక్యూటివ్ మిగిలిన రెండు వింగులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నది. శ్రీ అంజయ్యగారు మాకు చాలా కాలంగా పరిచయం. కాని ఆయన చేతులలో ఏమీ లేదు. ఢిల్లీలో ఉన్న మహారాణిగారు ఆర్డర్లు జారీ చేస్తున్నారు. దానివల్ల చాలా రాష్ట్రాలు ఇబ్బంది పడుతున్నాయి. ఈనాడు కేరళలో జరిగిందేమిటి ? రాష్ట్రాలలో అడ్మినిస్ట్రేషను జరగకుండా చేస్తున్నారు. అసలు లా అండ్ ఆర్డరు ఎక్కడ ఉంది. దానికి కారణమేమిటి ? ఢిల్లీలో ఉన్నటువంటి మహారాణి ఈ దేశానికి ముప్పు. ఈ కార్పొరేషన్సును కంట్రోలు చేయడానికి లెజిస్లేటివ్ బాడీని ఒకటి ఏర్పాటు చేయాలి. దీనిని గ్రహించి ఇప్పటికైనా పరిపాలన సక్రమంగా చేయాలి. శ్రీ అంజయ్యగారు 10 కాలాలపాటు ఉండాలి. కాని ఆయన ఉండడానికి వీలులేకుండా చేస్తున్నారు. కోటానుకోట్లు తిన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అంతూలేను ఏమీ చేయడం లేదు. ఇక్కడ శ్రీ అంజయ్యగారు తిన్నారని కొంతమంది అంటున్నారు. తినలేదని కొంతమంది అంటున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— శ్రీ అంతూలే గురించి, ఢిల్లీలోని వారిగురించి ప్రస్తావించడం న్యాయం కాదు. మీరు అలా చేయడం కూడా న్యాయం కాదు. సబ్జక్టుకు కన్‌ఫైన్ అయితే బాగుంటుంది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— ఎగ్జిక్యూటివ్ లెజిస్లేచర్ అండ్ జుడీషియరిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నదని చెప్పటం రిలవెంటు కాదని ఏలాగంటారు ? ఈ విధంగా 30 సంవత్సరాల నుంచి ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఆర్డినెన్సు చేసే అధికారం ఈ ప్రభుత్వానికి లేదని ఘంటాపథంగా చెబుతూ సెలవు తీసుకొం టున్నాను.

శ్రీ ఎస్. చంద్రమౌళి(చీరాల):— అసెంబ్లీని సమావేశ పరచడానికి అవకాశం లేనటువంటి పరిస్థితులలో, అత్యవసర పరిస్థితులలో ఆర్డినెన్సు చేయు డానికి ఆ ప్రొవిజను కల్పించారు. కాని ఇక్కడ అధికార పక్షం వారు 33 ఆర్డినెన్సులను విడుదల చేసారు. ఆ విధంగా సభను, ప్రజలను అగౌరవ పరిచా రని నా ఉద్దేశం. అధికార పక్షంలో ఉన్న శాసన సభ్యునికి ఏదో పదవి ఇచ్చి స్టెబిలైజ్డు గవర్నమెంటును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పడం భావ్యం కాదు. ఏదో విధంగా వారికి అధికారం కల్పిస్తే స్టెబిలైజ్డ్ గవర్న మెంటుగా ఉంటుందని అనుకోవడం పొరపాటు. ప్రతిపక్షం సహాయం లేనిదే ప్రభుత్వం ఏమీ చేయలేదు. ముఖ్యమంత్రి గారు ఆర్డినెన్సును తయారుచేసే ఫ్యాక్టరీని ఏర్పాటుచేసారేమోననిపిస్తుంది. ఈ ఆర్డినెన్సు తయారుచేసే ఫాక్టరీని చూడడానికి కొత్త కార్పోరేషను ఏర్పాటు చేస్తారేమో తెలియదు.

శ్రీ టి. అంజయ్య:— దేశంలో ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు ఎన్నో ఉన్నాయి.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఆ ఆర్డినెన్సు ఫ్యాక్టరీస్‌లో ఆయుధాలు తయారు చేస్తూ ఉంటే మీరు కాగితాలను తయారుచేస్తున్నారు.

శ్రీ ఎస్. చంద్రమౌళి: — ఇకముందు అయినా ఈ విధంగా ఆర్డినెన్సు తీసుకొని రామని హామీ ఇస్తే బాగుటుంది. ఆ విధంగా హామీ ఇవ్వకపోతే ఈ మంత్రివర్గం రాజీనామా చేయాలి. ఆ విధంగా చేస్తే ప్రజలు హర్షిస్తారు.

శ్రీ పూల సుబ్బయ్య :- నేను ఒక పాయింటు చెప్పదలచాను. ఎం.ఎల్.ఏ., ఎం.ఎల్.సి., వీళ్లు. వీళ్ళ పదవులుగాక కార్పొరేషనులలో ఉండే చైర్మన్ పదవులు కూడా నిర్వహించాలి. నిర్వహిస్తే వారికి డిస్‌క్వాలిఫికేషన్ లేదు అనేది ఇందులో ప్రధానమైన విషయం. మనం అంతా తాపీగా ఆలోచన చేయవలసినది ఏమిటంటే ఈ రోజున ఎం. ఎల్. ఎ. అనేది ఇన్‌స్టిట్యూషను అయింది. ఫుల్‌టైము జాబ్ అయినది. ఒక సంస్థగా మారింది. అసెంబ్లీ కాన్‌స్టి ట్యూయన్సీలోని ప్రజలు, ఆ ప్రజల విభిన్నమైన కోరికలు, వాళ్ళ డిమాండ్సుని మనం ఏ విధంగా నెరవేర్చాలి అనేది సమస్యగా తయారు అయింది. అందు వల్ల ఎం.ఎల్.ఏ పదవి హోల్ టైము జాబ్ అయింది. ఈ సమయంలో వారికి కార్పొరేషన్ చైర్మన్‌గాకూడాఇస్తే ఈరెండిటికి న్యాయం చేయగలడా? న్యాయం చేయలేడు. న్యాయం చేకూరదు. తరువాత కార్పొరేషనులో విభిన్నమైన సమస్యలు వస్తాయి. ఒకసారి ఇక్కడ వచ్చిన సమస్యలు అక్కడ కూడా వచ్చి దానికి సమాధానం చెప్పలేని పరిస్థితులో ఉంటాడు ఎం. ఎల్ .ఏ. అక్కడ ఎం.ఎల్.ఏ చైర్మన్‌గా ఉంటాడు. అక్కడ పదవి నిర్వహించే దానికి నిధులు వున్నాయా ? నిధులు లేవు. అంటే అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అక్కడ డబ్బులు లేకుండా ఒక చైర్మన్‌ని దానికి సంబంధించిన సిబ్బంది మాత్రమే పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతోంది. ఇల్లాంటి విషయాన్ని మనం అసెంబ్లీలో చర్చించుకోవచ్చు. ఇటువంటి ధోరణి

ఆర్డినెన్సు ద్వారా తీసుకురావలసినది కాదు. ఇట్లా ఆర్డినెన్సు తీసుకురావడం ద్వారా మిస్ యూజ్ ఆఫ్ పొలిటికల్ పవర్ ఎబ్యూజ్ ఆఫ్ పవర్ వెస్టెడ్ ఇన్ దెమ్. వారికి ఉండే అధికారాన్ని దుర్వినియోగం చేయడం. అందువల్ల అట్లాంటిది జరుగకుండా వీరు అధికారాన్ని సక్రమంగా పరిపాలన కొనసాగించే దానికి ఎం. ఎల్. ఏ. ఎం.ఎల్.ఏ పదవినే నిర్వహించేటట్లు చేస్తే న్యాయంగా ఉంటుంది. ఇది ప్రజాస్వామ్య సంరక్షణకు ఎంతైనా ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— అధ్యక్షా! ఎక్కువగా రాజకీయమైనటువంటి ఉపన్యాసాలే ఇవ్వడం జరిగింది గాని దురదృష్టవశాత్తు అసలు సమస్యను పెడత్రోవను పెట్టాము అని చెప్పేదానికి విచారిస్తున్నాను. మొదట ఆర్డినెన్సు ఇవ్వడం న్యాయమా కాదా ఇచ్చే అధికారం ఉందా లేదా అని. ఆర్డినెన్సు ఇచ్చే అధికారం ఉంది అనేది నిర్వివాదం. అధికారం ఉంది. అధికారాన్ని దుర్వినియోగం చేశారు అన్నారు. ప్రజలకు హాని కలిగింది అన్నారు. వీటికి నేను చెప్పవలసిన అవసరం ఉంది. లేని అధికారాన్ని వినియోగించడంగాని, ఉన్న అధికారాన్ని దుర్వినియోగంచేయడం గాని జరిగిందా ? ఆర్డినెన్సు అంటే ఏదో నియంత ఇచ్చే ఫర్మానా అనే భావము ప్రజలకు కలిగిస్తున్నారు. అది సరి అయినది కాదు. ప్రజాస్వామ్యంలో లెజిస్లేచర్ సక్సెస్‌ఫుల్‌గా నడవాలి అంటే మెనోవర్‌బిలిటీ డైనమిజమ్ కావాలి అనే ఉద్దేశంతోనే ఆర్టికల్ 213 రాజ్యాంగంలో పెట్టారు. ప్రతి ఒక శాసనములో కూడా శాసనము చేసిన తరువాత అది అమలు జరిపే దాంట్లో వచ్చే సాధకబాధకాలు అనుభవాలు దృష్టిలో పెట్టుకుని రూల్సు రూపొందించే అధికారం ప్రభుత్వానికి ఇస్తున్నాము. శాసనాన్ని చేసిన తదుపరి కూడా అమలు జరిపేప్పుడు వచ్చే సాధక బాధకాలను అధిగమించి దానిని అమలుచేసే బాధ్యత శాసనసభ ప్రభుత్వానికి ఇస్తూ ఉంది. ఆర్డినెన్సును ఇచ్చే అధికారం చాలాఅవసరం. ప్రజాస్వామ్య మనుగడకే అది చాలాముఖ్యం. ఇక ఏది అత్యవసర పరిస్థితి ఏది కాదు అనేది ఎప్పటికీ కూడా వివాదగ్రస్తముగానే ఉంటుంది. మేము అత్యవసర పరిస్థితి ఉంది అంటే వారు కాదు అంటారు. వారు అత్యవసరం ఉంది అంటే మేము కాదుఅంటాము. ఎమర్జన్సీ అని చెప్పలేదు. ఇమీడియట్ ఏక్షన్ ఈజ్ నెససరీ, గవర్నమెంట్ ఈజ్ శాటిస్‌ఫైడు అనే పదాలను మాత్రమే ఉపయోగించారు. అది అవసరమైన సందర్భంలోనే చేస్తున్నాము. ఆర్టికిల్ 213 నే ఎటాక్ చేస్తాము, మీకు అధికారము లేదు అనడం సరి అయిన వాదము కాదు. ఇక రెండవది అధికారాన్ని దుర్వినియోగం చేశాము అనేది. దీని వల్ల ఎవరికి నష్టము కలిగింది? ఎవరు కష్టపడ్డారు ? ఎక్కడ ధర్మం తప్పింది? మీరు అంతంత దీర్ఘ ఉపన్యాసాలు చెప్పారు. ఎవరికి కష్టము కలిగింది అని ఎవరు చెప్పలేదు. ఎవరికి నష్టము కలిగింది ?

శ్రీ ఎస్.జైపాల్‌రెడ్డి :— డిగ్నిటీ ఆఫ్ ది హవునుకి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— డిగ్నిటీ ఆఫ్ ది హవుసు కాక ప్రజాస్వామ్యానికి మాత్రము ఎలాంటి నష్టము గాని కష్టముగానీ జంగలేదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— హవుసు అంటే హవుసు రిప్రజెంట్సు పీపుల్.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— రెండు నిముషాలు కూడా నన్ను మాట్లాడ నీయలేని వాడివి నీవు డిగ్నిటీ ఆఫ్ ది హవుసుని ఎట్లా రక్షిస్తావయ్యా ? ఎవరికి ఏ జాతికి ఎప్పుడు ఏ విధమైన నష్టము కలిగింది, అనేది చెప్పకుండా డిగ్నిటీ ఆఫ్ ది హవుసుకి భంగం అని అంటున్నారు. కనుక దానినిబట్టి తెలిసిపోతుంది ఇది వాదన కొరకే చేసినది తప్ప ఆ వాదనలో సత్తా లేదని. దీనిని ఉపసంహ రించుకోమని కోరుచున్నాను.

గౌరవ సభ్యులు ఈ బిల్లుని పూర్తిగా అపార్థము చేసుకున్నారు. శాసన సభ్యులకు కార్పొరేషనులు ఇచ్చే నిమిత్తమే పదవీకాంక్షను తీర్చే నిమిత్తమే ఈ ఆర్డినెన్సును తీసుకువచ్చారు అని చెప్పడం ఇప్పుడు డిగ్నిటీ ఆఫ్ ది హవుస్ తప్ప ఏమి దెబ్బ తినలేదు అని చెప్పడాన్ని బట్టి సముచితంగా లేదు అని అర్థమవుతోంది. శాసన సభ్యుడుగా ఉన్నటువంటి వాడు ఇతర ఎలక్టివ్ పోస్టుగాని ఇతర హానరరీ పోస్టుగాని నిర్వహించే దానికి వారికి హక్కు ఉందా లేదా అది ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అవుతుందా ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్‌కి నిర్వచనం ఏమిటి అనే దానికి సుప్రీమ్ కోర్టు చాలసార్లు తీర్మానం చేసింది. ఎలెక్టెడ్ పోస్టులో ఉన్నంతమాత్రాన హానరోరియమ్ డ్రా చేసినంత మాత్రాన అది ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కాదు అని సుప్రీమ్ కోర్టు తీర్మానం చేసింది.

12-30 p.m. అయితే యీ ఆనరోరియం అనే పదానికి అర్థం యేమిటి ? ఎంతవరకు తీసుకుంటే ఆనరోరియం, ఎంతవరకు తీసుకుంటే ఆనరోరియం కాదు అనేది కూడా ఒక మీమాంస వచ్చింది. దానిని గురించి సందేహాలు బయలుదేరినాయి. అంతేకాకుండా ఒక జిల్లా పరిషత్తు కాని, ఒక మున్సిపల్ కార్పొరేషన్‌కు కాని యేదైనా యీ ఎం. ఎల్. ఏ గారు ఛైర్మన్‌గా ఎలక్ట్ అయినటువంటి లేక సభ్యులుగా ఎలక్ట్ అయినటువంటి వారికి యిచ్చినటువంటి డబ్బు అది ప్రభుత్వ డబ్బు కాదు కదా అది కార్పొరేషన్ డబ్బు, జిల్లాపరిషత్తు డబ్బు కనుక అది ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కాదనేది వారు యెంత యిచ్చినా కాని చెల్లు తుంది అనే వాదన ఒకటి ఉంది. అయితే దీనికి ప్రతివాదన యేమిటంటే యీ మున్సిపాలిటీలకు, జిల్లాపరిషత్తులకు యిచ్చే డబ్బు ప్రభుత్వ డబ్బు కనుక చాలా సార్లు గ్రాంట్ల మూలంగా యీమున్సిపాలిటీస్‌కు కార్పొరేషన్‌కు జిల్లాపరిషత్తులకు వీటన్నిటికి కూడా ప్రభుత్వ డబ్బు వస్తుంది కనుక ఆ యిచ్చే డబ్బు కూడా ప్రభుత్వ డబ్బు కనుక ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అవుతుందనేది యీ వాదోపవాదాలు వచ్చినాయి వీటిని లా డిపార్టుమెంటుకు రిఫర్ చేస్తే యిప్పుడు యివన్నీ కూడా యీ ఆనరోరియం యిచ్చినంతమాత్రాన అది

ఆఫీస్ ఆఫ్ ది ప్రాఫిట్ కాదు ఈ ఎం.ఎల్.ఏలు ఈ పదవులను నిర్వర్తించేదానికి వారికి హక్కు లేదు. దానిలో యెటువంటి భంగంలేదు. ఆ శాసనసభ సభ్యత్వం యీ ఛైర్మన్‌షిప్‌లు అన్నీ తీసుకోవచ్చునని అనరోరియం తీసుకున్నంత మాత్రాన యెటువంటి డిస్‌క్వాలిఫికేషన్ ఉండబోదు అని లా డిపార్టుమెంటు తీర్మానం చేసింది. ఆ ఒపీనియన్ యిచ్చింది. అయితే దానిని లా డిపార్టు మెంటు ఒపీనియన్ యిచ్చినప్పుడు జి. ఏ. డి.లో కాని యితరత్రా కాని కొన్ని సందేహాలు వచ్చాయి. ఈ అనరోరియం యిచ్చేప్పుడు యెంత యివ్వాలి? అనేది నిర్దుష్టంగా తేల్చేదానికి కష్టంగా ఉంటుంది. అందువల్ల మావారు ఏమన్నారంటే "The issue was discussed further at a meeting in my(Chief Secretary) room the Secretary, law, Secretary, Legislature and Secretary, Political. It was felt that the view the Secretary, Law has enumerated in the above note canbe accepted which would mean that even if the appiontment is questioned, it could be defended. However, to be on the safer side it was felt desirable to include all posts of Chairmen of Corporations and Committees where Legislators have been appointed in the schedule of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953". లా డిపార్టుమెంటువారు శుభ్రంగా వారి ఒపీనియన్‌ను యిచ్చినప్పుడు యిది యెంతవరకు సందేహాస్పదంగా ఉంటుంది. అనరోరియం అంటే యెంతవరకు అనరోరియం యెంత వరకు అనరోరియం కాదన్నది సుప్రీంకోర్టు తీర్మానములో యింకా ప్రస్ఫుటపడినందువల్ల మనము దీనిలో చేర్చాలనే ఉద్దేశ్యంతో దీనిని చేర్చినాము. లేక పోతే యిది యీనాడు వారికి ఉద్యోగాలు కల్పించే అవసరం కోసం చేసినదికాదు. ఇంకా చట్టంలో యీనాడు సవరణ చేస్తూ ఉంటే 51నుంచి 76 వరకు కొన్ని కొత్తవి చేర్చినాము. అయితే గౌరవసభ్యులను ప్రార్థించేదేమిటంటే షెడ్యూల్డ్‌లో ఉన్నటువంటి యిదివరకు మనము చేర్చిన జాబితాను తీసుకొని ఆ జాబితాతో పోల్చి చూచుకున్నప్పటికి యీనాడు మనము చేర్చేటటువంటివి చాలావరకు ఎలక్టివ్‌పోస్ట్స్-కోఆపరేటివ్ సొసైటీస్‌కు ఎలక్ట్ అయ్యేటటువంటివారిని జిల్లాపరిషత్తులకు, సమితులకు ఎలక్ట్ అయినవారిని తర్వాత మున్సిపల్ కార్పొరేషన్‌కు, మున్సిపాలిటీలకు ఎలక్ట్ అయినటువంటి వారిని కాక కొంత మందిని చేర్చినాము. అయితే తమరు దయచేసి యీ లిస్ట్‌లో ఉన్నటువంటి 1 టు 155 చూడండి యిదివరకు మనము చేర్చినటువంటివి. I will just read a few of them.

"10-A. The office of i) a Government Pleader or a Public Prosecutor; ii) a Standing Counsel appointed by the Government for being engaged by a charitable or religious institution;

11. Office of Village official or watandar, viz., Patel, Patwari, Deshmukh, Deshpandya or Hissedar in such watan who is not himself performing any service connected with the office.

12. A person drawing his service pension, political pension or grant, mansab, charitable grant. . అవి యిప్పటికి పాస్ చేసి కూడా 10 సంవత్సరములకు పైన అవుతుంది.

శ్రీ ఎం.వెంకయ్యనాయుడు:- వగైరా, వగైరా అనండి..

శ్రీ ఇ. అయ్యప్పరెడ్డి:- వగైరా వగైరా అనుకుంటే టొబాకో చైర్మన్‌కు కూడా పెట్టినాము. ఇంకా చాలాచాలా పెద్దపెద్ద పదవులకుకూడా పెట్టినాము. ఇప్పుడు మేము చేర్చుకున్నటువంటివి యిదే సేమ్ క్లెసిఫికేషన్ వచ్చేటటువంటివి కనుక ఆర్టికల్ 14 యిప్పుడు చేర్చేటటువంటివికూడా ఒకటి ఆ క్లెసిఫికేషన్‌కువస్తుంది. డిస్క్రిమినేట్ చేసే పద్ధతిలో కాకుండా వీటన్నిటిని కూడా అదేవాటిలో చేర్చటం జరిగింది. అందువల్ల యిది కొత్తదికాదు. అందువల్ల యీ ఆర్డినెన్స్ పాస్‌చేయ వలసిన అగత్యం యెందుకు వచ్చిందంటే రేపు శాసనసభ్యులు కంటెస్ట్‌చేసేదానికి కంటెస్ట్‌చేస్తే మేము డిస్‌క్వాలిఫికేషన్‌కుయిన్‌కర్ అవుతాము అనేటటువంటి సందేహాలు నివారణచేయడంకోసం యీ ఆర్డినెన్స్ పాస్ చేయవలసిన అగత్యంఉంది. శాసన సభ్యుల స్థాయికి సంబంధించినంతవరకు శాసన సభ్యులుగా ఉన్నటువంటివారు యిది హోల్‌టైమ్ వర్క్ అయిపోయింది. అందువల్ల వీరు యితర పనులు యేవీ తీసుకోరాదని అన్నారు. అది వారివ్యక్తిగతమైన వాదన అనుకుంటాను. అందువల్ల నేను ఏకీభవించలేకపోతున్నాను. ఇప్పుడు ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి కార్యకలాపాలు శాసనసభ్యుని దేనిలోనికి రాకూడదని యే ఎలక్టివ్ పోస్ట్‌కు రాకూడదనియే. ఎలక్టివ్‌పోస్టుకు రాకూడదని శాసన సభ్యత్వం తప్ప దేనికి రాకూడదనేది సంఘానికి దేశానికి మంచిదికాదు. ఎందుచేతనంటే శాసనసభకు ఎలక్ట్ అయినంత మాత్రాన యింకా యితర పదవులు ఆనరోరియం జాబ్స్ యేవీ నిర్వర్తించకూడదనే నిషేధం మనము పెడితే we may not be able to attract best talent to the Legislative Assembly and the Legislature. ఎవరో కేవలం యితరత్రా యేమైనాకాని పెద్దపెద్ద కార్పొరేషన్‌లు నిర్వర్తించే అనుభవజ్ఞులు అయినవారు శాసన సభకురాకూడదని నిషేధించడం సముచితంకాదు. కాబట్టి కొందరు టెక్నొక్రెట్‌గా ఉంటారు. వారుకూడా శాసన సభ్యులుగా ఉండటం అవసరం. శాసన సభ్యులుకూడా యితరత్రా అనుభవాన్ని గడించడం అవసరం. మనము చాలాచాలా కమిటీలు వేసుకున్నాము. హవుస్ కమిటీనివేసుకున్నాము. మొట్టమొదట 4 కమిటీలు ఉంటే యిప్పుడు 15కమిటీలు వేసుకున్నాము. పోయినసారి బడ్జెట్టు సెషన్‌లో అపోజిషన్‌సభ్యులు మాకు కమిటీలలో స్థానం లేదనిఅంటే రూల్సును అమెండ్‌చేసి కాని గౌరవ సభ్యులకు స్థానం ఉండే పద్ధతులలో మనముచేసుకుంటూ వచ్చినాము. అందువల్లశాసనసభ్యులకు పదవులు వచ్చినాయి. శాసన సభ్యులు కమిటీ సభ్యులు కావడం టి.ఎ.డి.ఏలు తీసుకోనేదానికోసం కమిటీ మెంబర్స్ అవుతున్నార్లనేది అఫీషియల్స్ కొంత విమర్శచేయడం జరిగింది. దానితోపాటు మనము కూడా స్వంత విమర్శలు చేసుకోవడం శాసన సభ్యులయినవారు కార్పొరేషన్‌కుఉండరాదని చైర్మన్‌గా

ఎలక్ట్ కారాదు, జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఎలక్ట్ కాకూడదనే నిషేధం దేశానికి శ్రేయస్కరం కాదు. అందువల్ల యిది చాలా అవసరం. ఈ షెడ్యూల్ యిటు వంటి సందేహ నివృత్తికి వారిని అందరిని కూడా శాసన సభ్యత్వంతోపాటు యితర బాధ్యతలు యిచ్చేపద్ధతిని మనము ప్రవేశపెట్టినాము. ఇది సర్వత్రా ఉంది. ఇది మన రాష్ట్రానికే పరిమితంకాదు. అంతటా అన్నిచోట్ల ఉంది. ఒక మాట చెప్పి విరమిస్తాను. ఇదేదో ఒక కాంగ్రెసు -ఐ పార్టీవారికోసం ఉద్దేశింపబడింది, వారికి యేవో పదవులు యిచ్చేదానికి చేస్తున్నారని వారు అంటున్నారు. ఈ దేశంలో ఏ పార్టీ అయినాకాని వారియొక్క పార్టీ సభ్యులయొక్క మంచిచెడ్డలు చూసి పరిరక్షించేదానికి మొదట దానిని నిర్దేశించింనంటే అది సి.పి.ఎం. పార్టీ,సి.పి.ఐ పార్టీ. కేరళలో అయితేనేమి సాధారణపార్టీమెంబరుకు కూడా ఒకస్థానాన్ని గ్రామ స్థాయిలో కాని తాలూకా స్థాయిలో కాని ప్రతి ఒకదానిలో కల్పించడం అనేది తప్పుఅనికాదు. వారు కల్పించిన వాన్ని నేను విమర్శించడం కాదు. ఏ పార్టీఅయినా ఆ పార్టీ యొక్క స్టెబిలిటీని చూచుకోనే దానికి పరిరక్షించుకునేదానికి చేసే కార్యక్రమమే. అయితే అంత దూరము కూడా పోలేదు. వాస్తవానికి చెప్పాలంటే కాంగ్రెసు-ఐ పార్టీ తన కాడర్లను గాని, వార్డ్సునుగాని సక్రమంగా చూడడంలేదనే అపనిందలు ఎక్కువగా వస్తున్నవి. కేవలము మీ పార్టీ కోసము చేస్తున్నాము అని అంటున్నారు. ఆ విధంగా విమర్శించేదానికి ముందుగా మీ పార్టీ ఏమిచేస్తున్నాదో ఒకసారి పర్యావలోకంచేస్తే బాగుంటుంది. ఈ బిల్లులో ఏ రాజకీయమైన దురుద్దేశ్యమూ లేదు. దీనిని అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:-వివాదంవల్ల ఒకటి నిర్వచనం దగ్గర వస్తుంది. రాజ్యాంగచట్టాలను గురించి మాట్లాడుతున్నపుడు దానికి సంబంధించిన బాడీ బాడీయొక్క ఎగ్జిస్టెన్స్‌కు, వాటియొక్క ఫంక్షన్‌కు నష్టము వస్తుందా లేదా అనేది ఆర్డినెన్స్ జారీ చేయాలనేది. "ద్రౌపది వస్త్రాపహరణం"లాగా అది లెజిస్లేచరు అధికారాలను లాగేస్తున్నారు. దానిని అగౌరవపరుస్తున్నారు. అవమానపరుస్తున్నారు. కాబట్టి భవిష్యత్తులోనైనా పాటించండని అంటున్నాము. రెండవది కార్పొరేషన్ విషయంలో మీరు చేర్చినదానిలో గౌరవనీయులైన న్యాయశాఖ మంత్రియొక్క అభిప్రాయంతోటి, అభిప్రాయంఅంటే పూర్తికాలేదు. నేను అర్థము చేసుకొన్నది ఆ సెంటిమెంట్స్‌తోపూర్తిగా ఏకీభవిస్తున్నాను. అనవసరమైన, పనికిరాని అనేకం ఇదివరకు ఎన్నో పెట్టారు. ఆనాడు కూడా ప్రతిపక్షంలో వున్నవారు వ్యతిరేకించారు. అయినా మెజారిటీవుందికాబట్టిపెట్టారు. అంతకన్నా అన్యాయమైనది ఇపుడు పెడుతున్నారు. అది కొనసాగించవద్దని అంటున్నాను ఎం.ఎల్.ఎ.లు వుండకూడదనే విషయం చూద్దాము. ఆర్టికల్ 191 క్రింద మా పాయింట్ ఏమిటంటే లెజిస్లేచర్ షెడ్యూల్ పెట్టి ఆమోదం తీసుకున్నారు కానీ వున్న ప్రాప్రయిటీ ఏమిటి ? మీకున్న అధికారాన్ని ఎలాగూ వినియోగిస్తున్నారు. ఒకనాటి కాలంలో ఎం.ఎల్.ఎ.లు వుంటే పరవాలేదని అన్న

మీరు, తరువాత మాకు వద్దని సవరణ తీసుకొనివచ్చినవారు మీరే. మరల యిపుడు కావాలన్న సవరణ తీసుకొనివచ్చినవారు మీరే. ఇట్లా ఏ పూట కాపూట స్వంత అవసరం కోసం మార్చడం బాగులేదు. కార్పొరేషన్స్‌ని సృష్టించడం మంచి పద్ధతి కాదని చెబుతున్నాను.

శ్రీ టి. అంజయ్య:— ఓంకార్‌గారు మాట్లాడారు. పర్సనల్‌గా నేను అభిప్రాయపడేది ఏమిటంటే ప్రస్తుత పరిస్థితులలో ఇప్పుడున్న చట్టాలు చాలవు. ఇంకా అవసరమైతే ఆర్డినెన్స్‌లు ఇస్యూ చేయవలసిన అవసరము రావచ్చు. ఎందుకంటే మాటిమాటికి లేబరులోపం అగ్రికల్చరు లేబరు అక్టులోపలకూడా యింకా ఏమైనా ఇంప్రూవ్ చేయాలనుకున్నా 360రోజులు అసెంబ్లీని పెట్టినా చాలదు. ఏదైనా చట్టప్రకారం పెట్టవలసి వుంటుంది. అన్నిటిని డిలిట్ చేయాలనుకుంటే కొన్ని కొత్తగా ఏర్పాటు చేయవలసిన అవసరాలు ఏర్పడతాయి. కార్పొరేషన్స్ చేయాలనుకొన్నప్పుడు ఎన్నో చట్టాలు చేయవలసి వుంటుంది. ఇవన్ని అవసరాలనుబట్టి చేయవలసి వస్తున్నది. ప్రజలకు సకల సౌకర్యాలు చేయాలనుకుంటే వున్న చట్టాలు చాలవు. అన్నిటిని త్వరత్వరగా చేయాలనేదే ప్రభుత్వము యొక్క ఉద్దేశం. అదితప్ప ఎవరినో కర్టెయిల్ చేయాలని గాని, ఎవరి పవర్స్ తీసివేయాలని గాని, ఎవరికైనా ఇబ్బందులు కలుగజేయాలనిగాని ప్రభుత్వ వుద్దేశము కాదు. టాడీటాపర్స్‌కు పూర్తి సౌకర్యాలు కలుగజేయాలనుకుంటే ఎన్నో చట్టాలు చేయవలసి వుంటుంది. అన్నీ వద్దనుకుంటే ఇంట్లో వూరిక కూర్చోవచ్చు. అసెంబ్లీని అగౌరవపరచాలని, అపొజిషన్‌ని ఇన్‌సల్ట్ చేయాలని మా ఉద్దేశమేమీ కాదు. మిమ్ములను కూడా పార్టిసిపేట్ చేయమని అంటున్నాము. మీరు కూడా బాధ్యత తీసుకోండి. జయపాల్‌రెడ్డి గారిని అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీకి చైర్మన్‌గా పదవిని చేపట్టమని అడిగాము. వారు ఒప్పుకోలేదు. జిల్లాపరిషత్తులు, సమితులున్నాయి. మనకు అవసరమయింది ఎలెక్షన్స్ జరుపుకున్నాము. ఎం.ఎల్.ఎ.లకు పదవులు ఇస్తున్నారు, కారులు ఇస్తున్నారు టి.ఎ.లు ఇస్తున్నారు అనేది కాదు. వారు కావాలంటే పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవచ్చు. మనకు ఎన్నో అవసరమైన పరిశ్రమలు రావలసివున్నాయి. టి.ఎ.ల కంటే పరిశ్రమల మీద ఎక్కువ ఆదాయము వచ్చే అవకాశముంది. ఇప్పటివరకు ప్రజాప్రతినిధులకు పరిశ్రమలు అంత సరిగ్గా తెలియదు. వారికి లాభమేమి నష్టమేమి అనేది తెలియును గాని, అడ్మినిస్ట్రేషన్‌లో సామర్థ్యతలేదు. అందుకు తగిన ఎక్స్‌పర్ట్స్ వున్నారు. రిటైర్ అయిన ఇంజినీర్స్ వున్నారు. కాబట్టి అందరూ ఎం.ఎల్.ఎలు వుండడంలేదు. కార్పొరేషన్ ఒక పరిశ్రమ లాంటిది. మనకొక హైదరాబాదుకెమికల్ ఫ్యాక్టరీ వుంది. అందులో ప్రతి సంవత్సరము నష్టము వస్తున్నది. వర్కర్స్ మీద 12లక్షలుజీతాలకుఖర్చుఅవుతున్నది. వట్టివడ్డీ రు.25లక్షలు కడుతున్నారు. ఎం ఎల్.ఎ లను పెట్టడంలో కొంత అర్థముంది. వాళ్లు ప్రతి విషయంలో ముఖాముఖిగా వచ్చి, మంత్రితోనో లేదా ముఖ్యమంత్రితోనో చర్చించి, వెంటనే

సమస్యలను పరిష్కారము చేసుకొంటారు. అదే అధికారులు అంటే ఏ సెక్రటరీనో లేదా డైరక్టరో వచ్చి మమ్ములను కలుసుకోవాలంటే ముందు వారు సి.ఎస్.ను కలిసి పర్మిషన్ తీసుకొని, తరువాత మా వీలునుచూచుకొని, మాతో డిస్కస్ చేయవలసి వుంటుంది. ఇది అంతా డిలే అవుటకు అవకాశముంది. అదే ఎం.ఎల్.ఎ.లు పరిశ్రమలలో గాని, కార్పొరేషన్‌లో గాని వున్నట్లయితేవారికి ఫ్రీడమ్ వుంటుంది. ప్రతి విషయంలో చొరవ వుంటుంది. అందుచే పెట్టడం జరిగింది. ఎం.ఎల్.ఎ.లకు విలువ వుంటుంది. వాళ్ళకు టెక్నికల్ సైడు నాలెడ్జి లేకున్నా. కనీసము లాభము, నష్టము అనేది ఈజీగా తెలుస్తుంది. ఎం.ఎల్.ఎ.లను పెట్టడంవల్ల పరిశ్రమలలోగాని. కార్పొరేషన్స్‌లోగాని జరుగు తీరుతెన్నులు తెలుసుకుంటారు. నాలెడ్జిని పెంచుకోవచ్చు. ఇపుడు అన్ని పరిశ్రమలు నష్టములో నడుస్తున్నవని ఇపుడు నాకు తెలుస్తున్నది. కారణం? ప్రతి విషయంలో తెలుసుకునే బాధ్యత నాకుంది కాబట్టి. అందువల్ల ఎం.ఎల్.ఎ లను ఎంకరేజ్ చేస్తున్నాము. గోవర్ధనరెడ్డిగారు ఏమయినా చెప్పాలంటే నిర్భయంగా చెబుతారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—వారి అనుభవము చెప్పమనండి.

శ్రీ టి. అంజయ్య:— రెడ్ శాండిల్ వుంది. చాలా విలువైన వస్తువు. ఇది ఎంతో స్మగ్లింగ్ జరుగుతున్నదని చెప్పారు. ఎం. ఎల్. ఏలు ప్రజాప్రతినిధులుగా ఉన్నారు కాబట్టి వారు చెప్పిన దానికి ప్రాధాన్యం యివ్వాలి. వారికి ఏమి లాభం ఉన్నది. వారికి లక్షలు, కోట్లు రూపాయలు వస్తున్నాయా? కార్పొరేషన్స్‌లోవారిని ఎందుకు వేస్తున్నామంటే అందులో వారి పార్టిసిపేషన్ అవసరంఉంది కాబట్టి వేస్తున్నాము. ఎన్నో ఇండస్ట్రీస్ లాభంతో నడవాలని చూస్తున్నాము. అందుకోసము కూడా కొన్ని ఆర్డినెన్సులు యిస్తున్నాము. ఇంకా ఎన్నో పనులు చేయాలి. అగ్రికల్చర్ విషయంలో కూడా ఆర్డినెన్సు తీసుకురావాలి. ఇటువంటి అత్యవసరమైన పనులు నిర్వహించవలసి వచ్చినపుడు సంవత్సరానికి 200 రోజులు ఎసంబ్లీని నడవడము కష్టముకదా?

శ్రీ ఎం. ఓంకార్ :—మేము కనీసము సంవత్సరానికి 100 రోజులైనా అసెంబ్లీ సమావేశములు జరపాలి అంటున్నాము.

శ్రీ టి. అంజయ్య :— అట్లా 100 రోజులు తప్పకుండా అసెంబ్లీ సమావేశములు నడపాలనే నా ఉద్దేశ్యము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— 100 రోజులు అసెంబ్లీని నడిపించడానికి వారు (ముఖ్యమంత్రి) వందరోజులు ఉండాలి కదా?

శ్రీ టి. అంజయ్య :— చాలామంది చాలా విషయాలుఅంటారు. నేను 100 రోజులు ఉండనని వ్రాస్తూ ఉంటారు. రోజూ పేపర్లలో పడేది నేనా

చూస్తున్నాను. ఈనాడు పేపరు, ఆంధ్రప్రభ పేపరు అన్నింటినీ చూస్తున్నాను. పేపర్లలో వచ్చేది అంతా పట్టించుకోలేము. కొంతమంది ఇంటరెస్టెడ్ పెర్సన్స్ అట్లా వ్రాయిస్తూ ఉంటారు. దానితో యావత్తూ అయిపోదు. పేపర్లవారే ముఖ్యమంత్రిని చేస్తే మీరూ (డిప్యూటీ స్పీకరు) మేమూ కూడా యిక్కడ ఉండేవారము కాదు. అటువంటి అవసరంలేదు. పేపర్లు అవసరం వుంది. నేను కూడా వర్కింగు క్లాసునుంచి వచ్చాను. అందరూకూడా ఎడ్మినిస్ట్రేషన్ ఎడ్మినిస్ట్రేషన్ అంటున్నారు, అందరి బీద ప్రజలతో మాట్లాడి పనులు చేయకుండా ఉంటే ఎడ్మిస్ట్రేషన్ అవుతుందా ? కలెక్టరే డిసిషన్ ఎడ్మినిస్ట్రేటివ్‌గా తీసుకోవాలి అంటున్నారు. ఈ విషయంలో స్మార్ట్‌నెస్ అనేది వాడుతూ ఉంటారు. ఈ స్మార్ట్‌నెస్ అనేది ఏమిటో నాకు తెలియదు. ఏమయినా ఒక్క సంవత్సరములోనే అన్ని పనులు కావాలంటే అందులో చాలా డిఫికల్‌టిస్ ఉన్నాయి. చట్టాలు చేయాలంటే కూడ చాల డిఫికల్టీస్ ఉన్నాయి. 12 సంవత్సరముల తరువాత పంచాయితీరాజ్ ఎన్నికలు కోసము ఆర్డినెన్సు చేసాము. ఆర్డినెన్సు చేసేటపుడు అపోజిషన్ మెంబర్సు పవర్సు ఏమీ గుంజుకో లేదు. ఎవరినీ సర్వీసు నుంచి తీసివెయ్యలేదు. అగ్రిమెంట్సు ఆపు చేయడానికి ఆర్డినెన్సులు చేయలేదు. ఎస్. ఎం. ఆర్స్‌ను తీసేయడానికి చేయలేదు. తరువాత 100 రోజులు అసెంబ్లీ నడిపించాలంటే ఒప్పుకున్నాను. ఇంకా ఎన్నో ఉన్నాయి ఒప్పుకున్నవి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మేము అబ్జక్షన్స్ పెట్టింది ఆర్డినెన్సులు యిష్యూ చేయకూడదని చెప్పలేదు. మీరు అసెంబ్లీని ఎందుకు సమావేశము పరచలేకపోతున్నారనేది అడుగుచున్నాము.

Sri E. Ayyapu Reddy :—I cannot accept. This is a simple Bill. It must be put to vote. If the debate is allowed, it won't come to an end at all.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అసెంబ్లీ ప్రొసీజరు ఏమిటో మాకు అంతా తెలుసు. మంత్రిగారికి తెలిసినది ఏమిటంటే పార్టీలు మార్చడం పదవులు సంపాయించుకోవడం తెలుసు.

Sri S. Jaipal Reddy :—I am to speak on a point of personal clarification. The Chief Minister was good enough to offer me for becoming a member of the Administrative Reforms Committee. So, I must offer my explanation.

Mr. Deputy Speaker:—If I allow you, I have to allow Mr. Venkaiah Naidu also.

Sri S. Jaipal Reddy :—Therefore I am to make an explanation. It was very good of him to offer. I did not reject it in the spirit of non-cooperation with the Government. But I rejected it because this Committee is making one more attempt to rehabilitate the politicians. The earlier administrative studies were never looked into. Even

those this new Committee does, will meet the same fate. On this ground, I did not accept his offer.

Sri M. Venkaiah Naidu :–I am not having any personal explanation. మేము చెప్పేది ఏమిటంటే అసెంబ్లీ ని సమావేశము చేయకుండా యీ ఆర్డినెన్సులను ఏ అత్యవసర పరిస్థితివచ్చి యిష్యూ చేసారని అడుగుచున్నాను. తరువాత నేను అంటున్నది ఏమిటంటే ఒకమనిషి ఒకపోస్టులో వుండి పనిచేయగలడు గాని రెండు పోస్టులలో చేయలేడుకదా ?

(ఇంటరెప్షన్)

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఇటువంటి వుపన్యాసములు చేస్తూకూర్చుంటే అసెంబ్లీని పనిచేయించలేము. ఇంటరప్షన్స్ అంతా మాకు తెలుసు. ఈ లెవెల్ ఆఫ్ ది డిబేట్ రిలవెన్సీ లేకుండా రిప్లయి టు రిప్లయి యిచ్చుకుంటూపోతే చాలా విచారకరమైన పరిణామాలు సంభవిస్తాయి. ఇట్లా చర్చించుకుంటూపోతే యీ డిబేట్‌కు అంతం లేదు. దీనికి కూడా ఒక ప్రొసీజరు ఉంటే బాగుంటుంది. This type of discussion without following any procedure will not help us.

Sri M. Venkaiah Naidu :—What else he knows. What is this ?

Sri E. Ayyapu Reddy :—I must protest. He must confine himself to the discussion.

Sri M. Venkaiah Naidu :—Because he simply became the Minister he cannot, say this is relevant or that. What is this ?

Sri E. Ayyapu Reddy: —The first and foremost, every word which Mr. Venkaiah Naidu spoke, is carrying an insinuation or a defamatory statement on some body or the other. He can speak relevantly for hours together. But his intention is only to insult the others. Even then there is a limit. He must follow those limitations.

Sri M. Venkaiah Naidu : — You cannot dictate terms. I have got every right.

Sri E. Ayyapu Reddy :— I have also got a right as much as you have.

Sri P. Govardhan Reddy :— This is also to be expunged, Sir.

(No reply)

(Interruptions)

Sri P. Govardhan Reddy :— They must be expunged.

(No reply) 1-00 p.m.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :- ఆర్డినెన్సెస్ బిల్స్ చేయడానికి మాత్రమే యిక్కడ పెట్టారుగాని యిటువంటి ఉపన్యాసాలు చేసి సభలో ఉన్న

సభ్యులను ప్రొవొకేట్ చేయడం మంచిదికాదు. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత వెనకటికి జరగని ఎలక్షన్స్అన్నీ - కో ఆపరేటివ్స్ వగైరా అన్నిటికి ఎలక్షన్స్ పెట్టారు. ఆ ఎలక్షన్స్ విషయం వదలి అసెంబ్లీ మీట్ కావడం లేదని అనడంలో అర్థంకావడంలేదు. ఇప్పుడు మాట్లాడిన పర్సనల్ ఎటాక్స్ అన్నీ ఎక్స్పంజ్ చేయాలి.

Mr. Deputy Speaker :— The question is :

"This House disapproves the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment Ordinance, 1981, (Andhra Pradesh Ordinance No. 14 of 1981)."

"This House disapproves the Andhra Pradesh Payment o Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 27 of 1981)."

Sri M. Omkar pressed for division. The House divided thus:

Ayes : 15, Noes : 63, Neutrals : Nil

the motion was lost.

Mr. Deputy Speaker :— The question is :

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1981 be taken into conciderution."

The motion was adopted.

CLAUSE 2

Sri E. Ayyapu Reddy :— I beg to move :

After entry 74, in clause 2 insert the following entries :—

"75. The office of the Mayor of a Municipal Corporation.

76. The office of the Chairman of a Municipality."

Mr. Deputy Speaker :— Official amendment moved.

Sri M. Omkar :— I beg to move :

Delete items 56 to 72 in clause 2.

After item 74 of clause 2 add the following:—

"75. The office of the Mayor of Municipal Corporations of Hyderabad, Vijayawada and Visakhapatnam.

76. The office of the Municipal Chirman of all Municipalities namely Selection grade, Special grade, 1st grade, 2nd grade and 3rd grade Municipalities."

Mr. Deputy Speaker :— Amendments moved.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. నేను ఒక యిస్యూ మీ ముందు తేవదిశాను. పర్సనల్ ఎటాక్స్ ఏమైతే జరిగినవో అవి మంచిదికాదు. అవి ప్రొసీడింగ్స్ నుంచి తొలగించాలి అని కోరినాను. కన్సిడర్ చేస్తున్నారా లేదా అనేది చెప్పలేదు.

Mr. Deputy Speaker:— I will go through the records as to what is defamatory and I will take a decision.

Sri P. Govardhan Reddy :— Thank You, Sir.

శ్రీ ఎమ్. ఓంకార్:—ఫస్టు గ్రేడ్, సెకండ్ గ్రేడ్ అని ఏమైనా వున్నదా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి—గ్రేడ్స్‌తో నిమిత్తంలేదు అన్ని మున్సిపాలిటీలు.

శ్రీ ఎమ్. ఓంకార్—అందరు మునిసిపల్ ఛైర్మన్, కార్పొరేషన్ మేయర్స్ కవర్ అయినట్లయితే రెండవ ఎమెండ్‌మెంట్ నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను. దానికన్న ముందు నేను పెట్టిన మొదటి ఎమెండ్‌మెంట్–ఈ బిల్లులో పెట్టినటువంటి సీరియల్ నం. 56 టు 72 వరకు మొత్తం డిలిట్ చేయుమని పెట్టాను. మొదట దానిని నిర్ణయుం చేయుండి. Thereafter the Government amendment comes. Otherwise, the spirit of my first amendment will be defeated.

Mr. Deputy Speaker :—The question is :

Delete items 56 to 72 in clause 2.

The amendment was negatived.

Mr. Deputy Speaker:- The question is :

After entry 74, in clause 2 insert the following entries :—

"75. The Office of the Mayor of a Muncipal Corporation.

76. The Office of the Chairman of a Municipality."

The amendment was adopted,

(Pause)

Mr. Deputy Speaker :– The 2nd amendment given notice of by Sarvasri M. Omkar and others is withdrawn with the leave of the House.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—మేయర్ అండ్ ఛైర్మన్ ఆఫ్ కార్పొరేషన్ అండ్ మున్సిపాలిటీ అన్నారు. కొన్ని గ్రామ పంచాయితీలకు ఆర్డినరీ మున్సిపాలిటీ కన్న ఎక్కువ యిన్‌కం వున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయితీని లోకల్‌బాడి, లోకల్ యిన్‌స్టిట్యూషన్ క్రింద ఎందుకు యిన్‌క్లూడ్ చేయలేదో అర్థం కావడంలేదు. మంత్రిగారు యిప్పుడైనా గ్రామ

పంచాయితీలు, ఫస్టు గ్రేడ్ గ్రామపంచాయితీలు, స్పెషల్ గ్రేడ్ పంచాయితీలు-మున్సిపాలిటీకన్న ఎక్కువ యిన్కం ఉన్నాయి. రు. 10 లక్షల యిన్కం ఉన్నవి ఉన్నాయి. వాటిని కూడ దృష్టిలో పెట్టుకోవాలి అని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker :– The question is :

"That Clause 2, as amended do stand part of the Bill."

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

Mr. Deputy Speaker :– The question is :

"That Clause 3, Clause 1. Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clause 3, Clause 1, Enacting Formula and Long title were added to the Bill.

Sri E. Ayyapu Reddy :- I beg to move :

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1981 be passed."

Mr. Deputy Speaker :– Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :– The question is :

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 1981 be passed."

The motion was adopted and the Bill was passed.

## STATUTORY RESOLUTIONS

Sri M. Omkar :– I beg to move :

(1) "This House disapproves the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 29 of 1981)".

(2) "This House disapproves the Andhra Pradesh Excise (Amendment) Amending Ordinance,, 1981 (Andhra Pradesh Ordinance No. 35 of 1981.)"

Mr. Deputy Speaker :—Resolutions moved.

## GOVERNMENT BILL

The Andhra Pradesh Excise (Amendment) Bill, 1981 (L.A. Bill No. 28 of 1981.)

Sri C. Jagannadha Rao :– On behalf of the Chief Minister, I beg to move :

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1981 be taken into consideration."

Mr. Deputy Speaker :– Motion moved.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ముఖ్యమంత్రిగారు సభలో వున్నప్పుడు వారి తరఫున మరో మంత్రిగారు మూవ్ చేయాల్సిన ఆస్కారం లేదు. ముఖ్యమంత్రిగారు లేని సందర్భంలో వారు వేరే కార్యక్రమాలలో వున్నప్పుడు వారి తరఫున వేరే మంత్రిగారు మాట్లాడినారు అంటే అర్థం వున్నదిగాని మంత్రిగారు యిక్కడ ఉన్నప్పుడు....

Mr. Deputy Speaker :– The schedule was already circulated to the Hon. members, He has delegated.

Sri Ch. Rajeswara Rao :– When he is hale and healthy and when he is before us why do you allow the other Minister to take charge of it.

శ్రీ టి. అంజయ్య :—ఇది పెద్ద చట్ట వ్యతిరేకం కాదు. అప్పుడే నేను వ్రాశాను. ఈ సబ్జక్ట్స్ ఈ మంత్రులు చూస్తారు అని. వారు స్టడీచేసి చూస్తారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అది వేరు. పోర్టుఫోలియో యివ్వడం కాదు. వారులేని సందర్భాలలో స్పీకర్‌గారి అనుమతితో యితరులు చూస్తారు.

Mr. Deputy Speaker :—On his behalf, he did. It is already on the schedule.

శ్రీ జి. లచ్చన్న:-పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటంటే - వారు షెడ్యూలు సర్క్యులేట్ చెయ్యడం తప్పు అని కాదు, వారి తరఫున ఇంకొకరు మాట్లాడకూడదని, మాట్లాడటానికి అధికారం లేదనికాదు, ఒక మనిషి వుండగా, ఆ మనిషి యిక్కడనే వుండగా ఆయన తరఫున యింకొకరు మాట్లాడడం సరియైనదేనా ? ఇదెక్కడయినా వుందా ? అటువంటి ప్రిసిడెంటు వుందా ? తమరు చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ కర్‌స్పీ :—ఇంతకుముందు అటువంటి ప్రిసిడెంట్సు వున్నాయి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—మనకు అందజేసిన, హౌస్ ముందు పెట్టిన ఇవాల్టి ఏజెండా చూడండి. అందులో ఛీఫ్ మినిస్టర్ మూవ్ చేస్తారనే వుంది. It is said there that "Sri T. Anjiah Cheif Minister will move the Andhra Pradesh Excise (Amendement) Bill, 1981."

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—మనం వ్రాసుకున్న రూలులో యీ విధంగా వుంది. In the case of Government Bills, any Minister can Introduce a Bill on behalf of the concerned Minister. It is in order.

Sri M. Venkaiah Naidu :- The Chief Minister is very much present more-over it is said in the agenda also that he would move. What is the difficulty ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ఒక సాంప్రదాయంగా దీనిని మనం నడిపిస్తున్నాం.

శ్రీ సి. జగన్నాధరావు:—ఒక విషయం మీ ద్వారా సభ్యులకు మనవి చేయదలచుకున్నాను. ఎప్పుడయినాగాని, ఏ బిల్లు గురించి అయినాగాని ముఖ్యమంత్రిగారి పేరనే వుంటుంది. వారి తరఫున సభలో ఎవరైతే ప్రాతినిధ్యం వహిస్తున్నారో వారు ఆన్ బిహాఫ్ ఆఫ్—అని చదవడం జరుగుతూ వుంటుంది. అది నేను యీ హౌస్‌లో చూసిన సాంప్రదాయం. అందువలన మిత్రులకు అభ్యంతరం వుండకూడదని నా మనవి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అభ్యంతరంకాదు, కొన్ని సందర్భాలలో సైనా ఔచిత్యం పాటించమని, ఔచిత్యాన్ని గౌరవించమని చెబుతున్నాను.

శ్రీ టి. అంజయ్య:—పని విభజన గురించి నేను వివరంగా చెప్పాను. మీరు అన్నిటికి-నేను అగౌరవిస్తున్నట్లుగా అంటే ఎట్లా ?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు—మీరు దురుద్దేశంతోగాని, అగౌరవించాలనే వుద్దేశంతోగాని చెయ్యకపోవచ్చు, కాని....

శ్రీ టి. అంజయ్య:—ఇదేమీ అగౌరవించడంకాదు, పార్లమెంటరీ సాంప్రదాయం మాకు తెలుసు, సబ్జెక్ట్సు ఎలాట్ చెయ్యడం, వారు ఆన్ బిహాఫ్ అని చదవడం జరుగుతూ వుంటుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మీరు సభలో లేని సందర్భంలో అది వర్తిస్తుంది. ప్రొవ్రయిటీ డిమాండ్స్—మీ పేరుమీద వున్నది కాబట్టి, మీరిక్కడ సభలో వున్నారు కాబట్టి మీరు మాట్లాడవలసివుంటుంది. చీఫ్ మినిష్టర్ మూవ్ చేస్తారు—అని ఎజెండాలో వున్నది. చీఫ్ మినిష్టరు పేరు పెట్టడం, చీఫ్ మినిష్టరు లేనట్లుగా నటించడం ఏమి భావ్యం ?

శ్రీ టి. అంజయ్య :— సబ్జెక్ట్సు ఎలాట్‌చెయ్యడం జరిగింది. హౌస్‌లో వున్నప్పటికి, లేనప్పటికి వారు ఇంట్రడ్యూస్ చెయ్యవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఫర్వాలేదు....

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— వారికి, మీకూ ఫర్వాలేదు. వినేవారికీ, బయట ప్రజానీకానికీ, పత్రికలకుకూడా ఫర్వాలేదు అనుకుంటే.... Why should you give handle to anybody?

శ్రీ టి.అంజయ్య :— మంత్రాలు చదివినట్లుగా, పత్రికలలో మంత్రాల మాదిరిగా వ్రాస్తున్నారు, మీరుకూడా పత్రికలవారితో చేరండి....

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— వారు మమ్మల్ని అర్థం చేసుకోవడం లేదు. పత్రికలవారు మంత్రాలు వ్రాసినట్లుగా వ్రాస్తున్నారంటే ఎట్లా....

శ్రీ టి. అంజయ్య :— కొద్ది పత్రికలు... నేను అన్ని పత్రికలను తప్పు పట్టడం లేదు, మంత్రాలవలే వ్రాస్తున్నారు. మీరువాటి ప్రస్తావన తీసుకువచ్చి దడిపించాలనుకుంటే ఎట్లా, నేను అన్నిపత్రికలను తప్పు పట్టడంలేదు, కొన్ని పత్రికలు....

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— మాకు మంత్రాలు, తంత్రాలు అవసరం లేదు. వున్నది వున్నట్లుగా మీ ముఖాన చెప్పడం తప్ప మాకు ఏ మంత్రాలు అవసరం లేదు.

Mr. Deputy Speaker :–I have clarified and I have allowed Now the discussion will take place.

శ్రీ ఎం. ఓంకార్— ఇదివరకు ఈ స్టాట్యుటరీ రిజల్యూషన్ మూవ్ చేసి నప్పుడు– ఈ రకంగా ఆర్డినెన్సులు జారీచేసేపద్ధతి పొరబాటని,అప్రజాస్వామిక మని మనవిజేశాము. ఇప్పుడు ఈ ఎక్సయిజు యాక్టు అమెండుమెంటుకు, తీసుకువచ్చిన ఆర్డినెన్సు విషయమై నేను కొన్ని విషయాలు మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలయుననుకుంటున్నాను.

(శ్రీ సి. నారాయణరెడ్డి ఇన్‌ది చైర్)

అధ్యక్షా! ఇప్పుడు యీ అబ్కారీ చట్టానికి తీసుకువచ్చిన ఈ సవరణ హర్షించదగిందే. ఈ స్పిరిట్‌ను నేను వ్యతిరేకించడంలేదు. దీనిని ఇంకా పటిష్టం చెయ్యవలసివుంటుంది కూడా. అమెండుమెంటు వచ్చినప్పుడు నేను దాని గురించి చెబుతాను. గీత కార్మికుల ప్రయోజనాలను కాపాడడానికి వీలుగా ఈ ఆర్డినెన్సు తీసుకు వచ్చి వుంటే బాగుండేది. ఈ సవరణ కొరకు ఆర్డినెన్సు తీసుకు రావలసిన అవసరం లేదు. కాంట్రాక్టర్స్ చెల్లించవలసిన బకాయీలపై 6 పర్సెంటు కాక, బ్యాంకు రేటు ఇంటరెస్టు అన్నారు. దానికి ఆర్డినెన్సు తీసుకురావలసిన అవసరమేమిటి? గీత కార్మికులు చాలా ఏళ్లుగా వారి పునాది సమస్యను మీ దృష్టికి తీసుకు వస్తున్నారు, రిజర్వేషన్ పేరుతో గ్రామాలలో భూస్వాములు తాడి చెట్లను, ఈత చెట్లను పెరగనివ్వడం లేదు. గీత పారిశ్రామికులు ఎన్నో ఇబ్బందులుపడుతున్నారు, రక్షించమన్నారు. చెట్లు నశించిపోతున్నవి. వున్న చెట్లను కాపాడమని, కొత్తవనాలను పెంచమని కోరారు. మూడవది— ఇప్పుడున్న పబ్లిక్ ఆక్షన్‌పద్ధతి పూర్తిగా రద్దుచెయ్యాలి, సహకార సంఘా లకు గాని, టి.ఎఫ్.టి.గాగాని యివ్వండి. అయితే, ఒక గ్రామంలో కో ఆప రేటివ్ సొసైటీ పెడతారు. గీచే వానికి చెట్టు తీసివేశారు. సంఘం ఒకటే వుండా లన్నారు. ఇంతకు ముందు వున్న గ్రూప్సు అవకాశంగా తీసుకుని, బీద కార్మి కులను ఆ సొసైటీలో చేరనివ్వకుండా అడ్డపెడుతున్నారు. నేను చాలా కేసులు

రిప్రజెంట్ చేశాను. వాటి గురించి పట్టించుకోలేదు. అలాగే పన్ను పెంచుకుంటూ పోవడం సమంజసం కాదు. రద్దుచెయ్యాలి. చెన్నారెడ్డి, గంగారెడ్డిగారలున్నప్పుడు రెండేళ్ళు ఆపేశారు. ఈ సంవత్సరం 5 పర్సెంటు పెంచారు. ఇది రద్దు చెయ్యమని అనేక సందర్భాలలో రిప్రజెంటేషన్సు వచ్చాయి. కాని, ఈ రోజు వరకు చర్య తీసుకోలేదు. అలాగే ఆంధ్రప్రాంతంలో రేషను పద్ధతి పెట్టారు ఇది వరకు లేదు. వారు అన్ని చెట్లు గీసుకునేవారు. ఇప్పుడు రేషనుపెట్టి అన్ని చెట్లు గీయనివ్వడంలేదు. మిగతాచెట్లు పడావుగా వుంటున్నాయి. రేషను ఎందుకు? వున్న చెట్లన్నీ అందరి అవసరాలకు వీలుగా కేటాయించండి అంటున్నాం. దాని గురించి మీరు చర్య తీసుకోలేదు. ఒకగ్రామంలోని చెట్లు మరొక గ్రామంలోనికి పెడుతున్నారు. ఆ గ్రామంలో ఉండే గీత కార్మికులు గీచుకోగా అదనంగా చెట్లు మిగిలి ఉంటే మిగతా వారికి ఇచ్చారంటే అర్థం చేసుకోవచ్చు. అక్కడ ఉన్న వారికే సరిపోని పరిస్థితిలో గ్రూపు పాలిటిక్సు దృష్టిలో పెట్టుకునో అధికారులు లంచాలు తినడం వల్లనో వారు సాగించే మెస్మరిజం సాగుతోంది. అనేక గ్రామాలలో గీత కార్మికుల మధ్య తీవ్రమైన భేదాభిప్రాయాలు ఏర్పడి తగాదాలకు దారి తీస్తున్నది. కరువు వచ్చి దుర్భిక్షం ఏర్పడిన గత సంవత్సరాలలో కల్లు లేకుండా పోయినప్పుడు డబ్బు ఇచ్చుకోలేనప్పుడు వారిపై పెట్టిన కేసులను మాఫీ చేయవలసిందిగా కోరడం జరిగింది. ఇంతవరకు దానిపై ఎట్టి నిర్ణయం తీసుకోలేదు. ఆంధ్రప్రాంతంలో సారా ముస్తాజరులు కల్లు మాన్లాలను పట్టుకుని చెట్లు గీయనీయకుండా ఉంచి సారా మామ్లాలను సాగించుకుంటూ లాభాలు గడించుకుంటున్నారు. కల్లు గీస్తే సారా వ్యాపారం సాగదని ఆ విధంగా చేస్తున్నారు. సొసైటీ అయినా చేయండి, టి ఎఫ్ టి అయినా చేయండి అని మేము అంటున్నాము. దానిపై ఎటువంటి చర్య తీసుకోకుండా ముస్తాజరులకు ఇచ్చి గీత కార్మికులను దోచుకునేట్లు చేస్తున్నారు. గీత కార్మికుడు చెట్టు మీద నుండి పడి చచ్చినా, గాయపడినా మీరు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా మొత్తం ఏమాత్రం సరిపోవడం లేదు. చనిపోయిన సందర్భాలలో పది వేలు చేయాలని వారి సంఘాలన్నీ అడిగాయి. కనీసం ఐదు వేలైనా చేయాలి అన్నారు. గాయపడి తిరిగి వృత్తి చేసుకోలేని పరిస్థితులలో రెండు వేలకు తగ్గకుండా నష్ట పరిహారం ఇవ్వాలని అడిగారు. వారికి ఇన్‌స్యూరెన్స్ స్కీము వంటి సౌకర్యాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు వారికి కలుగుచేయాలని అడగడం జరిగింది. ఏమైనప్పటికి అన్నింటిని ఆలోచిస్తున్నాం అనడం తప్ప ఏమీ జరగడం లేదు. వారి యోగ క్షేమాలు గురించి చూడడానికి ఒక కార్పొరేషను వంటిది ఏర్పాటు చేయాలని కూడా సూచించడం జరిగింది. చర్య మాత్రం ఏమీ తీసుకున్నది. లేదు. సారా విషయం తీసుకున్నప్పుడు, రాష్ట్రం మొత్తం మీద ఇద్దరు ముగ్గురు మాగ్నెట్స్ తయారైనారు. జిల్లాలకు జిల్లాలు మొనాపలీగా చేసుకుంటున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో మునిసిపల్ ఎన్నికలలో ఈ మాగ్నెట్స్ ప్రధానమైన పాత్ర వహించారు. డబ్బు, సారా

మీద అంతా నడిచింది. ఈ రకంగా మొనాపలీని సృష్టించి సారా కంట్రాక్టర్లు రాష్ట్రాన్ని పరిపాలించే దుస్థితి కలిగించవద్దు, చిన్న దుకాణాలు చేస్తే అటువంటి పరిస్థితి రాదు, డబ్బు కూడా బాగానే వస్తుంది అని ఎన్నో సందర్భాలలో సూచించడం జరిగింది. అంతే కాదు, ఈ సారా ముస్తాజరులు ఇద్దరు ముగ్గురు కలిసి సారా మిలటరీ వంటి గూండా దళాలను తయారు చేసుకుంటున్నారు. వారి వెంబడి అధికారయుతంగా పోలీసులు ఉంటారు. వారు లారీలు జీపులు వేసుకుని దొంగ సారాను అరికట్టాలనే పేరుతో గ్రామాలపై బడి లంబాడీలను హరిజనులను ఇతర గిరిజనులను విపరీతంగా కొట్టడం, వారి స్త్రీలను అవమానపరచడం, ఇండ్లు లూటీలు చేయడం కొనసాగిస్తున్నారు. పోలీసులు, గూండాలు, అబ్కారీ సిబ్బంది పట్ట పగలు గ్రామాలపై బడి దోస్తున్నారు. దొంగ సారా తయారు చేయడం మంచిదని నేను చెప్పడం లేదు, నేను దానిని ప్రోత్సహించడం లేదు. దొంగ సారా చేసేది ఈ ముస్తాజరులే అని చెబుతున్నాను. రేషను ప్రకారం వచ్చే లిక్కరుతో వారు ఊరుకోక మెతాల్ ఆల్కహాల్ మన్నో మశానమో తెస్తున్నారు. పెద్ద బాన నిండా నీళ్ళు పోసి అందులో చెంచాడు మందు వేస్తున్నారు. ఆ రకంగా కృత్రిమంగా సారా చేస్తున్నారు. దానితో మనుష్యుల ప్రాణాలు తీస్తున్నారు. ఈ రకంగా అధికారయుతంగా వారు కల్తీ సారా చేస్తున్నారు. అందుకు ఈ సారా ముస్తాజరులను శిక్షించాలి. నిజానికి వారిని ఉరితీయవలసి ఉంది. గ్రామాలలో ఏ లంబాడీవాడో కోయవాడో హరిజనుడో ఏ ఇప్పపువ్వునో పెట్టుకుని కాస్తో కూస్తో సారా చేసుకుంటే వారి కడుపులు కొడుతున్నారు దొంగ సారా పేరుతో. సారా కంట్రాక్టర్లు అక్కడక్కడ సబ్-కంట్రాక్టులు ఇస్తున్నారు. సబ్-కంట్రాక్టర్లు గ్రామాలలో దొంగ సారా వ్యాపారం సాగించే వారికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారు. బట్టీలకు బట్టీలు కాలుస్తున్నారు. వారిని ముట్టుకునే వారు లేరు. పోలీసులు, అబ్కారీ వారు గూండాలు కలిసి తిరుగుతూంటారు. సారా బట్టీల పొగ వెడుతూనే ఉంటుంది. వారు లంబాడీల మీద, కోయల మీద, హరిజనుల మీద ఇతర బలహీన వర్గాలు మీద దాడి చేస్తున్నారు. వారొకవేళ చట్టరీత్యా తప్పు చేస్తే చట్టం ప్రకారం శిక్షించాలి. వారిని తన్నే అధికారం ఈ ముస్తాజరులకు ఎందుకు ఇస్తారు. వారిని తీసుకువచ్చి తమ క్యాంపులలో పెట్టి నెలల తరబడి హింసిస్తున్నారు. అనేక మందిని హత్య చేసారు. వరంగల్లు నుంచి తీసుకు వెళ్ళి కృష్ణా జిల్లాలో కాంపులలో పెడతారు. నరసన్నపేట నుంచి తీసుకు వెళ్ళి కర్నూలులో కాంపులలో పెడతారు. పోలీసు ఆఫీసర్లు వారికి మద్దతు ఇస్తున్నారు. మాకు మరొక సమాచారం కూడా తెలుస్తున్నది. ఉన్నత స్థానాల్లో ఉన్న పోలీసు అధికారులు ముస్తాజరులతో ఏకమై కొన్ని వాటాలు, ఇతర సంబంధాలు ఉండడం వల్లనే ఈ విధంగా నడుస్తున్నది. పెద్ద స్థాయిలో ఏ రకమైన మిలాకత్ లేకుండా ఎస్ఐకి కాని సిఐకి కాని ఈ విధంగా చేయడానికి ధైర్యం ఉండదు. ఈ విధంగా ముస్తాజరులు, పోలీసులు, అబ్కారీ అధికారులు ఒక్కటై గ్రామాలపై బడి భీభత్సం చేస్తుంటే ఎవరికి క్షేమం? ఎవరికి మంచిది,

కాదు. దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది. వీటిని అరికట్టడానికి సమగ్రమైన సవరణ చట్టం మీరు తీసుకువస్తే మేము హృదయ పూర్వకంగా బలపరచేవాళం. తెచ్చిన ఈ సవరణ మంచిదే కాని ఇందులో కూడా యాంబిగ్యుయిటీ ఉంది. It is said–for the words "at the rate of 6 per cent per annum" the words "at such rate as may be prescribed" ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో కమర్షియల్ బాంకుల రేట్లు పెరిగాయి. 6 శాతం అంటే ఎవరికి లెక్కలేదు, కనుక పెంచుతున్నామని చెప్పారు. 6 శాతం అనేది తక్కువే కాని నా అనుభవం చెబుతాను. డబ్బు ఎగవేయడానికి ప్రోత్సహించేది వడ్డీ రేటుకాదు. ప్రభుత్వ డిపార్టుమెంటు అధికారులు వారికి మద్దతుగా నిలబడుతున్నారు. పై పెచ్చు పలుకుబడి కలిగిన నాయకులు వారికి అండగా ఉంటున్నారు. ఈ యాంబిగ్యుయస్ ఎమెండ్‌మెంటు ద్వారా సామాన్యమైన కల్లు గీత కార్మికుడ్ని చిన్న సారా కాంట్రాక్టరును ఏ వెయ్యి రూపాయలకో పెంచడానికి ఉపయోగపడుతుంది.

శ్రీ సి. జగన్నాధరావు :- సాధారణంగా ఆబ్కారీ కంట్రాక్టర్లు సరైన సమయంలోనే మొత్తం అందచేస్తున్నారు. పెత్తనదారుల విషయం ఆలోచించడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్:- వారు చెప్పిన దానిలో ఒక భాగం సత్యం. సామాన్యంగా బకాయి లేరు కాని కొద్ది మంది ఉంటారు. వారిని పీడిస్తారు. మీ ఉద్దేశం అదే ఐనప్పుడు కొంచెం నిర్దుష్టంగా పెట్టండి. In extraordinary conditions it is hereby decided that the poor man may be exempted to pay taxes. As already you have pointed out in your aims and objectives and reasons you should put it explicitely, but at the same time you must see to plug other loopholes. The Contractors, now-a-days are accustomed to evade all sorts of arrears and they are having backing of the departments, especially from those who are in top posts. So you take appropriate steps and for that purpose you also bring proper amendments to the Bill and we are here for that. But you are not coming foward with the amendments. While I oppose the method for which the Government has taken recourse promulgating ordinances, I support this amendment and I appeal to the Minister that in future this type of promulgating of ordinances should not be resorted to but at the same time bring comprehensive legislation as envisaged by me here for the benefit of the toddy tappers and small liquor contractors and also take stern steps against the Liquor magnates–they are coming up in the city and they are going to control not only the local bodies but they will control the entire state Government also.

In the ensuing elections, either it may be in 1982 or 1983, they are going to control even the Legislative Assembly elections. That danger is there lurking. Therefore, you take proper steps.

1–30p. m. శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :- మిత్రులు ఓంకార్‌గారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. 33 ఆర్డినెన్సులు ప్రభుత్వం తెచ్చినది.

దానిలో గీత కార్మికుల వృత్తిపైన సక్రమమైన ఆర్డినెన్సును తీసుకువస్తారనే ఆశించాను. ముఖ్యమంత్రి కార్మికవర్గము నుంచి వచ్చినవారు. ఆ వర్గము యొక్క పరిస్థితులు తెలిసినవారు. గీత కార్మికుల వృత్తిని బాగుచేయడానికి ఏమీ తీసుకురాలేదు. దాదాపు 50 లక్షల మంది గీత కార్మికులు వున్నారు. వారిని బాగుచేస్తారనే ఆశ నిరాశగానే మిగిలిపోయింది. 6 శాతాన్ని పెంచే దాన్ని వ్యతిరేకించడం అనేది కాదు. ఓంకారుగారు చెప్పిన దానితో ఏకీభవిస్తూ గీత కార్మికుల మేలు కొరకు చేయవలసినవి తీసుకురావాలను కొంటున్నాను. 50 లక్షల మంది ప్రాతినిధ్యము వహిస్తున్న వృత్తి యిది. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి చూస్తే కరీంనగర్ జిల్లాలో 24 లక్షల ఆదాయం ఒక కోటి 24 లక్షల వరకు పెరిగింది. కోట్ల రూపాయల ఆదాయాన్ని సంపాదించి తెచ్చిపెట్టే కార్మికుల శ్రేయస్సు కొరకు చేస్తున్న పని ఏమిటి? వేలము వేయకుండా వుండే పద్ధతిలో ఆర్డినెన్సు తెస్తారని అనుకొన్నాను. వేలము వేయకుండా ఆ గ్రామస్థులకు యిచ్చి ప్రోత్సాహించే పద్ధతి గురించి ఆలోచిస్తారేమో అనుకొన్నాను. అది నిరాశగానే మిగిలిపోయింది. అది చేయకపోగా తాలూకాలు తాలూకాలు వేలము వేసే విధానాన్ని తీసుకువచ్చారు. అది పెట్టుబడిదారీ, దోపిడీ వర్గాన్ని ప్రోత్సహించే చర్యఅవుతుంది అని తెలియదా? కార్మికనాయకత్వం వహిస్తున్న వారికి తెలియదా? సొసైటీలకు 5 శాతం పెంచే విధానాన్ని గత సంవత్సరం రద్దు చేశారు. రద్దు చేసిన 3 సంవత్సరాలకు లైసెన్సు యిచ్చారు. మధ్యలోనే 2 సంవత్సరాలు అయిన తరువాత 5 శాతం పెంచే విధానాన్ని తీసుకురావడం చాలా శోచనీయము. కనీసం సహకార సంఘాలకు 5 శాతం పెంచకూడదు. 3 సంవత్సరాలకు లైసెన్సు యిచ్చి మధ్యలోనే తిరిగి తీసుకొనడం శోచనీయము. డబ్బు కావాలని ప్రోత్సహిస్తున్నది ఎవరు? డబ్బు కావాలని మనుష్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అవతల వున్న కాంట్రాక్టర్సు కాదు. దానికి ప్రభుత్వమే కారణమని మనవిచేస్తున్నాను. సారా దుకాణాలను వేలము పెట్టి డబ్బు సంపాదిస్తున్నారు. సమయం ఇస్తే నేను రుజువుచేయగలను. అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :-అధ్యక్షా! గీత పారిశ్రామికుల సంక్షేమానికి ఈ ఎమెండ్‌మెంట్ తోడ్పడుతుంది. స్టేటు రెవిన్యూ పెరుగుతూ గీత పారిశ్రామికుల కష్టంమీద మనం ఎక్కువ ఆదాయం సంపాదించుకొంటున్నాము. ఈ ఎమెండ్‌మెంటువల్ల ఇంకా ఆదాయం పెరగవచ్చు. సంతోషమే, కాని ఆ కార్మికులకు చేసిన సంక్షేమ కార్యక్రమాలేమిటని చూస్తే 30 సంవత్సరాలు అయినా వారికి వుండటానికి ఇల్లు లేక, తినటానికి తిండిలేక ఇబ్బంది పడుతున్నారు. వారి పరిస్థితులు మెరుగు పరచటానికి గీత పారిశ్రామిక నాయకులు శ్రీ గౌతులచ్చన్నగారు కొన్ని డిమాండ్స్ ఇచ్చారు. వాటిని ప్రభుత్వం పరిశీలించి ఈ సంవత్సరమైనా అమలు చేయటానికి పూనుకోవాలి. ప్రతి సంవత్సరం అయిదు పర్సెంట్ పెంచడం అన్న విషయం కూడా ఆలోచించాలి.

లిమిటెడ్ చెట్లు వున్నాయి. లిమిటెడ్ కల్లు మాత్రమే వస్తున్నది. మన రాష్ట్రానికి సంబంధించనివారు హర్యానాజులలో పాల్గొంటున్నారు. అధ్యక్ష స్థానంలో వున్న మీరు ఈ డిపార్టుమెంటుకు ఆఫీసరుగా పని చేశారు. మీకు అన్ని విషయాలూ క్షుణ్ణంగా తెలుసు. ఈ సంవత్సరం లీటర్ సారాకు 28 రూపాయలు పడింది. పెద్ద పెద్ద అఫీసర్లు, మంత్రులు త్రాగే బ్రాందీ కంటే ఎక్కువ ధర పడుతుంది. ఇది ఎంత అన్యాయమో ఆలోచించండి. కాయ కష్టం చేసుకొని బ్రతికే వారిని ముందుకు తీసుకువెళ్ళే పరిస్థితి కల్పించలేకుండా వున్నాము. లీటర్ 28 రూపాయలన్నప్పటికీ సిష్టమ్ ఆఫ్ యాక్షన్‌ను మనం కంట్రోలు చేయాలి. కల్తీ సారా వల్ల మెహబూబ్‌నగర్‌లో ఎంతోమంది చని పోయారు. బెంగుళూరులో చనిపోయారు. పేద ప్రజల ప్రాణాలతో చెలగాట మాడటం మంచిదికాదు. పొద్దున్న నుండి కష్టపడి, కాస్త విశ్రాంతికోసం ఇది త్రాగే వారు తమ ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్నది. ప్రభుత్వం తనకు వచ్చే ఆదాయాన్ని మాత్రమే చూడకుండా గీత పారిశ్రామికుల శ్రేయస్సు కూడా చూడవలసివుంది కనుక లచ్చన్నగారు ఇచ్చిన డిమాండులను ఒప్పు కొంటారని ఆశిస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా! డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ జరగా లంటే డబ్బు కావాలి. కోటానుకోట్లు బకాయిలు రావలసిన వారినుండి వసూలు చేయకపోతే డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ఎట్లా అమలుచేయగలము? సమయా నికి బకాయిలు వసూలుచేస్తే ఆడబ్బు ఉపయోగపడుతుంది కాని అలా వసూలు చేయలేదు. అలా వసూలు చేయకపోవడానికి కారణం కొంతమంది మంత్రులు అబ్కారీ కాంట్రాక్టర్లకు మద్దతు ఇవ్వడం, అభివృద్ధి కార్యక్రమాల కోసం నిర్దాక్షిణ్యంగా వారి నుండి డబ్బు వసూలు చేయవలసిందీ. 6 పర్సెంటు వడ్డీ పెట్టటంవల్ల వారు తప్పించుకొనే అవకాశంవుంది. వారు దానిని లెక్క పెట్టరు. వడ్డీ కట్టరు, తక్షణం వసూలు చేయటానికి చట్టం తీసుకురావలసి వుంది. అక్కడే ప్రభుత్వం విఫలం అయింది. కనుక అందులో వున్న లూప్‌హోల్స్ సవరించటానికి, రావలసిన డబ్బును వెంటనే వసూలు చేయటానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జగన్నాథరావు :— అధ్యక్షా! అబ్కారీకి సంబంధించిన ఈ ఎమెండ్‌మెంట్‌పై జనరల్ పోలసీ ఎలా వుండాలనే విషయంపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మేము తెచ్చిన ఎమెండ్‌మెంట్‌ను హర్షించారు. బకాయిలు పెట్టి, ఆ డబ్బును ఇతరత్రా ఉపయోగించుకొని లాభ పడుతున్నారనే అభిప్రాయంతోనే ఈఎమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. చట్టరీత్యా నిబంధనలు పెట్టి తద్వారా వసూలు చేయాలనే ఉద్దేశ్యంతో ఇది తీసుకురాబడింది తప్ప మరో ఉద్దేశ్యంలేదని మనవి చేస్తున్నాను. మీరు ఎంత పర్సెంటు ఎక్కువ చేస్తున్నారో చెప్పలేదని అన్నారు. ఈ చట్టంక్రింద రూల్స్ తయారు చేసినప్పుడు ఆ రూల్స్ సభ్యుల ముందుకు స్క్రూటినీకి వచ్చి నప్పుడు అప్పుడు ప్రశ్నించే అవకాశం వారికి వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—కనీసం బ్యాంక్ ఇంటరెస్టు అయినావుంచండి.

శ్రీ సి. జగన్నాధరావు :—9 పర్సెంటు అనుకున్నాము కాని పునరాలోచించాలని అనుకుంటున్నాము. మా ఉద్దేశ్యం ఎవరినీ పీడించాలనీ, హింసించాలనీ కాదు. ఎవరూ దుర్వినియోగం చేయకుండా అరికట్టడానికే ఇది తెస్తున్నాము. జనార్ధనరెడ్డిగారు అచ్చన్నగారిచ్చిన డిమాండ్సును పరిశీలించండి అని చెప్పారు.

నేను అబ్కారీ శాఖ మంత్రిగా వున్నప్పుడు వీరందరితో సంప్రదించడం జరిగింది. మళ్ళీ సంప్రదించి నిర్దిష్టమైన చట్టం చేయాలనిస్తే తప్పకుండా చేస్తాము. ప్రభుత్వం అవసరం వచ్చినప్పుడు అటువంటి చట్టం తీసుకురావడానికి వెనుకాడదని హామీ ఇస్తూ ఈ ఎమెండ్‌మెంటును ఉపసంహరించుకుని బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— రూల్స్ వచ్చినప్పుడు వడ్డీ ఎంతో చెబుతామని మంత్రిగారు అంటున్నారు. వారి ఎప్రోచ్ ఏమిటో అర్ధం కావడంలేదు. కనీసం కమర్షియల్ బ్యాంకులు ఎంత వడ్డీ వసూలు చేస్తున్నాయో అంతకు తక్కువ కాకుండా పెట్టటానికి అభ్యంతరం ఏమిటి? మంత్రిగారికి వున్న ఇబ్బంది ఏమిటి?

శ్రీ సి. జగన్నాధరావు :—ఆ విధంగా చేయుటానికి అభ్యంతరం లేదు.

శ్రీ సి. జగన్నాధరావు :- నాకేమి అభ్యంతరం లేదు. ఆ విధంగా చేయుడానికి. రెండవది ఆర్. ఆర్. యాక్టును అప్లయిచేసి వసూలు చేస్తున్నాము. వారికి ఎందుకు అనుమానం వచ్చిందో తెలియదు.

శ్రీ పి. సుబ్బయ్య :- మీరు చెప్పే వుద్దేశము అసలు జరవడానికి అభ్యంతరం ఏమిటి?

Sri K. Govinda Rao :- What is the difficulty in having it?

శ్రీ సి హెచ్. విరల్‌రెడ్డి :- బకాయిలు పడే అవకాశాలు వున్నాయి.

శ్రీ సి. జగన్నాధరావు :- 6 పర్సెంటును పెంచాలనే వుద్దేశముతో ఈ అమెండుమెంటు తీసుకురావడం జరిగింది.

Sri K. Govinda Rao :- Are you applying the Revenue Recovery Act for collecting these dues?

Sri C. Jagannadha Rao :- Yes, it is in vogue.

శ్రీ కె. గోవిందరావు :- మీకు యాక్టుప్రకారముగా వసూలు చేయడానికి అధికారం వున్నప్పుడు యింటరెస్ట్ ఎక్కువచేసి తరువాత అవకాశం యిచ్చి 9 పర్సెంటు, 6 పర్సెంటు అన్నది ఎందుకు వచ్చింది? You Could have immediately attached their property.

శ్రీ సి. జగన్నాథరావు :- చేస్తాం. రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద వసూలుచేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :- It is in vogue. Nobody is disputing it. Whether it is applied for recovery of arrears. అది లేదు. అది వుంటే కోట్ల రూపాయలు వున్నప్పుడు ఎటాచ్ చేసి వుంటే ఇప్పుడు యిది వచ్చి వుండేది కాదు. The Minister has to accept that it is in vogue and then he has to apply.

Sri C. Jagannadha Rao :- That is in vogue and that is how we are recovering the arrears. If there are more arrears to be recovered, the Department Will take action against the concerned people.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- బకాయిలు పెట్టే అవకాశాలు వున్నవి. 6 పర్సెంటు తీసివేస్తే ఎట్లా ?

శ్రీ సి. జగన్నాథరావు :- బ్యాంకు రేటు ప్రకారముగా వడ్డీ విధిస్తామని చెప్పాను. ఇంక ఏమి చేయాలి ?

ఛైర్మన్:-బ్యాంకు రేటుప్రకారము మేము పెంచుతామన్నప్పుడు సరిపోయింది, అది ఒప్పుకోండి, ఆర్. ఆర్. యాక్టు అమలులో వుందని చెప్పారు. The question is that :

"This House disapproves the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 29 of 1981)."

"This House disapproves the Andhra Pradesh Excise (Amendment) Amending Ordinance, 1981(Andhra Pradesh Oridinance No. 35 of 1981)."

The motion was negatived and the Resolutions were lost.

Chairman :—Now the question is :

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1981 be taken into consideration." (pause)

The motion was adopted and the Bill was considered.

Clause 2.

Sri M. Omkar :-I move:

In clause 2 for the words "at such rate as may be prescribed" substitute "at the rate of eight percent per annum or at the rate of interest charged by the Commercial Banks from time to time for lending money to the public whichever is higher."

"Add the following at the end of sub-section(1) of Section 72 of the principal Act.

"And they shall come into force from the date of theri publication without retrospective effect."

Chairman :-Amendments moved.

శ్రీ యం. ఓంకార్ :—ఫస్టు అమెండుమెంటు. గోవిందరావుగారు చెప్పినప్పుడు నాకు అభ్యంతరం లేదు అన్నారు. దానిని వ్రాతమూలకంగా పెట్టండి. "At the rate of eight percent per annum or at the rate of interest charged by the Commercial Banks from time to time for lending money whichever is higher" అని అన్నాము. 8, 9 తీసిపారవేసి యిది పెట్టండి.

శ్రీ సి. జగన్నాధరావు :— అది రూల్సు క్రింద వస్తుంది. దాని ప్రకారం వస్తుందని మనవి చేస్తున్నాను. ఆ రూల్సు అయిన తరువాత మీ వద్దకు వస్తాయి.

శ్రీ యం. ఓంకార్ :—బ్యాంకు రేటు ప్రకారం పెట్టవచ్చునన్నప్పుడు ఏ బ్యాంకు ? తగ్గవచ్చు. అది లేకుండా వున్న లూప్ హోల్స్‌ను ప్లగ్ చేయండి.

ఛైర్మన్ :-కమర్షియల్ బ్యాంకు అంటే ఏ బ్యాంకు ?

Sri M. Omkar :— Whichever is higher. Where the bank is charging the highest rate, it will be applicable to this.

ఛైర్మన్ :- అందుకనే అన్నారు. రేట్సు ఫ్లక్చువేట్ అవుతాయి గాబట్టి at the rate of six percent or......

Sri M. Omkar :—In that case the discretion and decision of the officials concerned will be fluctuating.

శ్రీ సి. జగన్నాధరావు :—అది రూల్సులో ప్రొవైడ్ చేయడానికి అవకాశముందని మనవి చేస్తున్నాను. నాకు ఏమి అర్థం కావడం లేదు. అది రూల్సులో ప్రొవైడ్ చేస్తాం. అది హౌస్ స్క్రూటినైజ్‌కు వస్తుంది. అప్పుడు ఏదైనా లోపం వుంటే సరిచేసుకోవచ్చు.

Chairman :— What they want is that you may levy the highest rate at that time prevailing in any one of the commercial banks.

Sri C. Jagannadha Rao :—I need not be included in the Act. What I say is - I will provide in the rules.

శ్రీ కె. గోవిందరావు :—వారు రూల్సులో పెడుతామంటున్నారు. రూల్సులో పెట్టడానికి బదులు యిక్కడే పెట్టవచ్చు. 8 పర్సెంటును

పెంచడానికి తెచ్చినటువంటి అమెండ్‌మెంట్ అయినప్పుడు రూల్సులో పెడుతామంటే యీ అమెండుమెంటు ఎందుకు? పీనల్ ఇంటరెస్ట్ పెంచాలన్నప్పుడు యింత అని స్పష్టంగా చెప్పడానికి యిబ్బంది ఏమిటి?

శ్రీ పి. సుబ్బయ్య :—వారి వద్ద నుండి కలెక్టు చేయాలనేది బిల్లు వుద్దేశము. ఇంత అని పెట్టకపోతే మానోవర్ చేసుడానికి వీలుంటుంది. అధికారులు వారికి అనుకూలంగా వుంటారు. నాట్ లెస్ ద్యాన్ దిస్ రేట్ అని వుండాలి. కమర్షియల్ బ్యాంకు రేటు అని అయినా వుండాలి.

Chairman :— This rate will be imposed by the Government, not by the individual.

Sri Poola Subbaiah :—It is desirable to have it incorporated in the Act. యక్టులో వుంటే స్పష్టంగా వుంటుంది.

ఛైర్మన్ :—రేటు ఫ్లక్చువేట్ అవుతూ వుంటుంది. విచ్ బ్యాంకు అనే సమస్య వస్తుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—నేషనలైజ్డు బ్యాంకు అని పెట్టమనండి.

శ్రీ సి. జగన్నాథం :—రూల్సులో పెడతాము. ఒకసారి కమర్షియల్ బ్యాంకు ఒకసారి నేషనలైజ్డు బ్యాంకు అంటే కష్టం.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—6 పర్సెంటు తీసివేస్తారా?

శ్రీ సి. జగన్నాథం :—తీసివేస్తామని ఎక్కడ వుంది?

శ్రీ కె. గోవిందరావు :—ఒక బిల్లు తెచ్చేటప్పుడు పర్పస్ వుండాలి. 6 పర్సెంటును పెంచాలనుకున్నప్పుడు స్పష్టంగా వుండాలి.

శ్రీ యం. ఓంకార్ :—ఒక ఎనామలీ చూడండి. When they enacted' though they provided at the rate of 6% per annum - that provision was already there. We are not introducing a new concept. Whatever you want, put it explicitly.

Sri C. Jagannadha Rao :—There is no question of maneouvring or any such thing. I have no other intention. I will assure the House that this can be done by rules. Under the Rules you can provide all the safeguards as such. I would like to assure the House that the maximum rate of a commercial bank is applied to the defaulters and it is brought before the House for scrutiny.

Sri K. Govinda Rao :—This appears ridiculous. ఒక పాయింటు ఏమంటే, యింతకు ముందువున్న 6 పర్సెంటును పెంచాలనుకున్నప్పుడు రూల్సులో పెట్టుకోవచ్చునంటే యీ అమెండింగ్ యాక్టు ఎందుకు? ఏమీ స్పెసిఫిక్‌గా లేకుండా రూల్సులో చేసుకుంటామంటే రిడిక్యులస్.

Chairman :- After the explanation of the Hon'ble Minister, there should not be any doubt. The question is :

> "In clause 2 for the words at such rate as may be prescribed" substitute at the rate of eight percent per annum or at the rate of interest charged by the Commercial Banks from time to time for lending money to the public whichever is higher."

The amendment was negatived.

Sri M. Omkar :— Whenever the Government wants, they would be sent for offering criticism or suggestions from the public; that right is being taken away by the Government. Now they want to put it straightaway; whenever it is published without prior publication they will come into force. ఇది ఎందుకు తీసివేస్తున్నారు? దాని వల్ల మీకు వచ్చే నష్టం ఏమిటి? మీరు సెక్షను 72 కు అమెండుమెంటును ఉపసంహరించుకోండి. 2-00 p. m

శ్రీ సి. జగన్నాథరావు :—ఎప్పుడైతే ఈ అమెండుమెంటు ఇవ్వడం జరిగిందో అప్పుడు హౌస్ సెషనులో లేదు. ఎప్పుడైతే ఈ అమెండుమెంటు చేయడం జరిగిందో అప్పుడు కొంతమంది హైకోర్టుకు వెళ్లారు. ఈ అమెండుమెంటు తీసుకొని రాకపోతే ఆక్షను జరగడానికి వీలులేదు కనుక ఇది తీసుకొని రావడం జరిగింది. దీనికి వేరే ఉద్దేశం లేదు. కొంతమంది హైకోర్టుకు అప్పీలు చేసినప్పుడు ఈ అమెండుమెంటు న్యాయసమ్మతమైనదని వారి పిటిషనును డిస్మిస్ చేయడం జరిగింది.

శ్రీ యం. ఓంకార్ :—చట్టం చేసేప్పుడు ఆర్బిట్రరీ పవర్సు లేకుండా కుదిస్తే బాగుంటుంది. సెకండు పేరాలో ఏమి చెప్పారంటే "According to Sub-section (1) of Section 72 of the Act, Government have to cause previous publication of the rules which are intended to be made for carrying out all or any of the purposes of the Act. This requirement of previous publication has been causing considerable delay in the making of the rules. It was therefore decided to dispense with the requirement of previous publication......" ఇది మొన్నటి దాని కోసం కాదు. ఆఖరి నిముషం వరకు ఎందుకు నిద్రపోయారు? ఇప్పుడు చట్టం మార్చడం మంచిది కాదు. దీనిని విత్‌డ్రా చేసుకోవడం మంచిది.

Chairman :—The question is :

"Add the following at the end of sub-section (1) of Section 72 of the principal Act.

> "And they shall come into force from the date of their publication without retrospective effect."

The amendment was negatived.

Chairman :—The question is :

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted and Clause 2 was added to the Bill.

Chairman :—The question is :

"That Clauses 3 to 5 Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clauses 3 to 5, Clause 1 we Enacting Formula and Long Title were added to the Bill.

Sri C. Jagannadha Rao :—I move :

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1981 be passed."

Chairman :—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 1981 be passed."

The motion was adopted and the Bill was passed.

## STATUTORY RESOLUTIONS :

"Sri M. Omkar :—I move :

"This House disapproves the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 31 of 1981)."

Chairman :—Resolution moved.

శ్రీ ఎమ్. ఓంకార్ :—నేను నా స్టాట్యూటరీ రిజల్యూషను మూవ్ చేస్తున్నాను. నా అసమ్మతిని తెలియజేస్తున్నాను. గుర్రపు పందాల దగ్గర టాక్సు పెంచడం మంచిదే. దానిని 25% చేయండి.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :–25% పెంచమని శ్రీ ఓంకార్‌గారు అమెండు మెంటు యిచ్చారు. ఇతర రాష్ట్రాలలో 10, 15, 20% ఉంటే మనం 15%ను 20%. చేశాము. 70, 90 లక్షలు ఆదాయం వస్తుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—దానిని యింకా పెంచితే పెంచండి.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :—ఇంకా కొన్ని రోజులు చూసి అవసరముంటే మీ ముందుకు వస్తాము. మనకు ఆదాయం వస్తుందని యిష్టం వచ్చినట్లు పెంచుకుంటూ పోవడం మంచిదికాదని మీరే చెబుతారు. తరువాత నేను .ఇంకా కొన్ని ప్రపోజల్సు తీసుకొని మీ ముందుకు వస్తాను.

శ్రీ ఫమ్. ఓంకార్ :—లేనివాళ్ళమీద పెంచుకుంటూ రాకండి. మీరు హార్సు రేసెస్‌మీద, త్రాగుబోతులమీద ఎంతైనా పెంచండి.

Chairman :- The question is :

"This House disapproves the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 31 of 1981)."

(puase)

The motion was negatived.

## GOVERNMENT BILLS

The Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Bill, 1981. (L.A. Bill No. 8 of 1981)

Sri M. Manik Rao :- I move :

"That the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Bill, 1981 be taken into consideration.

Chairman :- Motion moved.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— దీనికి తెలంగాణా ఏరియా అమెండుమెంటు బిల్లు అని ఉంది. తెలంగాణా ఏరియా అమెండుమెంటు బిల్లు అని కాకుండా ఆంధ్రప్రదేశ్ హార్స్ రేసింగ్ అండ్ బెట్టింగు టాక్సు అమెండుమెంటు బిల్లు అంటే బాగుంటుంది.

Sri M. Manik Rao :- The name of the Bill itself reads "The Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Bill, 1981. ఇది 1949 నుంచి నడుస్తున్నది. అప్పటినుంచి అదేవిధంగా పెట్టాము.

శ్రీ ఎమ్. ఓంకార్ :—టెనెన్సీ యాక్టు అంటే అక్కడ కొన్ని, ఇక్కడ కొన్ని తేడాలు ఉన్నాయి కనుక అలాగ చేయువచ్చు. కాని ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద ఈ హార్స్ రేసెస్ అనేది ఒక్క హైదరాబాద్‌లోనే ఉంది. అటువంటప్పుడు తెలంగాణా ఏరియా అని వాడడం ఎందుకు ?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :—ఇది 1949 నుంచి ఉందని ఆ విధంగానే చెప్పాము. ఇందులో ఒక చిన్న అఫీషియల్ అమెండుమెంటు ఉంది. I move :-

"For clause (1) substitute the following :-

Short title and commencement

1. (1) This Act may be called the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendent) Act, 1981.

(2) It shall be deemed to have come into force on the 30th September, 1981."

Chairman :- Amendment moved.

Sri M. Manik Rao :– I move :

"After Clause 3, add the following as Clause 4 :–

Repeal of Ordinance 31 of 1981 — 4. The Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Ordinance, 1981, is hereby repealed."

Chairman :– Amendment moved.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :–చాల ఆనందం వస్తుంది. ఈ డబ్బును జిల్లాల లోను గ్రామాలలోను స్పోర్ట్సు, వ్యాయామశాలలు కొరకు ఉపయోగిస్తారా ? 80% of the amount will be used for the development of sports.

Sri M. Manik Rao :– 40% of my total revenue from the Commercial taxes, I am giving for the welfare of the State.

Sri M. Omka. :– Sir, I beg to move :

"In Clause 2 for the words 'twenty percent' substitute the words 'twenty five percent."

Chairman :–Amendment moved.

The question is :

"In Clause 2 for the words 'twenty percent' substitute the words 'twenty five percent' ".

The amendent was negatived.

Chairman :– The question is :

"Th t Clause 2 do stand part of the Bill."

(pause)

The motion was adopted and clause 2 was added to the Bill.

Chairman :– The question is :

"That Clause 3 do stand part of the Bill."

(pause)

The motion was adopted and clause 3 was added to the Bill.

Chairman :– There is an official amendment.

The question is :

"After clause 3 add the following as clause 4 :–

Repeal of Ordinance 31 of 1981 — 4. The Andhra Pradesh (Telangana Area) Horse Racing and Beting Tax (Amendment) Ordinance, 1981, is hereby repealed."

(Pause)

The Amendment was carried

The question is :

"That clause 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 4 was added to the Bill.

Chairman :- For clause 1 there is an official amendment.

The question is :

For clause 1 substitute the following :-

"Short title and commencement, } 1. (1) This Act may be called the Andhra Pradesh (Telangana Area) Horce Racing and Betting Tax (Amendment) Act, 1981

(2) It shall be deemed to have come into force on the 30th September, 1981."

(Pause)

The motion was adopted

Chairman :- The question is :

"That Clause 1 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 1 as amended was added to the Bill.

Chairman :- For Enacting formula and Long Title there are no amendments.

The question is :

"That Enacting formula and Long Title do stand part of the Bi ."

(Pause)

The motion was adopted and the Enacting formula and Long Title were added to the Bill.

Sri M. Manik Rao :-Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Bill, 1981 be passed."

Chairman :-Motion moved.

The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Bill, 1981 be passed."

The motion was adopted and the Bill was passed.

## STATUTORY RESOLUTION

Disapproving Andhra Pradesh General Sales Tax (Second Amendment) Ordinance, 1981 (Ordinance No. 25 of 1981)

Sri M. Omkar :—I beg to move :

"This House disapproves the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Ordinance 1981 (Andhra Pradesh Ordinance No. 25 of 1981)".

Chairman :—Motion moved.

శ్రీ ఎం. ఓంకార్ :—దీనిని నేను మువ్ చేస్తూ మరల నా అసమ్మతిని పునరుద్ఘాటిస్తున్నాను. సేల్సుటాక్సు డిపార్టుమెంటులో చెప్పడానికి వీలు లేనంత కరప్షను జరుగుతూ ఉంటే పెద్దవారిని రక్షిస్తున్నారు. చిన్నవారిని మాత్రం బాధపెడుతున్నారు. టాక్సు ఇవేజను పెద్ద ఎత్తున జరుగుతూ ఉంది. అది అధికారులు కుమ్మక్కుతో జరుగుతోంది. నిత్యావసర వస్తువులమీద సేల్సు టాక్సు తగ్గించండి.

శ్రీ కె. గోవిందరావు :—మనం సేల్సు టాక్సు ఎమెండుమెంట్సు చాల చేస్తున్నాము. ఎక్సైజు ఎరియర్స్ గురించి ఒక బిల్లు అయినా తీసు కొచ్చారు. కాని సేల్సుటాక్సు ఎరియర్స్ గురించి ఏమీ రావడంలేదు. వారు కోటానకోట్లు మిగుల్చుకుంటున్నారు. ప్రజలకు కొంత రిలీఫ్ ఇవ్వడానికి కొన్ని మంచి పనులకు ఉపయోగించడానికి సేల్సు టాక్సు ఎరియర్సుని వసూలు చేయమని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—దీనిలో ఆఫీసర్లను పెంచుకుంటున్నారు. అట్లా ఆఫీసర్లను మాత్రమే పెంచకుండా పకడ్బందీ ఎడ్మినిస్ట్రేషను నడుపు తారా ? కొన్ని నిత్యావసర వస్తువులమీద ఎక్కువ పన్ను వేస్తున్నారు. లైఫ్ షేవింగు బ్రష్షు మీద కూడా వదలి పెట్టడంలేదు. టీ కాఫీల మీద సేల్సుటాక్సు ఎత్తివేయాలని మనవి చేస్తున్నాను.

## GOVERNMENT BILLS

The Andhra Pradesh General Sales Tax Act (Third Amendment) Bill, 1981.

Sri M. Manik Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1981 be taken into consideration".

Chairman .—Motion moved.

Sri M. Manik Rao :—Sir, I beg to move;

In clause I for "(Third Amendment) Act, 1981" substitute "(Second Amendment) Act, 1981".

Chairman :—Amendment moved.

శ్రీ ఎం. మానిక్‌రావు :—మిత్రులు గోపింద్‌రావుగారు డిపార్టు మెంటుని ఆఫీసర్సుని పెంచినారు అన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎన్‌ఫోర్సు మెంటు వింగు ఉన్నట్లు మన రాష్ట్రంలోకూడ కొత్త ఎన్‌ఫోర్సుమెంటు వింగు తెచ్చాము. ఒక అప్పిలేటు ట్రిబ్యునల్ పెట్టాము. దానికి ఒక జాయింటు కమిషనర్ పోస్టు పెట్టినాము. ఒక ఎసెన్‌షియల్ కమోడిటీస్ మీద టాక్సు వేస్తున్నాము అని అన్నారు. అది ఒక పోలసీ మేటరు. అయినా దానిని నేను పెద్దగా తీసుకోవడం లేదు. చాల ఎరియర్సు వున్నాయి అన్నారు. వాటిని వసూలు చేయడానికి డిపార్టుమెంటుని స్ట్రెన్‌దెన్ చేసి రెవిన్యూ పెంచాలనే చేస్తున్నాము. దానివల్ల ఆదాయం పెరగాలనే ఇవి అన్నీ చేస్తున్నాము. దీనిని ఏకగ్రీవంగా పాస్ చేయుమని కోరుతున్నాను.

Chairman:— I am putting the Statutory resolution to vote

The question is :

"This House disapproves the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Ordinance, 1981 (Andhra Pradesh Ordinance No. 25 of 1981)".

The Resolution was negatived.

Chairman :—The question is :

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1981 be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was considered.

Chairman :—The question is :

"That clause 2 to 8 do stand part of the Bill".

The motion was adopted and clauses 2 to 8 were added to the Bill.

Chairman :—The question is :

"In clause 1 for" "(Third Amendment) Act, 1981" substitute "(Second Amendment) Act, 1981".

The amendment was carried.

The question is :

"That clause 1 as amended do stand part of the Bill".

The motion was adopted and clause 1 as amended was added to the Bill.

Chairman :—The question is :

"That the Enacting Formula and Long Title do stand part of the Bill".

The motion was adopted and the Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. Manik Rao :—Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1981 be passed".

Chairman :—Motion moved

శ్రీ జి. లచ్చన్న :—ఇదే బిల్లులో ఫైనల్‌గా థర్డు రీడింగు మీద ఒక మాట చెప్పాలి. ఈ బిల్లు ఎమెండ్‌మెంట్‌కు సంబంధించి నాకు అభ్యంతరం లేదు. కాని సేల్స్‌టాక్స్ డిపార్టుమెంటులో ఉద్యోగస్తుల ప్రమోషన్‌లో అన్యాయం జరుగుతోందని అది మంత్రిగారి దృష్టికి తీసుకురావాలని నేను యీ థర్డు రీడింగులో చెప్పదలచుకున్నాను. కొంతమందికి యీ రూలు ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం జరుగుతున్న ప్రమోషన్‌లో ప్రభుత్వం ఆటంకపరచడం వల్ల యీ కేసు సుప్రీం కోర్టు వరకు వెళ్ళి ఉంది. దీనికి ఈలోగా సుప్రీం కోర్టులో యే సబ్జెక్టు అయితే డిస్కషన్‌లో ఉందో అప్పుడు గవర్నమెంటు అపీలుకు వెళ్ళింది. ఒకవేళ ఎఫెక్టెడ్ మెంబర్సు వెళ్ళినారంటే పొరబాటు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వెంట్ ఆన్ అపీల్ బిఫోర్ ది సుప్రీం కోర్టు ఆన్ రూలు ఆఫ్ రిజర్వేషన్ గవర్నమెంటు చేసిన అపీలు ఆ కోర్టులో విచారణలో ఉండగా ఆ రూలు కూడా ఎమెండ్ చేయుటానికి ప్రయత్నిస్తుందనేది తెలుస్తోంది. అందువల్ల అటువంటిది ఏమైనా ఉంటే అది ఆపించమని, ఆపడం న్యాయం అని దానిమీద మంత్రిగారు దయచేసి యేదైనా న్యాయం కలుగజేస్తారా తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. మాణిక్యరావు :—ప్రభుత్వం యేవో మార్పులు చేస్తున్నదని గౌరవసభ్యులు చెప్పేది. అటువంటి మార్పులు లేవని చెబుతున్నాను.

Chairman :—The question is :

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1981 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

## ANNOUNCEMENT

re: Receipt of amendments to the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Acts) (Third Amendment) Bill. 1981.

Chairman :—I am to announce to the House that amendments to the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Acts) (Third Amendment) Bill, 1981 will be received upto 1-30 p.m. on Tuesday, 10th November, 1981.

2-23 p. m. The House now stands adjourned to meet again at 8-30 a.m. on Tuesday, the 10th November, 1981.

(The House then adjourned till 8.30 a.m. on Tuesday, the 10th November, 1981.)